ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375

Telephone : 1343

శ్రీ అంబికా బ్రాండ్ శ్రేష్ఠమైన బ్లూ బెల్ కాఫీ పౌడరునే వాడండి. ఫోన్ నం 715
మాన్యుఫాక్చరర్స్
శ్రీ అంబికా కాఫీ & జనరల్ స్టోర్సు
గవర్నరుపేట, బీసెంటురోడ్డు, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

మేము
"సూపర్ ఫోన్"
ఇంటర్ కమ్ టెలిఫోన్సును ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లమని తెలియజేయుటకు సంతసించుచున్నాము. మావద్ద 2 నుండి 16 లైన్స్ గల వివిధరకముల సెట్లు రెడీ స్టాకునుండి దొరకును. వివరములకు :
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
గవర్నరుపేట, విజయవాడ-2.
బ్రాంచీలు : గుంటూరు, నెల్లూరు, కర్నూలు, భీమవరం.

సంపుటి 3 :: సంచిక 43 | విజయవాడ, ఆగస్టు 12, 1962 ఆదివారం | 8 పేజీలు :: 13 నయాపైసలు

"ఆంధ్ర మంత్రివర్గం విస్తరణ ఇంతలో జరుగబోదు"

పరిపాలనా నిర్వహణకు ఇప్పటి మంత్రులే చాలునని ముఖ్యమంత్రి స్పష్టీకరణ

మద్రాస్ ఆగస్టు 11—

అద్యతనభావిలో ఆంధ్ర మంత్రివర్గ విస్తరణ ప్రతిపాదన లేదని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి నే డిక్కడ ప్రకటించారు

భవిష్యత్తులో ఏమి జరుగుతుందో తాను చెప్పలేనని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణకు అవకాశం కలదా? అని నే డిక్కడ ఒక విలేకరి ఆయనను ప్రశ్నింతగా పై విధంగా శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెప్పారు.

మద్రాసు రాష్ట్రంలో తొమ్మిదిమంది మంత్రులు మాత్రమే వున్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పదహారుగురు మంత్రులతో సులభంగా నడుస్తుందని చెబుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని నే నెన్నడు చెప్పలేదు. అయినా, అలాంటి అవసరం ఇప్పుడు లేదు కూడా."

ఇతర ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచుకొనడానికి ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించిన భూమిశిస్తు బిల్లు వంటివి అవసరమని చికాకిరించారు.

అమ్మకం పన్నుల ద్వారా మరికొంత ఆదాయం రావడానికి అవకాశం కలదేమో పరిశీలించవలసిందిగా తాము ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ పి. ఎస్ లోకనాథన్‌ను కోరినట్టు ఆయన వెల్లడించారు.

చిత్తూరు ఉప ఎన్నిక

చిత్తూరు లోకసభ ఉప ఎన్నికలో పరిస్థితి కాంగ్రెస్‌కు చాలా అనుకూలంగా వున్నదని ఆయన అన్నారు.

ఆ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేసిన నిమ్మటనే శ్రీ సంజీవరెడ్డి ఇక్కడికి వచ్చారు.

మహారాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ వచ్చే సమావేశం నవంబర్ 19 వ తేదీన నాగపూరులో ప్రారంభమౌతుందని ఆగస్టు 10వ తేదీన స్పీకర్ టి.ఎస్. భార్వే ప్రకటించినట్టు బొంబాయి వార్త.

నేపాల్ నాయకునిపై హత్యా ప్రయత్నం

సమగ్ర దర్యాప్తు జరపాలని శ్రీ సువర్ణ షంషీర్ విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 11 — నేపాల్ పార్లమెంట్‌లో మాజీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ భారత్ షంషేర్‌పై మొన్న ఇక్కడ జరిగిన హత్య ప్రయత్నాన్ని నేపాల్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సువర్ణ షంషేర్ ఖండించారు.

శ్రీ భారత షంషేర్ తన గృహానికి తిరిగి వస్తుండగా అమ్నా తుల్లా ఖాన్ అనే వ్యక్తి కత్తితో భారత షంషీర్‌పై దాడి చేయడానికి యత్నించాడు.

అదృష్టవశాత్తూ శ్రీ భారత షంషేర్ గాయపడలేదని శ్రీ సువర్ణ షంషేర్ తన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

నేపాల్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ఈ విద్రోహకర చర్యలను గురించి భారతీయ అధికారులు సమగ్రమైన దర్యాప్తు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేపాల్ సైన్యంతో తిరుగుబాటుదారుల పోరు

ఖట్మండూ, ఆగస్టు 11 — నేపాల్ ప్రభుత్వ సైన్యానికి, తిరుగుబాటు దారులకు మధ్య సోమవార్ పర్వత ప్రాంతంవద్ద నిన్న కూడా పోరాటం కొనసాగినట్టు ఇక్కడికి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

ఈ ప్రాంతంలో కిందటి ఆదివారం నాడు సంఘర్షణలు ప్రారంభమైనవి.

తూర్పు జర్మనీపై పశ్చిమ బెర్లిన్ కవ్వింపు చర్యలు

పాశ్చాత్య రాజ్యాలకు రష్యా లేఖ

మాస్కో, ఆగస్టు 11 — తూర్పు జర్మనీపై పశ్చిమ బెర్లిన్ సాగిస్తున్న కవ్వింపు చర్యలు మరింత ఉధృతమైన విషయాన్ని సోవియెట్ యూనియన్ బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సుల దృష్టికి తెచ్చింది.

ఎమెన్‌లో నాసర్ అనుకూలురపై కాల్పులు

అయిదుగురు మరణించినట్టు పత్రికల కథనం

ఏడెన్, ఆగస్టు 11—ఎమెన్‌లో నాసర్ అనుకూలురపై పోలీసులు కాల్పులు జరిపినందున పెక్కుమంది మరణించినట్టు ఏడెన్ పత్రికలు ప్రకటించినవి

"నిరంకుశత్వం నశించా"లంటూ ప్రదర్శనలు జరిగినవట. వీరందరు విద్యార్థులేనని పత్రికలు ప్రకటించినవి

ప్రదర్శకులు రేడియో స్టేషన్ వైపు వెడుతుండగా ఈ కాల్పులు జరిగినవట. విద్యాశాఖ కార్యాలయం కిటికీలను, తలుపులను విద్యార్థులు బద్దలుకొట్టారట.

కొందరు విద్యార్థులను పాఠశాలలనుంచి బహిష్కరించారు, మరి కొందరిని అరెస్టు చేసి జెయిలులో పెట్టారు.

సరిహద్దులో పాక్ సేనలచే కందకాల త్రవ్వకం

—పశ్చిమ బెంగాల్ జిల్లా అధికారి ఆక్షేపణ

కలకత్తా, ఆగస్టు 10—

పశ్చిమ బెంగాల్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో బోన్‌గామ్ అనేచోట భూ నిబంధనలకు విరుద్ధంగా పాకిస్తాన్ సేనలు కందకాలను త్రవ్వి దుర్గ జెస్సోర్‌లోని పాకిస్తాన్ అధికారికి 24-పరగణాల జిల్లా మేజిస్ట్రేట్ తీవ్ర నిరసన తెలియజేశారని నే డిక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది

బోన్‌గామ్ సబ్ డివిజన్‌లోని మోయిషాంపూరు పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఇదో-పాకిస్తాన్ సరిహద్దుకు 150 గజాల దూరంలోనే పాకిస్తాన్ సాయుధబలాలు ఎ. మిది కందకాలను నిర్మించినవని ఇటీవల వార్తలు అందాయి.

ఈ కందకాల నిర్మాణ కార్యక్రమం ఇప్పటికీ కొనసాగుతున్నట్టు తాజా వార్తలు తెల్పుతున్నవి.

"చైనా దురాక్రమణ లెనినిస్ట్ సిద్ధాంతాలకు విరుద్ధం"

మన సరిహద్దులలో పెకింగ్ చర్యలకు పంజిం సభలో ఎస్.ఎస్. మిరాజ్‌కర్ నిరసన

పంజిం, ఆగస్టు 11—

అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్ మిరాజ్‌కర్ నిన్న ఇక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఇండియా ఉత్తర సరిహద్దులలో చైనా చేసిన దురాక్రమణను నిశితంగా విమర్శించారు.

గోవా "పీపుల్స్ ఫ్రంట్" ఏర్పాటుచేసిన ఈ సభలో శ్రీ మిరాజ్‌కర్ ప్రసంగిస్తూ, చైనావారు చేసినది పూర్తిగా తప్పని, లెనినిస్ట్ సిద్ధాంతానికే వ్యతిరేకమని అన్నారు.

సరిహద్దు సమస్య విషయంలో యుద్ధం అవాంఛనీయమని, ఈ సమస్యను శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించాలని ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని ఆయన చెప్పాడు.

మన దేశంపై కమ్యూనిస్టులకాని, తదితరులు కాని యుద్ధాన్ని రెచ్చగొట్టిన పక్షంలో మనమందరం ధైర్యంగా పోరాడి వారిని తరిమివేయాలని ఆయన అన్నారు.

టిబెట్ విషయంలో భారత ప్రభుత్వం విధానం సరియైనదని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీలో చిలీ రాయబారిగా నియమితులైన శ్రీ లూయిస్ మేలో లెత్రాన్ ఆగస్టు 10 వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో విడుదల చేయాలని కోరుతూ వారు ఒక ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌కు తన మెమొరాండాన్ని దౌత్య ప్రతినిధి కార్యాలయం నియామక పత్రాలను సమర్పించారు.

విద్యార్థులపై పాక్ ప్రభుత్వ చర్యలు

నిరసనగా కలకత్తాలో ప్రదర్శన

కలకత్తా, ఆగస్టు 11— తూర్పు పాకిస్తాన్‌లో విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేయడానికి పాక్ ప్రభుత్వం తీసుకొంటున్న కఠిన చర్యలకు నిరసనగా కలకత్తా విద్యాసంస్థలకు చెందిన సుమారు నాలుగు వందల మంది విద్యార్థులు నిన్న ఇక్కడ పాకిస్తాన్ దౌత్య ప్రతినిధి కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని, అరెస్టయిన విద్యార్థులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

రోదసిలో మేజర్ నికొలేవ్

సోవియెట్ రష్యాచే మానవునితో మరొక రోదసీ నౌక విజయవంతంగా ప్రయోగం

మాస్కో, ఆగస్టు 11—

సోవియెట్ రష్యా నేడు రోదసిలోకి మానవునితో మరొక నౌకను ప్రయోగించింది. ఈ రోదసీ యాత్రికుని పేరు మేజర్ ఆండ్రియన్ నికొలేవ్.

ఈ రోదసీ నౌక పేరు "వోస్టాక్-3". దీన్ని ఇండియా కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం రెండు గంటలకు రోదసిలోకి ప్రయోగించారు

భారరహిత స్థితిలోకి ప్రవేశించేటప్పుడు మేజర్ ఆండ్రియన్ ఆ మార్పుకు బాగా అలవాటుకొన గలిగాడని సోవియెట్ ప్రభుత్వం ప్రకటించింది.

మేజర్ నికొలేవ్ ఎన్నిసార్లు భూప్రదక్షిణం చేయగలడో ఈ ప్రకటనలో వివరించలేదు.

ఈ క్రింది లెక్కలతో మూడవ రోదసీ యాత్రికుని ప్రయోగించడం జరిగిందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

భారరహిత స్థితిని గురించి సమగ్రంగా పరిశోధన జరపడం; రోదసీ నౌకను తిరిగి భూమికి రప్పించడంలోగల సాంకేతికమైన చిక్కులను పరిశీలించడం.

"వోస్టాక్-3" ప్రతి 88 నిమిషాలకు మూడు నెక్కడలకు ఒకసారి భూప్రదక్షిణం చేస్తుందని ఈ ప్రకటనలో వివరించారు.

మేజర్ నికొలేవ్ నుంచి ఎప్పటికప్పుడు వార్తలు వస్తున్నవని కూడా ప్రకటించారు.

నిరాయుధీకరణపై అమెరికా పథకం

సోవియెట్ యూనియన్ తిరస్కృతి

జెనీవా, ఆగస్టు 10— నిరాయుధీకరణపై అంచెలుగా, ప్రాంతీయ పర్యవేక్షణకు అమెరికా సమర్పించిన పథకాన్ని రష్యా తిరస్కరించింది.

అమెరికా పథకం ఆమోదయోగ్యమైనదే కాక, ప్రమాదకరమైనదని సోవియెట్ ప్రతినిధి శ్రీ జోరిన్ చెప్పారు.

ప్రాంతీయ పర్యవేక్షణ పటిష్ఠమైన పర్యవేక్షణకు నూటికి నూరుపాళ్ళు హామీ ఇవ్వదని సోవియెట్ ప్రతినిధి శ్రీ జోరిన్ 17 రాజ్యాల నిరాయుధీకరణ సభలో విమర్శించారు.

అమెరికా పథకం యుద్ధానికి సన్నద్ధులౌతున్నవారికి తోడ్పడుతుందని ఆయన విమర్శించారు.

జనరల్ ఎడ్వర్డో సెనోరాస్. అర్జెంటీనా యుద్ధశాఖ మంత్రిగా శనివారంనాడు ప్రమాణ స్వీకారం చేసినట్టు బ్యూనోస్ ఎయిర్స్ వార్త.

మధ్యప్రదేశ్, రాజస్థాన్ కాంగ్రెసు వ్యవహారాలు

పరిశీలనకై నేడే వర్కింగ్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు11—మధ్య ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని కాంగ్రెసు మంత్రివర్గాల సుస్థిరత్వాన్ని సాధించడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ రేపు ఇక్కడ చర్చిస్తుంది

ఈ రాష్ట్రాలలో కాంగ్రెసు వ్యవహారాల క్రమ శిక్షణ సంఘం సమర్పించిన నివేదికల ఆధారంగా వర్కింగ్ కమిటీ ఈ చర్చలను జరుపుతుంది.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలు కొంత వరకు పరిష్కారమైనట్టు కానవస్తున్నవి. అక్కడ పార్టీలో ఎక్కువమంది సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ మండ్లాయి నాయకత్వాన్ని అంగీకరిస్తున్నారు. కాని రాజస్థాన్‌లో తిరుగుబాటుదారుల నాయకుడు శ్రీ కుంభారామ్ ఆర్యాపై క్రమశిక్షణా సంఘం చేసిన ఆరోపణల విషయంలో రాజస్థాన్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీలో విభేదాలు ఇంకా వున్నవి.

ప్రధానంగా దేశంలో ప్రస్తుత పరిస్థితిని పరిశీలించడానికి ఈ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశంలో అస్సాంలో వరదలను నిరోధించడానికి తీసుకొనవలసిన నిర్మాణాత్మక చర్యలను గురించి పరిశీలిస్తారని అనుకొంటున్నారు.

అఖిల భారత కాంగ్రెసు కమిటీ వచ్చే సమావేశం ఎప్పుడు ఎక్కడ జరిగేదీ కూడా వర్కింగ్ కమిటీ ఈ సమావేశంలో నిర్ణయిస్తుంది.

నెవ్డెంబర్ 10 వ తేదీన లండన్‌లో ప్రారంభం కానున్న కామన్‌వెల్త్ ప్రధానుల సభకు సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకెతోపాటు ఆర్థిక, వాణిజ్య మంత్రులు కూడా హాజరవుతారని కొలంబో వార్త.

చైనా వెన్నుపోటు

కేరళ గవర్నర్ శ్రీ గిరి హెచ్చరిక

కోయంబత్తూరు, ఆగస్టు 11 — చైనా భారతదేశాన్ని వెన్నుపోటు పొడిచినదని కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడ అన్నారు.

దురాక్రమణదారుల దాడుల నుంచి మన మాతృభూమిని రక్షించుకొనడానికి అవసరమైనపుడు మనం సిద్ధపడకపోతే దేశ స్వాతంత్ర్యానికే ముప్పువాటిల్లగలదని ఆయన హెచ్చరించారు.

లోకంతీరు

"మా ఆయన ఏదో కథ రాద్దామని పొద్దుటినుంచి ఆ ప్రయత్నంలో వున్నారు."

గృహసామ్రాజ్యాన్ని ఏకచ్ఛత్రంగా ఏలిన గుండమ్మను పదభ్రష్టురాల్ని చేసి, మూడునాళ్ల ముచ్చటగా తాత్కాలిక ప్రభుత్వం వెలిగించి, చివరికి ముష్టియుద్ధంలో చిత్తయి పలాయనం చిత్తగించిన కాకిబుద్ధి కనకదుర్గమ్మ కథ—

..... మద్రాసు కాసినోలో ఇప్పుడు ప్రదర్శింపబడుచున్నది.....

డి 12-9-1962 నిడదవోలు నుండి
సంపూర్ణ దక్షిణదేశ యాత్రలు
21 వ పర్యాయం 38 రోజులు
విజయదశమీ మహోత్సవమునకు మైసూరు
శ్రీ రామా యాత్రా సర్వీస్
కార్తీక మాసమున కావేరినది స్నానం.
వినయ విధేయతతో యాత్రలు చేయించుటయు, యాత్రికులను ఆదరాభిమానముతో చూచుటయు, పుష్టి, తృప్తికరమైన భోజన మేర్పాటు చేయుట మా ప్రత్యేకత. రేటు రు. 210 లు ఇతర వివరములకు :
పిన్నమరాజు వెంకటసుబ్బరాజు,
పోడూరు (వయా) మార్టేరు, పశ్చిమ గోదావరి జిల్లా.

"13 వ కె. సి. రాఫిల్"
(ఒరిస్సా ప్రభుత్వము అనుమతి పొందినది)
ముగింపు తేదీ 8-9-1962 డ్రా తేదీ 21-10-1962
టిక్కెట్టు చందా : రు. 1/-, 18 టిక్కెట్లకు రు. 12/-
అత్యధిక బహుమతులు ఇచ్చుచున్న ఇండియాలోని పెద్ద లాటరీ
రు. 3,50,000.
గారంటీ బహుమతులలో
మొదటి బహుమతి : రు. 1,25,000
25, 50 లేక 100 పుస్తకాలు ఒకేసారి కొన్నచో ప్రత్యేక తగ్గింపు
వివరములకు వ్రాయండి :
కె. సి. ఛారిటీస్ ఫండ్,
బెర్హంపూర్ (గంజాం), ఒరిస్సా.

కొత్త రేడియో యాక్టివ్ మూలద్రవ్యం

అమెరికా కనుగొన్నట్టు ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 11— కొత్త రేడియో యాక్టివ్ మూలద్రవ్యాన్ని కనుగొన్నట్టు అమెరికా నిన్న ప్రకటించింది దీని పేరు కాడ్ మియం - 109

జులై ఎనిమిదవ తేదీన జరిపిన అణ్వస్త్ర పరీక్షలో ఇది బయట పడిందట. ఇది కొత్త మూలద్రవ్యమైనందున, రేడియో రసాయనిక పరిశోధన ద్వారా దీన్ని సులభంగా గుర్తించవచ్చునని అమెరికా అణుశక్తి సంఘం, రక్షణ శాఖలు చేసిన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నవి.

ఈ మూలద్రవ్యం ప్రమాదకరమైనది కాదని ఈ ప్రకటన పేర్కొన్నది.

1962 ఆగస్టు 12 ఆదివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
శ్రావణ శుద్ధ ఏకాదశి
ఏకాదశి : వు॥ 10-36
మూల : రా॥ 8-36
వర్జ్యం : రా॥ 7-01 నుంచి 8-36 వరకు
తె॥ 5-50 నుంచి

1962 ఆగస్టు 13 సోమవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
శ్రావణ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : వు॥ 9-16
పూర్వాషాఢ : రా॥ 7-42
శేషవర్జ్యం : ఉ॥ 7-22
తె॥ 3-12 నుంచి 4-42 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కపట నాటకం

బేసిక్ విద్య విషయంలో సూత్రకారుడు గాంధీజీ కాగా, భాష్యకారుడు డాక్టర్ జాకిర్ హుస్సేన్. మహాత్ముని సూత్రాలు ప్రాతిపదికగా బేసిక్ విద్యావిధానాన్ని ఆయనే రూపొందించారు. అందువల్ల బేసిక్ విద్యావిధానం జయాపజయాలను గురించి ఆయన ఏమి చెప్పినా అది "సుప్రీం కోర్టు" తీర్పుగా చెల్లి తీరవలసిందే!

డాక్టర్ హుస్సేన్ బేసిక్ విద్యపై చెప్పిన తీర్పును విన గోరతారా? అది దీర్ఘమైన తీర్పుకాదు "బేసిక్ విద్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తంపై ఒక కపట నాటకం ఆడుతున్నాయి." డాక్టర్ హుస్సేన్ చెప్పిన ఈ తీర్పును అనువదించడంలో మూలంలోని కాఠిన్యాన్ని మేము కొంతవరకు తగ్గించాము. "కపట నాటకంగా" మేము తెనిగించిన దానికి ఆయన ఇంగ్లీషు మాట "ఫ్రాడ్"!

ఈ నాడు దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు బేసిక్ విద్యావిధానాన్ని అమలు జరుపుతున్నాయి; దాదాపు అన్ని కూడా ఈ "ఫ్రాడ్" చేస్తున్నాయి! దీన్ని ఎందుకు చేస్తున్నట్టు?

బేసిక్ విద్య ఉత్తమమైనదని గాంధీజీ భావించారు కాబట్టి, స్వతంత్ర భారతంలో దాన్ని ఆషాఢభూతి జరపక తప్పుతుందా? ఆటపాటల ద్వారా విద్య గరపడం మాంటిస్సోరీ విద్యావిధానం కాగా, చేతి పనుల ద్వారా విద్యాబోధన చేయడం బేసిక్ విద్యావిధానం. చేతిపనుల పట్ల, కాయకష్టం పట్ల మనకు విశ్వాసం తక్కువ. చదువుకోవడం ఉద్యోగాలు చేయడానికో, ఊళ్ళేలడానికో! అంతేకాని, మట్టి పిసకడం కోసమా? చెమటోడ్చడం కోసమా? ఇవి బహుజనాభిప్రాయాలైన సంఘంలో బేసిక్ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం మాటలా; ప్రవేశపెట్టిన వెనుక, దాన్ని ప్రచారంలోకి తీసుకురావడం మాటలా?

ఇతరులకు కాకపోతే, కనీసం విద్యామంత్రులకైనా, విద్యాశాఖాధికారులకైనా బేసిక్ విద్యావిధానంలో పరిపూర్ణ విశ్వాసం వుంటే, ఈనాడు కాకపోతే మరొకనాటికైనా అది జయప్రదం కాగలదని ఆశించడానికి ఆస్కారం వుండేదేమో? కాని, వారిలో నూటికి ఒక్కరికైనా ఈ విశ్వాసం లేదు. పోతే, బేసిక్ విద్యా సంస్థలలో ఉపాధ్యాయులకైనా ఆ విధానం పట్ల అంతగా భక్తిశ్రద్ధలున్నట్టు తోచదు.

దానిపట్ల విశ్వాసం లేకుండా బేసిక్ విద్యావిధానాన్ని అమలు జరపడం గాంధీజీ పవిత్ర స్మృతిని గౌరవించడం కాదు; దానిపట్ల మహాపచారాన్ని చేయడమే. ఈ బాధతోనే డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను పోలిన శాంతస్వభావుడు సయితం, అంతటి సాధుశీలి సయితం, బేసిక్ విద్యావిధానం అమలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలు "ఫ్రాడ్" చేస్తున్నాయని అనడం సంభవించింది.

ఈ తీర్పు తర్వాత, బేసిక్ విద్యా విధానంతో సంబంధం వున్న వారందరు ఆత్మపరీక్ష చేసుకొనడం అత్యావశ్యకం. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి "బేసిక్ ఎడ్యుకేషన్ నేషనల్ బోర్డు" సమావేశంలో నిన్న న్యూఢిల్లీలో ఇదే హెచ్చరిక చేశారు బేసిక్ విద్యావిధానం విఫలమైనా, ఆ విధానానికి మూలమైన తాత్విక దృష్టిని మనం అవగతం చేసుకొన్నట్టు, మన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో, ముఖ్యంగా కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలలో, దాని ప్రభావం కానవస్తున్నట్టు డాక్టర్ శ్రీమాలి చెప్పిన మాటలతో మేము ఏకీభవించలేము, ఏమైనా, బేసిక్ విద్యావిధానాన్ని చిత్తశుద్ధితో అమలు జరపడమో, దాన్ని పూర్తిగా రద్దు చేయడమో తేల్చుకోవలసిన సమయం వచ్చింది. ఇప్పటి "ఫ్రాడ్" యథాప్రకారం కొనసాగడం మాత్రం మరి కూడదు!

పోస్టుగ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కాలేజి

శ్రీ విశ్వేశ్వరయ్య జ్ఞాపకార్థం బెంగుళూరులో ఏర్పాటుకు యోచన

బొంబాయి, ఆగస్టు 11—స్వర్గీయ విశ్వేశ్వరయ్య గౌరవార్థం బెంగుళూరులో పోస్టుగ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయగలమని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ చెప్పారు.

ఆధునిక భారత ఉత్పత్తిదారుల సంస్థ తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు సభలో శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ, ఇటీవల ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేసిన విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్, ఇండస్ట్రియల్ మ్యూజియాన్ని త్వరలోనే కేంద్రం ఆధీనం చేయగలమని అన్నారు.

బెల్లంపల్లి హైస్కూలులో వనమహోత్సవం

బెల్లంపల్లి, ఆగస్టు 11— బెల్లంపల్లిలోని సి. ఎస్. ఐ. హైస్కూలు ఆవరణలో ఈ నెల నాల్గవ తేదీన వనమహోత్సవం జరిగింది.

స్కూలు ప్రిన్సిపాల్ శ్రీ శాంసన్ అతిథులను వరిషయం చేశారు.

సింగరేణి బొగ్గుగనుల కంపెనీ ఏజంట్ శ్రీ వాసుదేవన్, శ్రీమతి వాసుదేవన్, కాయారు బొగ్గుగనుల అనువత్రికి చెందిన డాక్టర్ ఎం. వి. నాయుడు; డిప్యూటి పర్సనల్ మేనేజర్ శ్రీ రామచందర్, డివిజనల్ ఇంజనీర్ శ్రీ శేలతి మున్నగు వారు మొక్కలను నాటారు.

ఈ సందర్భంలో హైస్కూలు ఆవరణలో ఏర్పాటైన సభలో శ్రీ రామచందర్ రావు మొక్కల ఆవశ్యకత, వాటి ఉపయోగాలను గురించి వుపన్యసించారు.

జాతీయగీతాలాపనతో సభముగిసింది.

హైస్కూలు స్టాఫ్ క్లబ్

వనమహోత్సవ కార్యక్రమం ముగిసిన తరువాత శ్రీ వాసుదేవన్ హైస్కూలు 'స్టాఫ్ క్లబ్'కు ప్రారంభోత్సవం చేశారు. ఉపాధ్యాయ లందరినీ ముఖ్య అతిథికి ప్రిన్సిపాల్ శ్రీ శాంసన్ పరిచయంచేశారు.

తరువాత శ్రీ శాంసన్ స్కూలులో జరుగుతున్న విద్యాభివృద్ధి కృషిని వివరించారు.

శ్రీ వాసుదేవన్ మాట్లాడుతూ క్రమశిక్షణ ముఖ్య లక్షణాలు, లక్ష్యాలను వివరించారు.

తరువాత స్టాఫ్ క్లబ్ కార్యదర్శి శ్రీ ప్రభుదాస్ వందన సమర్పణతో ముగిసింది.

తరువాత అతిథులకు అల్పాహారవిందు జరిగింది.

టీకా-టిప్పణి

నిరశన దీక్షలు

"ఆ" అంటే నిరశన దీక్ష. "ఈ" అంటే ఉపవాసవ్రతం. ప్రత్యేక రాష్ట్రం కావాలని ఒకరు నిరాహార దీక్ష పూనితే, ఆక్కరలేదని మరొకరు అదే దీక్షకు దిగడం! చివరకు కార్మికుల కోర్కెలను సాధించడానికికూడా ఇదే ఆయుధాన్ని ప్రయోగించడం, పైగా, "గాంధిజీ ఎన్నిసార్లు నిరశనదీక్ష పహింద లేదు?" అని ఉదాహరించడం - ఇది స్వతంత్ర భారతంలో పరిపాటి అయిపోయింది.

చీటికి మాటికి ఏవో చిలిపి కోర్కెల సాధనకై నిరాహారదీక్షకు దిగేవారు గాంధీజీ పేరెత్తడంకన్న అవివేకం మరొకటి లేదు. నిద్రజాముపై వున్న ఒక జాతిని జాగరితం చేయడానికి, కొన్ని కొన్ని విషమ ఘట్టాలలో మహాత్ముడు నిరాహార దీక్షను అవలంబించారు. అది ఆయనకే చెల్లింది; ఆయన పవిత్రాదర్శాలకే చెల్లింది. "తగుదు సమ్మా!" అంటూ ఆయనను అనుకరించబోవడం హాస్యాస్పదమే కాదు, హేయకరం కూడా.

న్యూఢిల్లీలో మొన్న ముగిసిన భారతీయ కార్మిక మహాసభ 20 వ సమావేశం ఈ నిరాహార దీక్షలను నిరసించడంలో సముచితమైన నిర్ణయం చేసింది. కార్మికుల కోర్కెల సాధనకు ఇది సరియైన పద్ధతి కాదనే అభిప్రాయాన్ని ఆ మహాసభ వెలిబుచ్చింది. ఒకవేళ కార్మికులెవరైనా ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో నిరాహార దీక్షలకు పూనుకున్నా, వాటిని సరిగణించరాదని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిర్ణయించినట్టు కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీ లాల్ నందా ఆ సభలోనే తెలియజేశారు.

కార్మికుల, యజమానుల సంబంధాలు ఒక్కనాటివి కావు; వారి సమస్యలు ఒక నిరాహార దీక్షతో తీరేవి కావు. సామరస్య పూర్వకంగా, ఇచ్చి పుచ్చుకునే పద్ధతిలో అవి పరిష్కారం కావలసిందేగాని ఒత్తిడివల్ల, బెదరింపుల వల్ల కాదు ఈ అనుచిత విధానాన్ని కార్మికప్రతినిధులు కూడా త్రైపాక్షిక సమావేశం ఖండించడం ఎంతైనా అభినందించ దగినది. దేశంలోని కార్మిక సంఘాలు-ముఖ్యంగా కార్మిక నాయకులు-ఆ సమావేశం అభిప్రాయాలను మన్నించ గలరని ఆశిస్తున్నాము.

హిందీ టిక్కెట్లు

ఉత్తరప్రదేశ్, బీహార్ మొదలైన హిందీ ప్రాంతాలలో జన్మించే అదృష్టానికి నోచుకోని వారికి హిందీ భాషను నేర్పడానికి భారత రైల్వే శాఖ ఒక నూతన పోషాయం కనిపెట్టింది. మూడవ క్లాసు టిక్కెట్లపై స్టేషనుల పేర్లను ప్రాంతీయ భాషలోను, ఇంగ్లీషులోను మాత్రమే కాక హిందీలో కూడా ఇకనుంచి ముద్రిస్తారు. హెచ్చు క్లాసు టిక్కెట్లపై ఇంగ్లీషుతోపాటు హిందీలో కూడా స్టేషన్ల పేర్లను ముద్రిస్తారు.

ఈ విషయాన్ని రైల్వేశాఖ డిప్యూటి మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నిన్న రాజ్య సభలో వెల్లడించారు.

జాతీయ జీవనానికి సంబంధించిన అన్ని రంగాలలోను హిందీని సార్వజనీనత తొందరగా ప్రవేశపెట్టాలనే నిర్ణయం మంచిదేగాని, దానిలో ఇంత తొందరబాటు దేనికో, ఇన్ని దొంకతిరుగుడు పద్ధతులు దేనికో తెలియదు. రైల్వే టిక్కెట్లపై పేర్లను హిందీలో ముద్రించినంత మాత్రానే అది సర్వవ్యాప్తి చెందుతుందా? దానికి సర్వజన మోదం లభిస్తుందా?

హిందీ భాషావాదులు ఈ సంకుచిత వైఖరి ఎన్ని విషమ పరిణామాలకు దారితీయగలదో తెలియదు. ఈ సంకుచితవాదానికి ప్రతిధ్వనిగా మదరాసులో బస్సులపై పేర్లు, రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు కూడా తమిళంలోనే వ్రాయడం ప్రారంభమైనది. ఇది హిందీవాదానికి ప్రతిక్రియగానే జరిగిందనడంలో సందేహం లేదు.

హిందీని జాతీయ భాషగా దేశవ్యాప్తం చేయడానికి ఒక సంవత్సరం చాలదు, రెండు సంవత్సరాలు చాలవు, ఒక దశాబ్దమైనా చాలదు. అది దీర్ఘ కాలిక పథకంగా కొనసాగవలసిన కార్యం. హిందీ వ్యాప్తికి లేనిపోని తొందరను ప్రదర్శించడం జాతీయ సమైక్యానికే గొడ్డలిపెట్టు కాగలదని హిందీవాదులు గుర్తించడం మంచిది.

• • •

చౌకకార్ల పథకం

అమెరికాలో వస్తువులు కారుచౌక కాకపోవచ్చుగాని, కారు మాత్రం నిజంగా కారుచౌకే. వంద డాలర్లకుకూడా శుభ్రమైన కారు కొనుక్కోవచ్చు. అయితే నేం? ఆ అయిదు వందల రూపాయల కారే ఇక్కడికి దిగుమతి అయినప్పుడు అయిదు వేల రూపాయలై పూడుకుంటుంది.

ఇండియాలో కూడా చౌక కార్లను ఉత్పత్తి చేసే సమస్యను ప్రభుత్వం కొన్నాళ్ల క్రితం పరిశీలించింది. ఈ పరిశీలనలో రెనాల్ట్ కార్పొరేషన్ అనే ఫ్రెంచి కంపెనీ భారత ప్రభుత్వంతో సహకరించి, ఒక పథకం తయారు చేసి యిచ్చింది. అయితే, ఈ పథకాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, ఇండియాలో చౌకకార్ల ఉత్పత్తికి సమయమింకా రాలేదని ప్రభుత్వం అభిప్రాయపడి, ఆ పథకాన్ని వాయిదావేసింది. ఈ విషయాన్ని నిన్న లోకసభలో భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడిస్తూ, ప్రభుత్వ నిర్ణయానికి కారణం చౌకకార్ల పథకం సత్ఫల బోవడం కాదని చెప్పారు. విదేశ మారక ద్రవ్యానికే కాక, ఉక్కు, విద్యుచ్ఛక్తి మొదలైన వనరులకు కూడా కటకటగా వున్న ఈ తరుణంలో కార్ల ఉత్పత్తికి ఇంత ప్రాధాన్య మివ్వడం తగునా అనే భావమే తమ నిర్ణయానికి కారణమని తెలిపారు.

విదేశ మారక ద్రవ్యం రూపంలో లభించే ప్రతిసయాపైసను ప్రజల కనీసవసరాలకు, ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయగల భారీ పరిశ్రమల స్థాపనకు వినియోగించవలసిన తరుణంలో చౌక కార్ల ఉత్పత్తి పథకాన్ని వాయిదా వేయడంలో ప్రభుత్వం హర్షింతదగిన నిర్ణయమే చేసింది. అంతకంటె రవాణాకు ఉపయోగించే వ్యాపార వాహనాల ఉత్పత్తికి ప్రాధాన్య మివ్వవలెనని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పినదానిలో విప్రతిపత్తి ఏమీ లేదు.

• • •

తప్పెవరిది?

తొందరపడి ఏ నిర్ణయానికి రాగూడదనడానికి ఇటీవల జరిగిన మార్లా ఉదంతమే ఉదాహరణ. అమెరికానుంచి వచ్చిన గోధుమ పిండితో తయారుచేసిన రొట్టెలు తినడంవల్ల 180 మంది విద్యార్థులు వక్షవాతగ్రస్తులయ్యారు. ఆ గోధుమ పిండిలో ఏదో విషం కలియడంవల్లనే ఈ దారుణం జరిగిందని ప్రాథమిక పరిశీలన జరిపిన "ట్రాపికల్ మెడికల్ స్కూల్" ప్రకటించింది. వెంటనే ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఈ అభిప్రాయాన్ని ఖండిస్తూ, ఆ స్కూలు పేర్కొన్న "ప్రైమిక్రినిల్ ఫాస్ఫేటు"విషం గోధుమ పిండిలో కలిసిందనడానికి ఆధార మేమీ లేదని ప్రకటించింది. ఇదే అభిప్రాయాన్ని ఆ తరువాత దర్యాప్తు జరిపిన భారత ప్రభుత్వ ప్రజారోగ్య సంస్థ ఒకటి విన్న ద్రువపరచడం జరిగింది. విషం కలిసింది గోధుమ పిండిలో కాదని, రొట్టెలను కాల్చడానికి ఉపయోగించిన నూనెలోనే విషం కలిసిందని ఆ పరిశోధన సంస్థ స్పష్టీకరించింది. ఆ విషం కలిసిన నూనె అమెరికానుంచి దిగుమతి అయింది కాదు, స్థానిక వర్తకులే ఆ పుణ్యం కట్టుకున్నారు.

దోషం మనదికాగా, తొందరపడి మరొకరిపై దాన్ని నెట్టివేయడం - అందులో మనకు సహాయం చేయగోరుతున్న ఒక మిత్ర దేశంపై ఆ అభాండాన్ని త్రోసివేయడం —ఇంతకంటె ఘోరం వుంటుందా?

కృష్ణాజిల్లా లోక సేవకుల సమావేశం

విజయవాడ, ఆగస్టు 11— మొన్న సాయంత్రం పటమటలంకలో జరిగినజిల్లా సర్వోదయ లోక సేవకుల సమావేశంలో అఖిల భారత సర్వసేవా సంఘమునకు కృష్ణా జిల్లా ప్రతినిధి శ్రీ గోరాగారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శిగా శ్రీ గురజాడ వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు చోటుకూరి నరసింహారావు, యలమంచిలి వెంకటేశ్వరరావు, ముప్పిడి లక్ష్మీనారాయణ, ఎ. సత్యనారాయణమూర్తి, చెన్నుపాటి శేషగిరిరావు, మల్లెలనాగయ్య, చక్రపాణి సత్యనారాయణ, గురజాడ రామమూర్తి శర్మ, లవణం, శ్రీమతి ఘంటా తులసమ్మ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి శ్రీ తందనాల రంగారావు గారు అధ్యక్షత వహించారు. 1955 లో వినోభాజీ ఆంధ్రలో పర్యటించి నప్పుడు కృష్ణా జిల్లాలో 8 వేల యకరాలు దానంగా లభించిన భూమికి సంబంధించిన దాన పత్రాలు జిల్లా సర్వోదయ మండలికి అప్పగించమని ప్రదేశ్ సర్వోదయ మండలిని కోరుతూ, దాన పత్రాలు అందగానే దాతలనుండి దానమిచ్చిన భూముల సర్వే నెంబర్లు తీసుకుని పంపిణీకి ఏర్పాట్లు చేయుటకు జిల్లా కార్యదర్శికి అధికార మిస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు.

కృష్ణా జిల్లానుంచి దానంగా లభించిన ఎనిమిది వేల ఎకరాలలో తల్లపల్లి రాజా ఎనిమిదివేల ఎకరాలు, యలమర్రు రాజా రెండు వేల ఎకరాలు ఇచ్చారు.

వ్యవసాయ ఇరియన్ పాలనాధికారాన్ని అదిలీ చేసే విషయమై ఉభయ పక్షాల మధ్య చర్చలు జరగనుండగా ఆ ప్రాంతంలో ఇండొనీషియన్ ప్యారాచ్యూట్ దళాలు రెండు కొత్తగా దిగనుండుకు సమితికి నెదర్లాండ్సు, ఆస్ట్రేలియా తెలిపినట్టు న్యూయార్క్ వార్త.

"నిర్మాణాత్మక వైఖరి అలవరచుకోవాలి"

విద్యార్థులకు న్యాయశాఖ మంత్రి శ్రీ నరసింహారావు ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 11 — రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గత మంగళవారంనాడు హనుమకొండ ఇహలోకార్థ సాధకోన్నత పాఠశాల విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ విద్యార్థులు ఆందోళనవైఖరిని విడనాడి, నిర్మాణాత్మక దృక్పథాన్ని అలవరచుకొనవలెనని పేర్కొన్నారు.

స్వతంత్ర భారతనిర్మాణంలో విద్యార్థులు నిర్వహించవలసిన పాత్రను గురించి ఆయన వక్కాణించారు.

భవిష్యత్తులో తమ బాధ్యతలను నిర్వర్తించడానికి వీలుగా విద్యార్థి దశలో విద్యార్థులు విజ్ఞానాన్ని సమర్థింపజేసుకొనవలెనని ఆయన ఉద్బోధించారు.

విద్యారంగంలో ప్రమాణాలు పడిపోవడాన్ని గురించి ప్రస్తావిస్తూ ప్రమాణాలు పడిపోకుండా అరికట్టడానికి విద్యావేత్తలు ఒక పథకాన్ని రూపొందించవలెనని ఆయన అన్నారు.

ఇంజనీరింగ్, వైద్య కళాశాలల స్థాపనతో విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్లులో త్వరలో విశ్వవిద్యాలయం ఏర్పడగల వన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తపరిచారు.

ప్రముఖ ఇంజనీర్ స్వర్గీయ ఎం. విశ్వేశ్వరయ్య చిత్రపటాన్ని శాసన మండలి సభ్యుడు శ్రీ ఎం. నరసింగరావు ఆవిష్కరించారు.

శ్రీ విశ్వనాథ రామస్వామిశాస్త్రికి వీడ్కోలు

విజయవాడ, ఆగస్టు 11—ముదునూరు విశాల సహకార వరవతి సంఘ పాలకవర్గమువారు, విజయవాడ కేంద్ర సహకార బ్యాంకు కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ విశ్వనాథ రామస్వామిశాస్త్రి గౌరవార్థం సంఘ భవనములో ఇటీవల జరిపిన వీడ్కోలు సభకు విజయవాడ తూర్పు పర్కిల్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ పి. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు శ్రీ ముదునూరివీరరాఘవరావు సంఘాధ్యక్షుడు పాలాభివృద్ధిని వివరించారు. కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షుడు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు, బ్యాంకు సహాయ కార్యదర్శి శ్రీ అదినారాయణరావు, మేనేజరు శ్రీ వి. కోటేశ్వరరావు, పుయ్యూరు బ్రాంచి మేనేజరు శ్రీ ఉప్పులూరి సుబ్బారావు, శ్రీ డి. వి. ఆర్. ఎస్. కలపతి, శ్రీ కె. వి. రామకృష్ణయ్య, శ్రీ తుమ్మల లక్ష్మయ్య ప్రభృతులు శ్రీ రామస్వామి శాస్త్రి విజయవాడ కేంద్ర సహకార బ్యాంకికి గత ముప్పదిరెండు సంవత్సరములలో సమర్థత, నీతి, నిజాయితీలతో చేసిన నిర్దుష్టమైన సేవను కొనియాడారు. ఇటీవలనే బ్యాంకు మేనేజరుగా రిటైరైన శ్రీ ఉప్పులూరి శ్రీరాములకు కూడ ఈ సందర్భంలో వీడ్కోలు తెలియ జేస్తూ, నూతన కార్యదర్శి శ్రీ సూర్యదేవర వెంకట కృష్ణమూర్తి గార్కి స్వాగత మిచ్చారు.

సదాధ్యక్షులు శ్రీ శాస్త్రి గారితో గల పరిచయము వారి పరిపాలనా దక్షతను గురించి ప్రశంసించారు.

సన్మానానికి ఉచిత రీతిని సమాధానం తెలిపిన అనంతరం సంఘం అధ్యక్షులు శ్రీ కొల్లి బ్రహ్మానంద వెంకటప్పారావు వందన సమర్పణ చేశారు తరువాత అతిథులకు, బ్యాంకు సిబ్బందికి విందు జరిగింది.

కోడుమూరు గ్రంథాలయ ప్రారంభోత్సవం

కర్నూలు, ఆగస్టు 11 — కర్నూలు జిల్లా కోడుమూరు గ్రామంలో లోకల్ లైబ్రరీ అథారిటీవారు ఈ నెల 7 వ తేదీన ఒక బ్రాంచి గ్రంథాలయాన్ని స్థాపించారు ఈ సందర్భంలో ఏర్పాటయిన సభకు కర్నూలు ఆంధ్ర గ్రంథాలయ కార్యనిర్వాహకులు శ్రీ యం. వేంకటరామయ్య అధ్యక్షత వహించారు. కోడుమూరు పంచాయితీ అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు. అధ్యక్షులు శ్రీ వెంకటరామయ్య మాట్లాడుతూ పాఠకులు గ్రంథాలయ పుస్తకాలను జాగ్రత్తగా వాడవలెనని, శ్రద్ధాసక్తులతో, సమవలెనని, కమ్యూనిటీ ప్రాజెక్టు పద్ధతి ననుసరించి గ్రంథాలయ భవననిర్మాణమునకు పూనుకోవలెనని ఉద్బోధించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. వేంకటరామయ్య ఉపన్యసిస్తూ లోకల్ లైబ్రరీ అథారిటీవారు ఒక వ్యానును సంచార గ్రంథాలయంగా వాడుతున్నారని, స్త్రీలకు, బాలబాలికలకు కూడా ప్రత్యేక గ్రంథాలయం కర్నూలులో కలదని తెలియజేశారు.

జిల్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ సత్యనారాయణ, శ్రీ చిదంబరరెడ్డి, శ్రీ రత్నం చెట్టి తదితర పురప్రముఖులు విద్యార్థుల సభకు హాజరయ్యారు. పుర ప్రముఖులలో కొందరు ఉత్సాహపూరితులై భవన నిర్మాణానికి భూదానము, కొన్ని వరికరాలను దానం చేయగలమని వాగ్దానం చేశారు.

కర్నూలు జిల్లా సెంట్రల్ లైబ్రరీ కార్యదర్శి శ్రీ వి. లక్ష్మీరెడ్డి అధ్యక్షతకు, ఎ. ఇ. ఓ. గారికి, సభవారికి వందన సమర్పణ చేశారు. జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది.

విదన ప్రత్యేక భవనములో సభకు హాజరైన పెద్దలకు తేనీటివిందు జరిగింది.

మెదక్ జిల్లా గ్రామీణ నీటిసరఫరా పథకం

జిల్లా పరిషత్‌చే ఆమోదం

మెదక్, ఆగస్టు 11—మెదక్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శ్రీ ఎం. బాగారెడ్డి (ఎం. ఎల్. ఎ) అధ్యక్షతన ఈ నెల 8 వ తేదీన జరిగింది. మూడవ స్థాయి సంఘం సభ్యుడుగా శ్రీ మల్లారెడ్డిని, జిల్లా సెలక్షన్ కమిటీకి సభ్యుడుగా సదాశివపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జె. రామిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జిల్లా పరిషత్ కార్యదర్శి సమర్పించిన 1960-61 సంవత్సరం పరిపాలనా నివేదికను సభ్యులు ఆమోదించారు.

జిల్లా పరిషత్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో రూపొందించిన మెదక్ జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని ఈ సమావేశంలో ఆమోదించారు. ఈ పథకంవల్ల మెదక్ జిల్లాలోని 814 గ్రామాలకు మంచినీటి సరఫరా సౌకర్యం లభిస్తుంది.

ఆఖరి ఆమోదముద్రకై ఈ పథకాన్ని సూపరింటెండెంట్ ఇంజనీర్ వద్దకు పంపుతారు.

జీవవాక్యం

పేరంటాలు కొల్వుకు డామ్ ఆవశ్యకత

తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం తాలూకాలో నరేంద్రపట్నం, మామిడాడ, ఇరిపాక, గొల్లలగుంట, కాండ్రేగుల; సీతంపేట, మర్రిపాక, సోమవారం గ్రామాలలోని ప్రజలు గత మూడు సంవత్సరాల నుంచి తమ పొలాలకు సరియైన నీటి సౌకర్యాలులేక, కడువుతో బాధపడుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రవహిస్తున్న పేరంటాలు కాలువపిరు ప్రస్తుతం వ్యవసాయానికి ఏ విధంగాను ఉపయోగపడడం లేదు. ఈ కాలువపై ఒక రాతి డామును నిర్మించినచో ఈ గ్రామాలన్నీ పుష్కలంగా వరి పంటలతో తులతూగుతవి. కావున ప్రభుత్వం రాతి డామును నిర్మించవలసిందిగా కోరుతున్నాను.

జ్యోతుల శ్రీరామమూర్తి,
కార్యదర్శి : శ్రీ అప్పారావు యువజనసంఘం
ఇరిపాక.

• • •

పంచాయతీసంస్థలలో శాసన సభ్యులు

పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తులలో, శాసన సభ్యులు. పార్లమెంటు సభ్యులు అధికార పదవుల నలంకరించరాదని సిఫారసు చేస్తూ ఢిల్లీలో జరిగిన వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల మంత్రుల సమావేశములో తీర్మానము చేయబడడం ముదావహం. పరిపాలనా వికేంద్రీకరణ సూత్రము జయప్రదం కావలసినన్నచో పంచాయతీ సంస్థలలో ఇతర కార్యకలాపాలు గొడవలేని వ్యక్తుల నాయకత్వము చాల అవసరము. పంచాయతీ రాజ్య నిర్మాణం ద్వారా సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చుటకు ప్రయోగాలు జరుగుతున్న ఈ సమయంలో స్థానిక సమస్యలు క్షుణ్ణంగా తెలిసికొని, వాటి వివారణ కొరకు తదేకదీక్షతో అధ్యక్షులు పనిచేయవలసి వున్నది. శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు సంవత్సరములో కొన్నిమాసములు కాలము శాసన నిర్మాణ కార్యములో నిమగ్నులై వుందురు. కాబట్టి పంచాయతీరాజ్య కార్యక్రమాలను విజయవంతముగా నిర్వహించుట కష్టమైనవని, అంతేకాక, శాసనసభ్యులుగా జీతాలు పుచ్చుకొంటూ, సమితి ప్రెసిడెంట్లుగా కూడా జీతాలు పుచ్చుకోవడం జరుగుతున్నది. ఒకే వ్యక్తి ఒకే వ్యవస్థనుండి ఏక కాలంలో రెండు విధముల జీతాలు తీసుకొనడం ప్రజాధనాన్ని దుర్వినియోగం పరచినట్టే అవుతుంది.

కనుక పరిపాలనను వికేంద్రీకరించి పంచాయతీ రాజ్య స్థాపనలో మొదటి రాష్ట్రంగా పేరు గాంచిన మన ఆంధ్రప్రదేశ్ పైన జెప్పిన ఢిల్లీ తీర్మానము పురస్కరించుకొని 'అధికార వికేంద్రీకరణకు' తగు శాసనం చేసి ఇతర రాష్ట్రములకు మార్గదర్శకం కావాలని కోరుతున్నాను.

జి. ఎన్. సూర్యనారాయణ,
హిందూపురం.

• • •

బ్రాంచి పోస్టుమాస్టర్లు

ప్రస్తుతం మనదేశంలో నిరోద్యోగ సమస్య ప్రబలియున్నది. ఈ సమస్యను ఎదుర్కొనడం కష్టంగావున్నసంగతి ఎల్లరకు విదితమే. ఈ సందర్భంలో ప్రభుత్వానికి నే నొక చిన్న విజ్ఞప్తిచేస్తున్నాను

అనంతపురం జిల్లాలో సుమారు మూడు లేక నాలుగువందల గ్రామాలలో బ్రాంచి పోస్టాఫీసులు స్థాపించి, ఆయా బ్రాంచి పోస్టాఫీసులలో బ్రాంచి పోస్టుమాస్టర్లుగా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను నియమిస్తారు. నిరుద్యోగ సమస్య ఎక్కువగా వున్న ఈ సమయంలో ఒక ఉద్యోగం దొరకడమే దుర్లభం కాగా, ప్రభుత్వం ఒక ఉపాధ్యాయునికి, బ్రాంచి పోస్టుమాస్టరు ఉద్యోగం కూడా కట్టబెట్టుట సమంజసనీయం కాదు.

ఒకవైపు బ్రాంచి పోస్టుమాస్టరువని, మరొకవైపు ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించుటకు ఒకే వ్యక్తి కాలము ఏవిధంగా సద్వినియోగం చేసికొనగలడు?

బ్రాంచి పోస్టుమాస్టరు పదవికూడా వున్నందువల్ల ఉపాధ్యాయులు తమ విద్యుక్త ధర్మాన్ని సరిగా నిర్వర్తించలేకపోతున్నారు. అంతేకాక ఈ బ్రాంచి పోస్టుమాస్టరు ఉద్యోగం ఉండుటవల్ల, ఆ ఉపాధ్యాయుని ఎన్ని సంవత్సరాలైనప్పటికి, ఆ గ్రామం నుంచి బదిలీచేయుటకు వీలులేదు. ప్రభుత్వ సిద్ధాంత ప్రకారం మూడు సంవత్సరాలు మింగగానే ఆయా గ

ఆంధ్రజ్యోతి

ఆదివారం అనుబంధం

సాహసోపేత సంఘ సంస్కర్త - శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడు

సంఘ సంస్కర్తగా, ఆచార్యోత్తముడుగా, మానవతావాదిగా ఆదర్శ జీవితం గడపిన బ్రహ్మర్షి శ్రీ రఘుపతి వెంకటరత్నంనాయుడుగారి శతజయంతిని పురస్కరించుకుని ఈ వ్యాసం ప్రచురిస్తున్నాము — ఎడిటర్.

సుమారు యాభై సంవత్సరాల క్రిందటి మాట. పొన్నేరి రైలు స్టేషనులో నలుగురు అనాథబాలలు దిక్కులేని వారై ప్లాటుఫారం మీద తిరుగుతున్నారు. వారు అనాథరైలులో ప్రయాణం చేస్తున్న ఒక మహనీయుని కంట బడినారు. వెంటనే ఆయన ఆ బిడ్డలను రైలులో ఎక్కించుకొని తమ ఇంటికి తీసికొనిపోయినారు. ఇంటిలో స్వంత బిడ్డలవలె ఆదరించి విద్యాలబ్ధి కలిగించినారు. పట్టభద్రుల గావించారు. వివాహాలు చేసి కుటుంబీకులుగా నొనర్చినారు.

ఉద్యోగాలు, ఉపాధులు లభ్యమైనవి. పుత్రపౌత్రాదులతో సంఘంలో గౌరవ మర్యాదలతో సుఖజీవనం చేస్తున్నారు.

ఈ కార్యక్రమమును చేపట్టిన మహనీయునిలో ఎంతటి కారుణ్యం, హృదయవైశాల్యం, సాహస కార్య దీక్షగలదో ఆశ్చర్యం. గొలుపకమానదు. ఆమహనీయుని

శ్రీ

కామబుషి సత్యనారాయణ వర్మ

జీవిత కాలంలో జరిగిన అనేక సంఘటనలలో ఇది ఒకటి. మానవ సేవయే మాధవసేవగా గ్రహించి దానిని ఆచరణలో సాధించిన మహనీయుడే నాయుడుగారు.

అహింస, సత్యం, క్రోధ రాహిత్యం, త్యాగం, శాంతి, ఇతరుల దోషాల నెన్నకపోవుట, భూతదయ, దురాశ లేకపోవుట, మృదుల ప్రవర్తనం, వినమ్రత, స్థిరత్వం, ధైర్యం, సహనం, చిత్తస్థైర్యం, శుచిత్వం, ద్రోహచింత లేక పోవుట, గర్వ రాహిత్యం- ఇవి దైవ సంపద్విభూతితో జన్మించిన వారి లక్షణాలని గీతలో చెప్పబడినది. ఈ ధర్మముల బొన్నత్యము గాంచి ఈ మానవ సేవలోని విలువలనుగాని, ఈ నాడు మనమెంత వరకు గ్రహింపగలుగుతున్నామని సందేహం కలుగుతూ వుంటుంది. ప్రతిఅంశాన్ని ధనంతో విలువ కట్టుట అలవాటైపోయిన ఈ కాలమునందు సేవా ధర్మపు విలువ గుర్తించుట కష్టమవుతున్నది. అర్థికి దాస్యం, మేధా కౌలుప్యానికి దారి తీసినది. తన విలువను కోల్పోయిన దూపాయి నాణెమునకు, మేధా సంపన్నత, యోగ్యతలో నిమిత్తం లేని ఉన్నతోద్యోగ హోదాకు తప్ప తక్కిన వాటికి సంఘమునందు గౌరవమర్యాదలు లోపించిపోయిన వాతావరణమునందు ఈ మహనీయుల సంపసేవను గుర్తించి వారిని సంస్మరించి నోచుకోవలాలని దుస్థితిలో నున్నామనిన అతిశయోక్తిగాదు.

మహనీయుల స్మృతి

కష్ట దశ గడచిపోగానే, బాటలోని కంటకాలు తొలగిపోయి ఈ బాట ఎల్లకాలమిట్లే వున్నదనిపిస్తుంది. మార్గమును శిష్కంటకం మొనర్చుటకు ముందు ఇట్టి సంఘ సేవా పరాయణులు - సంస్కర్తలు ఎదుర్కొనిన కష్ట పరంపరలెట్టివో మనకు దురూహ్యములగుట పరిపాటి. మట్టి నుంచి మనలను మానవులుగా నొనర్చిన - మన జాతి పితయని గౌరవించు కొంటున్న - గాంధీజీ ఆశయాలకు మనమెట్టి విలువనిచ్చి ఆదరింపగలుగుతున్నాము? కాని అట్టి మహా పురుషుల సంస్మరణం వలన నిప్పటికిప్పుడు మలినమైపోవు మన మనస్సుల నొకమారు కళంకరహితం గావించుకున్న వారమవుతాము. సంఘ జీవితంలోని దురాచారాలను తొలగించినవారి ఋణం తీర్చుకొన్న వారమవుతాము. సభ్య ప్రపంచంలో మనం మానవుల మనిపించుకొనుటకు - వారి సంతతికి చెందినవారమని - వారి ఆంతే వారసులమని పించుకొనుటకు వారి దివ్య స్మృతిని ఎల్లకాలాలలో మన మనఃపటలకాలంబు శాశ్వతంగా ముద్ర వేసికొన వలసిన ఆవశ్యకత కూడా కలదు.

భారత సాంఘిక రంగంలో రాజా రామ మోహనరాయలు తెచ్చిన మార్పు, సాంఘిక సంస్కరణోద్యమాలను ఆంధ్ర దేశంలో ప్రచారం గావించిన వారిలో వీరేశలింగం, వెంకటరత్నం ముఖ్యులు. సాంఘిక దురాచారాలపై కత్తి దూసి కదనరంగమున కరికిన నవ్యసాచి శ్రీ వీరేశలింగంగారు. దానికితోడు సాహితీసేవకుడై ఆయన యుగపురుషుడైనాడు. తమ్మును తిట్టినలోదూషుకుండా, ఆలోక దుర్బలత్వ లక్షణంగా గ్రహించి, తగిలిన గాయానికి వల్లని అంజనం పూసి దాప్పికలిగించకుండా బాధోపశమనంగావించు వైద్యుని నేర్పుతో, వ్యక్తిలోని, సంఘంలోని దురాచారాలను తొలగించినవారు నాయుడుగారు.

మానసిక పరివర్తన ముఖ్యం

శ్రీ పునర్వివాహం, శ్రీ విద్య, కాళాంతర, వివాహాలు, ఈనాడు దోషాలుగాగాని, సమస్యలుగాగాని పరిగణింపబడక, పామాన్య ఔదార్యం, స్వేచ్ఛ భారతీయులకే చెల్లింది. మతమనగా ఒక జీవిత విధానమని మన రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నిర్వచనం. అంతే గాని దాని పేరుతో నిమిత్తం లేదు. అది కర్మ వశం కావచ్చును. జ్ఞానమార్గం కావచ్చును, సేవా ధర్మం కావచ్చును.

అనతో మాసద్గమయ ।
తమ సో మాజ్యోతిర్గమయ ।
మృత్యోర్మా అమృతంగమయ ।

ఇది భారతీయ మత లక్ష్యం. ఈ లక్ష్యసిద్ధికి ఏ మహనీయుడు తోడ్పడినా, ఏ సమాజం పాటుపడినా అది శిరోధార్యమే. మానవ కళ్యాణ మహోద్యమంలో రాజకీయవాదుల కంటె తత్వవేత్తల సేవ అమూల్యమైనదిగా, శాశ్వతమైదిగా పరిగణింపవలసి వున్నది రాజ్యాధిపతులై ఉద్యోగాలను, ఉపాధులను ఎరబెట్టి మతాంతరాల గావించు తరుణంలో ఆర్య సమాజ మవతరించినది. మరల కొందరు స్వమతావలంబకులు లైనారు. మతసహనం, శాస్త్రీయ దృష్టి, ప్రపంచ సోదరభావం పెంపొందించే లక్ష్యంతో దివ్యజ్ఞాన సమాజం కృషి చేస్తున్నది. హిందూమత ధర్మాలలో ఒకటైన నిర్గుణారాధనతో అందరి సమాన ధర్మాధనకు, ఈశ్వర భక్తికి ప్రాధాన్యనలూ ఆలింగన మొనర్చుకొన గలిగిన మిచ్చిన బ్రహ్మ సమాజం సంస్కర ఔద్యమమునకుకూడా పూనుకొన్నది. ఈ సంస్కరణంకూడా బాల్యదశలో వైధవ్యం పొందిన వారు తిరిగి జీవిత సుఖాల ననుభవింపగోరితే, బహిరంగంగా వారి దైన్యాన్ని పోగొట్టుట కేర్పడినదేగాని గిరీశంగారన్నట్టు "యంగ్ రిచ్ విడోస్‌ను తయారుచెయ్యడానికి"కాదు. అన్ని కష్టాల నెదుర్కొని, సాంఘిక జీవన రంగంలో దురాచారాలను ఖండించి, కారుణ్యంతో, ఉత్తమాశయాలను జీవితంలో ఆచరించి చూపిన మహనీయుల, నడవడి ముద్రణ సంఘంలో స్థిరంగా నిలిచిపోగలదు. స్వార్థరహితులైన సంఘ సేవాపరాయణులకు ఒకరి మెప్పుతోగాని, ఒకరి దూషణ భూషణలతోగాని నిమిత్తం లేదు. వారికి ప్రతి పనీ భగవత్సేవగా గోచరిస్తుంది. "నా తల్లి నా నైశవంలో చేసిన సేవ ఈ నాడు పాకీ మనిషి చేస్తున్న" దన్న కృతజ్ఞతతో ఆమెను "అమ్మా" యని సంబోధించగల సంస్కారం అట్టి మహనీయులకే చెల్లుతుంది. ప్రతి పనిని భగవదర్పణ దృష్టితో నెరవేసిన ఈ మహనీయుని శత జన్మదినోత్సవం జరుపుకొనడం ఆంధ్రుల పవిత్ర కర్తవ్యం.

భారత సేవక సమాజం

గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా, పార్టీలకు, వర్గాలకు అతీతంగా, ప్రజాహితరంగా లన్నిటిలోను నిస్వార్థ సేవచేసే మహదాదర్శంతో భారత్ సేవక సమాజ్ స్థాపించబడి నేటికి పది సంవత్సరాలైంది ఈ సందర్భంలో ఈ సమాజం కృషిని వివరించే చిన్న వ్యాసాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాము — ఎడిటర్.

శ్రీ

కల్లూరు సుబ్బారావు

భారత స్వాతంత్ర్య సిద్ధికి పూర్వం విదేశీయుల పరిపాలనా చక్రంక్రిందబడి అన్నివిధాల నలిగిపోయిన దేశాన్ని పునరుద్ధరించాలని. నైతిక, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో నిద్రాణమై వున్న ప్రజల చైతన్య శక్తిని ప్రజ్వలింపజేయాలని, దేశం సర్వతోముఖాభివృద్ధిని చెందునట్లు గావించి ప్రజాభివృద్ధి కార్యాలలో ప్రజల సహాయ సహకారాల కెక్కువ అవకాశాలను కల్పించి, ప్రజలయందు శాంతిమయ, సహజీవన సిద్ధాంత భావాలను పెంపొందింపజేయాలని దేశ రాజకీయ స్వాతంత్ర్యానంతరం లోక సేవా సంస్థ వంటి సంస్థను నిర్మించడానికి మహాత్మాగాంధీ తలపెట్టారు. కాని వారి మరణానంతరమే అది సాధ్యమైంది. గాంధీజీ వారసులగు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన 1952 ఆగస్టు 12 వ తేదీన భారత్ సేవక్ సమాజ్ స్థాపించబడింది.

ఏ ప్రజోపయోగకర ఉద్యమాలైనా ప్రజల సహాయ సహకార సామభూతులను సంపూర్ణంగా చూరగొనకుంటే, ప్రభుత్వం ఎంత ఒత్తిడిని ప్రజలపై తెచ్చినా అట్టి వుద్యమం విజయవంతంగాక, అనుకొన్నంత మేలు ప్రజలకు చేకూర్చలేదన్న సత్యం అనుభవపూర్వకంగా తెలిసినదే. అదీగాక ప్రజలు తమ శక్తి సామర్థ్యాలను సంపుటితపరచుకొని, అన్నిటికిని ప్రభుత్వంపై ఆధారపడక తమ తమ ప్రాంతాలలో ప్రజాభివృద్ధికరములైన ఉమ్మడి కార్యాలను ఐచ్ఛికంగా తామెంత వరకు నెరవేర్చుటకు వీలగునో అంతవరకు నెరవేర్చి, మిగులు దానికి ప్రభుత్వంవారి సాయాన్నర్థించడం ప్రజా ప్రభుత్వంలో ప్రజల కనీస ధర్మమనుట అంద రెరిగిన విషయమే. అలా గాక చీటికి మాటికి, చేతనైన దానికి, చేతగాని దానికి కూడా ప్రభుత్వంపై ఆధార పడుట ప్రజలు తమ స్వశక్తిని తామే కించపరచుకొనుట అవుతుంది. ప్రజల సంపూర్ణ సహకార సామభూతులు లేనియెడల ఎన్ని కార్యక్రమాలను మాత్రం ప్రభుత్వం సక్రమంగా నెరవేర్చగలదు?

ప్రజలను నిరాశా పరిస్థితినుంచి తొలగించి, తమ స్వశక్తిని గుర్తించేట్లు చేసి జీవితమందలి అన్ని రంగాలలోను ఇతరుల ప్రసక్తి లేకనే తమ ఉమ్మడి కార్యక్రమాలను తామెంతవరకు నెరవేర్చుకొనగలుగుటకు వీలగునో అట్టి విజ్ఞానాన్ని జన బాహుళ్యంలో ప్రచార మొనర్చి, ప్రజలను నీతిమంతులుగా, పరోపకారులుగా, స్వశక్తిపై ఆధారపడువారుగా, దైవ భక్తిపరులుగా నొనర్చునట్టి ముఖ్యోద్దేశంతోనే భారత్ సేవక్ సమాజ్ స్థాపించబడినది. ఈ సేవా సమాజ అనుబంధ సంఘాలకు ప్రభుత్వోద్యోగులు మనఃపూర్వకంగా తమ శక్తిని మీరిన సహకార మొనర్చునెడల దేశాభివృద్ధి సులభతర మగుననుట సత్యదూరం కాజాలదు.

భారత్ సేవక్ సమాజ్ ప్రజలు స్వయం సహాయ మొనర్చుకొంటూ నవభారత నిర్మాణం కొరకు ప్రభుత్వం చేసే సకల కార్యాలకు ఐచ్ఛికంగా తమ తోడ్పాటు నందజేయునట్టి ఒక గొప్ప ప్రజోద్యమం.

1. భారతప్రజానీకానికి స్వద్వంద సేవ చేయుటకు అవకాశం కల్పించడం.

2. దేశ ఆర్థికస్థితిని అభివృద్ధివరచుటకు అన్ని విధాల కృషిచేయడం.

3. అధఃపతితులైన ప్రజల సాంఘిక వ్యవస్థను బాగుపరచి వారి కష్టాలను నివారించడం.

4. ప్రజల నిరామయమయాన్ని, శక్తిని, ఆర్థిక, సాంఘిక అభివృద్ధి కార్యాలలో వినియోగించడం.

కార్యక్రమం

1. ఏ జాతి, మత, రాజకీయ పక్షాలకు చెందినవారైనా, దేశ సేవ కార్యాలలో అందరూ ఒకే సంస్థలో చేరి పనిచేయుటకు అవకాశం కల్పించబడుతుంది.

2. ఈ సమాజ కార్య కలాపాలను రాజకీయ, మత లక్ష్యాల సాధన కుపయోగించడం నిషేధింపబడుతుంది.

3. ఈ సమాజ అనుబంధ సంస్థల కార్యనిర్వహణలో వికేంద్రీకరణ సూత్రం సాధ్యమైనంతవరకు అమలు చేయబడుతుంది.

4. ఒకే క్షేత్రంలో పనిచేసే ఇతర అధికార, అనధికార సంస్థలతో సంబంధం పెట్టుకొని సహకరించుటకు ప్రయత్నించబడుతుంది.

5. ఈ సమాజ కార్యకలాపాలకు వలసిన నిధి సాధ్యమైనంతవరకు ఆ యా ప్రదేశాలలోనే సేకరించబడుతుంది.

6. స్వయం సహాయాన్ని, సహకార సూత్రాల ప్రాతిపదికపై అభివృద్ధి చేయడానికి ప్రయత్నం జరుగుతుంది.

ఈ సంస్థ స్థాపించబడి నేటితో 10 సంవత్సరాలు దాటి 11 వ ఏడు ప్రవేశిస్తున్నది. ఈ 10 సంవత్సరాలలో ఈ సంస్థ శాఖలు దేశం నలుమూలలా ప్రాకి ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాలు నెరవేరుస్తున్నవి. ఇప్పటికి 10 లక్షల మంది సామాన్య సభ్యులు, 60,000 మంది కార్యనిర్వాహక సభ్యులు ఈ సంస్థలో వున్నారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో నాగార్జున సాగర్ నిర్మాణ కార్యక్రమాలను స్వీకరించి ప్రజాద్రవ్యాన్ని వృథాపోనీక సక్రమమైన పనిని నిర్వహిస్తున్నది. రాయలసీమలోని నాలుగు జిల్లాలలోను, తెలంగాణ ప్రాంతంలోను కూడా భారత్ సేవక్ సమాజ్ గ్రామ సంస్థలను నెలకొల్పి అన్ని ప్రజోపయోగ

[మిగతా 6 వ కాలంలో]

ప్రపంచ రాజకీయాలు

అలీన విధానం - స్వతంత్ర గయానాకు అలంబనం కావాలని శ్రీ చెడ్డీ జగన్ అభిలాష

బ్రిటిష్ గయానాలోని చెడ్డీజగన్ దంపతులు ఒకప్పుడు చాలా ప్రమాదకరమైన వ్యక్తులుగా పరిగణింపబడినారు.

వారు ఇప్పుడు ఐక్యరాజ్యసమితి కార్యాలయానికి వచ్చారు. గయానా స్వాతంత్ర్య ప్రదానాన్ని శీఘ్రతరం చేయించాలని సమితిని కోరే నిమిత్తం జగన్ ఇక్కడికి వచ్చారు.

ఆయన ఇప్పుడు బ్రిటిష్ గయానా ప్రధాన మంత్రే, కాని, ఆయనపైన బ్రిటిష్ గవర్నర్ జనరల్ వున్నాడు.

గయానా స్వాతంత్ర్యావతరణను బ్రిటిష్ వారు మరికొంత కాలం నిలపగలిగి నప్పటికీ, నూతన రాజ్యం ప్రధాని కాకుండా జగన్‌ను మాత్రం వారు నిరోధించజాలరు.

పది సంవత్సరాల క్రితం దక్షిణ అమెరికాలో తాను మార్క్సిస్టునని చెప్పగలిగినవారు జగన్ ఒక్కరే. తాను ఇప్పటికీ మార్క్సిస్టునేనని ఆయన చెప్పుకుంటారు. అయితే, క్యూబా ప్రధాని కాస్ట్రో ఆయనను మించిపోయారు.

కాస్ట్రో నుంచి ఋణం తీసుకోవడానికి జగన్ నిరాకరించారు. అంతేకాక, ప్రెసిడెంట్ కెనెడీ కర్సీ ప్రక్కన నిలబడి జగన్ ఈ మధ్య ఒక ఫోటో తీయించుకున్నారు.

తాను సోషలిస్టునని జగన్ అంటారు. జగన్ వస్తున్నా బ్రాతీయుడు. ఆయన బ్రిటిష్ గయానా గ్రామీణ నాయకుడు. ఆయన ప్రత్యర్థులు పట్టణాల నుంచి వచ్చిన వారు: ఆఫ్రికన్‌లు. ప్రయత్నిస్తే, ఆయన తన ఆఫ్రికన్ ప్రత్యర్థులను మంచి చేసుకోవచ్చునని కొందరు అంటారు.

జగన్ పట్టభద్రుడు. ఆయన దంతవైద్యుడు. ఆయన సతీమణి జానెట్ అమెరికన్ మహిళ. ఆమెభావాలు కమ్యూనిస్టుపక్షపాతం పూరితమైనవి.

చెడ్డీ జగన్‌ను ఇంటర్‌వ్యూ చేయగా, అమెరికాలోని తన విమర్శకులకు సమాధానం చెబుతూ ఆయన ఇలా అన్నారు:

"మా దేశానికి స్వాతంత్ర్యం కావాలని వాదించడానికి నే నిక్కడికి రాలేదు. మా దేశంలో ఆర్థిక, సాంఘిక పరిస్థితులు సంతృప్తికరంగా లేవు వాటిని చక్కబరచడానికి త్వరగా ఏదో చేయకపోతే, ఆపాంతరీయమైన ఒక అల్ప సంఖ్యాక వర్గం ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని దేశంలో అశాంతిని, తల్లోలాన్ని రెచ్చగొట్టవచ్చు.

"1957 నుంచి కూడా మా ప్రభుత్వం విదేశాలనుంచి సహాయం స్వీకరించి, ప్రజాజీవన ప్రమాణాభివృద్ధికై కృషిచేస్తున్నది అభివృద్ధి నిధిని అధికం చేయడానికి మేము చేసిన ప్రయత్నాలు సరిగా ఫలించలేదు.

"అందువల్లనే, మేము ఈసారి బడ్జెటులో వ్యయకర్తనాన్ని తలపెట్టాము. అయితే, దీన్ని ప్రతిపక్షం ప్రతిఘటించి, వెలుపలివారి సహాయంలో నా ప్రభుత్వాన్ని కూలద్రోయాలని ప్రయత్నించింది. ఇదీ- ఇప్పటి మా దేశ పరిస్థితి.

"నా దేశం రాజకీయ విమోచనకోసం నేను పోరాడుతున్నాను. అయితే, రాజకీయ స్వాతంత్ర్యమే నా లక్ష్యం కాదు. ప్రజలకు సాంఘిక న్యాయం, ఆర్థిక దాస్యంనుంచి విముక్తి లభించాలని నేను కోరుతున్నాను సంపద అందరికి సమానంగా పంపిణీకిగల నవ సమాజ నిర్మాణం మా ధ్యేయం

"ప్రస్తుతం కిలవారికి మాత్రమే లభిస్తున్న కొన్ని ప్రత్యేక సౌకర్యాలు అందరికి అందుబాటులో వుండాలని నా వుద్దేశం.

"ఈ లక్ష్య సాధనకై ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు కలసికట్టుగా పని చేయాలని నా ఆశయం.

"అయితే, ప్రయివేటు రంగమే మొత్తం దేశంపై అధిపత్యం చేలాయించాలంటే కుదరదు. వ్యక్తిగత లాభాపేక్షను, పంపత్వాన్ని, సామ్రాజ్యవాదాన్ని మేము కడదిండా ప్రతిఘటిస్తాము.



బ్రిటిష్ గయానా ప్రధాని డాక్టర్ చెడ్డీ జగన్

"ఆర్థిక ప్రణాళికల రచన, భూసంస్కార వ్యవస్థ ఇంకాకొనసాగాలని, ప్రజలు ఇంకా ఋణం, పారిశ్రామికీకరణ జరగాలని నా అభిమతం. పదేళ్ల క్రితం నేను వెలిబుచ్చిన భావాన్నే ఇప్పుడు అనేక వెనుకబడిన దేశాలలో అమోదించబడడం నాకు చాలా సంతోషంగా వున్నది.

"దేశానికి పార్లమెంటరీ ప్రభుత్వం వుండాలని, స్వేచ్ఛాపూర్వకమైన ఎన్నికలు జరగాలని నా ఆశయం. వీటిని శాంతియుతంగా సాధించాలని కూడా నా వుద్దేశం.

"పార్లమెంటరీ పద్ధతుల ద్వారానే స్వాతంత్ర్యాన్ని సాధించాలని. వాటివల్లనే దేశాన్ని సోషలిస్టు పథంలోకి మళ్ళించాలని నా ఆశయం.

"గత ఎన్నికలలో సోషలిస్టు సిద్ధాంతాన్ని మేము ప్రజలముందు వుంచాము. వారు ఈ లక్ష్యాన్ని ఆమోదించారు.

"అయితే, దురదృష్టవశాత్తు ఇప్పటి పరిస్థితి అలా లేదు. ప్రజలు ఇంకా దారిద్ర్య దైన్యాలతో దురదిల్లాలని భావించే వారు వున్నారు.

"ఒక విషయాన్ని నేను స్పష్టం చేయదలచుకున్నాను. మేము ప్రయివేటు ఆస్తిని, నిల్వలను స్వాధీనం చేసుకోబోము.

"ప్రాథమిక స్వాతంత్ర్యాలను కాపాడడం కోసం మా రాజ్యాంగంలో హక్కుల జాబితాను ఒకటి ఏర్పాటు చేస్తాము."

అలీన విధానం

"విదేశాలతో వ్యవహారాలలో మేము అలీన విధానాన్ని అనుసరిస్తాము. పీడిత, దళిత ప్రజల పోరాటాలను- ప్రపంచంలో ఎక్కడ జరిగినా - మేము సమర్థిస్తాము. జాతి వివక్షతను మేము ప్రతిఘటిస్తాము. శాంతి కోసం, అంతర్జాతీయ సహకారం కోసం పాటుపడుతాము. సమితిని బలపరుస్తాము. చిన్న రాజ్యాల భవిష్యత్తు, ఒక్కమాటలో ప్రపంచ భవితవ్యమే - దానిలో ఇమిడి వున్నదని మా అభిప్రాయం."

(డాక్టర్ పి జి. కృష్ణయ్య సర్వీసు)

[8 వ కాలం తరువాయి]

కార్యక్రమాలయందు పాల్గొని ప్రజల మన్ననలను పొందుతున్నది. ప్రజల సహకారాన్ని పూర్తిగా పొంది పంచవర్ష ప్రణాళికను సఫలీకృతం చేసే ఉద్దేశంతో ప్రణాళికా సంఘంవారిచే భారత్ సేవక్ సమాజ్ ద్వారా దేశంలో సుమారు 150 లోక కార్యక్షేత్రాలు ఇప్పటివరకు నెలకొల్పబడినవి. ఈ క్షేత్రాలు పంచవర్ష ప్రణాళికా విజయానికి ప్రజల ఐచ్ఛిక సేవతో, సహకారంతో దేశం సాంఘికంగా, నైతికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా సర్వతోముఖాభివృద్ధి చెందేట్టు పాటుపడుతున్నాయి. ఇట్టి సంస్థలో ప్రజలు ఎక్కువగా చేరి ఇంకా అన్నివిధాల తోడ్పడి సదా ప్రజాసేవ చేసే అవకాశం కల్పించుకోగలరని ఆశిస్తున్నాము.

టెండరు నోటీసు

ఘంటసాల పంచాయతీ

కృష్ణాజిల్లా పెనమలూరు తాలూకా ఘంటసాల పంచాయతీలో యీ దిగువ ఉదహరించిన పనులు చేయుటకుగాను ది 17-8-62 వ తేదీ సాయంత్రం గం 4-00 వరకు పంచాయతీ కార్యనిర్వాహక అధికారిగారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీలు వేసిన టెండర్లు తీసికొనబడును. అదే రోజు సాయంత్రం గం 4-30 లకు హాజరుకాగల టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. R.C. పైపుకు గవర్నమెంటు అప్రూవలు పొందినవారే టెండరు పెట్టుకొనవలయును, యితర వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

నెం.	పని వివరం	ఎస్టిమేటు విలువ	కట్టవలసిన డిపాజిట్టు
1.	R.S.No.252 లో అంటితోట పేయిట	రు. 2500	రు. 125
2.	గొర్రెపాటివారి చెరువు మరమ్మతు	రు. 2700	రు. 135
3.	కిరికంవారి గూడెంలో పాయిఖానా దొడ్డిదోడ్డుకు మట్టిబరంకు తోలుట	రు. 700	రు. 35

4. ఈ క్రింది వివరములుగల సిమెంటు తూములు పంచాయతీ ఆఫీసుకు చేర్చుటకొ సహా కరీదు.

12 అడుగుల పొడవు 24 అంగుళముల వెడల్పుగలది.
12 " 18 "
24 " 12 "

(Sd) సి. హెచ్. కోటేశ్వరరావు,
కార్యనిర్వాహక అధికారి.

పెత్తందారు

"బదిలీలో మజిలీ?"

రాగరేఖలు

డాక్టర్ జి. వి. కృష్ణారావు

14

"చిత్రా! నా జీవితం నీ అధీనం. నిప్పులో దూకమంటే దూకుతాను, కాని నీ జీవితాన్ని కడగండ్లపాలు చేయలేను. కటికనేలమీద పండుకోలేవు. తిండి లేక బాధపడలేవు. నీవేమి కోరుకొంటున్నావో నీకే తెలియడంలేదు." గుణవర్ధనుడు తన హృదయాన్ని వెల్లడించాడు

చిత్ర నిట్టూరంగా అన్నది: "నాకూ రెక్కల్లో సత్తువ ఉన్నది. నేనూ పని చేయగలను, వర్ధన్! నీకు తెలియదు. మనిద్దరం పాటుపడదాము. నేలమీద పండుకోవడం కష్టం కాదు. నాడు పోనిన దేవుడు నీరు పోయకపోతాడా?"

"ఇప్పటిదాక అలాగే అనుకొన్నాను. ఆ రోజున వెళ్ళిపోయేప్పుడు నీవు భయపడకపోతే నేను భయపడనస్కార లేదనన్నాను. తిండికి కొదవ ఉండదనుకొన్నాను. నీ కెలాంటి కష్టం లేకుండా చేయవచ్చునను కొన్నాను. కాని విధికి మన మీద దయ తప్పింది. ఈ యవనులు మనలను బ్రతకనీయరు. జంతువులను వేటాడి తరిమివేసినట్టు ఈ దేశంనుంచి మనలను తరిమివేస్తారు. ప్రస్తుత స్థితి కంటే మరణం మేలు కదా?"

అత డన్న ప్రతిమాటతో అతనికి అర్థాగి అయి అతనికి కష్టనుష్టాలలో పాలుపంచుకోవాలన్న పట్టుదల చిత్రకు అధికమయింది. "మీలో పెక్కుమంది పెండ్లి చేసుకొని భార్యలతో ఉండటం లేదా!"

"ఉంటున్నారు". చిత్ర తాత్పర్యం అర్థం కాక అతడు రిక్తవదనుడై పోయాడు.

"మరి శడగండ్లు వచ్చాయని వారు భర్తలను వదలిపెట్టి పోయారా?"

"లేదు ఎలావెళ్ళిపోతారు!"

"తమ భర్తల వద్దనే ఉండి సుఖపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు"

"అవును!" గుణవర్ధనునికి ఆమె లక్ష్యమేమో ఇప్పుడు బోధపడింది.

"వారికి వారి భార్యలందు ప్రేమ ఉందంటారా?"

"ఉన్నది."

"నిన్ను నేను ప్రేమిస్తున్న దానికంటె వారు వారి భర్తలను ఎక్కువగా ప్రేమిస్తున్నారా?"

"చిత్రా! నిజంగా నీవు నన్ను నేరుగా స్వర్గ ద్వారంవద్దకు కొనిపోయావు. కానీ నాకు లోపల అడుగిడడానికి గుండె చాలడం లేదు. నన్ను వదలిపెట్టు, చిత్రా నన్ను వదలిపెట్టు! అసలు నీవు నన్ను చూడకపోతే ఎంతో బాగుండేది."

చిత్ర నిబ్బరంగా అన్నది: "నీవు రాకపోతే ఏమి చేసే దానవో తెలుసా? ఇంటి నుంచి పారిపోయి శాంతిభిక్షువుల వద్దకు చేరేదాన్ని. ఆయన నన్ను సన్యాసినుల ఆశ్రమంలో చేర్చించేవారు. నీవు నన్ను వదలిపెట్టిపోతే ఇప్పుడూ ఆ పనే చేస్తాను."

"వద్దు, వద్దు. ఆ పనిమాత్రం చేయవద్దు" కలతపడుతూ అతడు అన్నాడు.

"నీతో రానికపోతే ఆ పనే చేస్తాను. లేవు ప్రొద్దున్నే బయలుదేరుతాను."

అతడు దిగులుగా అన్నాడు: "నాకు వచ్చి కడగండ్లు పడేకంటే సన్యాసినులతో కలిసిపోవడమే మేలేమో...?"

"నీవు చనిపోయా వనుకొన్నప్పుడు ఆశ్రమ జీవితం భయంకరంగా తోచలేదు, అది ప్రశాంతంగా ఉంటుంది. అనాథ బాలికలకు చదువు చెప్పవచ్చు నను కొన్నాను కాని ఇప్పుడలా కాదు నా మనస్సుకు ఊరట లభించదు. గుణవర్ధన! నన్ను నీతో తీసుకుపో."

అతడు ఒప్పుకొనక తప్పలేదు. సంతోష శూన్యంగా అన్నాడు; "తీసుకు వెళ్ళుతాను చిత్రా! తీసుకువెళ్ళుతాను. దేవతలు నన్నూ, నా ప్రజలను కనికరింపక పోయినా నిన్నైనా అనుగ్రహించాలి"

"నీ ప్రజలే నా ప్రజలు. తమ్ము స్మరించే వారిని దేవతలు ఎన్నడు మరచిపోరు." అమె అతని రొమ్మున తలవాల్చింది. అతని కన్నులు ఆమె శిరస్సును అభిషేకించాయి.

నేరుగా ఇంటికివెళ్ళి బాబుకు వీలైతే శాంతమ్మకూ చెప్పి వెళ్ళిపోదామని అతడన్నాడు. ఆమె పేరుచెప్పగానే చిత్ర వణికిపోయింది. "నీకు తెలియదు వర్ధన్! ఆమె కాంక్షు మనని బెబ్బులి. వీలు చిక్కలేదు కాని. చిక్కితే ఏకి దమ్మ ఆకండ. ఏ నరానికి ఆ నరం చీల్చి ఉండేది నేను వెళ్ళిపోతే అర్థం పెట్టకనని మాటపరచకు అంటున్నది. కాని నీడాకి తుది గడియలో నన్ను ఏదారిలోనో త్రోసి కిపెట్టుతుంది కాని నీతో రానీదు."

"ఆమె వల్ల నీకెలాంటి కీడు రానీను. బాబు వల్లకూడ ఏ ఇబ్బంది కలిగదు."

"ఆమె బాబును బొమ్మను చేసి ఆడిస్తున్నది కాని, మరొకటి కాదు నిలుకిడగా ఉండనీదు. నిమిషంలో వంద ఆలోచనలు తెచ్చిపెట్టుతుంది. పాప పతకం మాత్రం ఏమిచేస్తాడు? చూడగా చూడగా ఆమెకు ఏ దయ్యమైనా పూనిందా అనిపిస్తున్నది. నీవు ఆ ఇంటి చుట్టుపాకు కూడ రావద్దు. అంతా నిద్రపోగానే నేనే ఇక్కడకు వస్తాను. వెంటనే వెళ్ళిపోదాము."

చిత్ర మాటలతో అతడు తన యత్నం మానివేశాడు. "నేను వచ్చేదాక ఇక్కడే ఉండాలి. ఏది చేతిలో చేయి వేయి" ఆమె చేయి చాచింది.

"నీవు వచ్చేటప్పటికి ఇక్కడే ఉంటాగా" అతడు చేయిలో చేయి వేశాడు.

"నాలుగు అయిదు గడియలలో నే వస్తాను" చిత్ర ఇంటివైపు వెళ్ళింది.

తాను కోరినదానికి గుణవర్ధనుడు ఇచ్చిన మాటకూ ఉన్నదేదాను ఆమె గుర్తించలేదు. చిత్రను ఎలా తీసుకుపోవాలో అతనికి పాటు పోలేదు. తానెక్కివచ్చిన గుర్రం వని ఏమీ బాగాలేదు. వచ్చేటప్పుడే సగందూరం తాను దిగి దానిని నడిపించుకు వచ్చాడు. ఇప్పుడిది తమ ఇద్దరిని చేరవేస్తుందా? గత్యంతర మేమిటి? చిత్ర పెంచిన బాబా అతనికి గుర్తుకు వచ్చింది. దానిని వేనుకు వెళ్ళితే ఏమి? అది చిత్రదేకదా! కడుపులో ఉంటే బయటికి లాగవచ్చు ననుకొన్నాడు.

చిత్ర పిలిస్తేచాలు, బాబా దగ్గరకు వచ్చి చాలుతుంది. ఆమె ఎటుపోతే అటుపోతుంది. దానికి అంత మాలిమి. రెండవ గుర్రానికి అందదు. అసలు చేలకట్టనీదు. గుణవర్ధనుడు అక్కడ ఉండగా దానిని మచ్చిక చేసుకొన్నాడు. అతడు వందమందిలో ఉన్నా గుర్తుపడుతుంది. ఈ లవ్వే స్తే దగ్గరకు వస్తుంది.

చిత్ర చూపుమేర దాటిపోగానే అతడు గుర్రాలదొడ్డి దగ్గరకు వెళ్ళాడు కాపలదారు కుటీరాలలో ఎక్కడ దీపం కనిపించలేదు అంతా నిద్రలో వున్నారు. ఆ నిద్ర ఎంత గాఢమో అతనికి తెలుసు, కాని బాబా పెద్దగా సకిలించరాదు దొడ్డివాకిలి దగ్గరకు వెళ్ళి అతడు మెల్లగా ఈలవేశాడు. గుర్రాలన్నీ రెండవ వైపున వున్నవి. ఆ సవ్వడి వినపడగానే మందలో కొంచెం కదిలికి కలిగింది. వాటిలో ఒకటి రెండు మూడు బాబాలు ముందుకు వచ్చింది. "అదే బాబా

సీరియల్ నవల

లేదు. చుక్కలుకూడా కనిపించలేదు, దేవతలంతా ప్రసన్నులై నా చిత్రను కాపాడి దలచుకొన్నారనుకొన్నాడు.

చిత్ర బయలుదేరి వెళ్ళినప్పుడు చేయక తన గదిలో ప్రవేశించం. మాలతి పంటి బాధ ఎడతెరపి లేక రాత్రి మత్తునందు త్రాగింది. అందువల్ల ఆమె పరిగలేదు. పరందాలోనుంచి తల్లి కొడుకుల మాటలు యింకా వినిపిస్తూనే ఉన్నవి. తాను గదిలో ఉన్నానని నూచించడానికి ఆమె కిటికీ ఒకటి మూసివేసింది. బుద్ధదేవుని పాదాల ముందు ప్రణమిల్లి ప్రార్థించింది. తాను వెళ్ళిపోతున్నానని, తనను, తన గుణవర్ధనుని అనుగ్రహించాలనీ వేడుకొన్నది. వెళ్ళేటప్పుడు తనతో ఏమి తీసుకుపోవాలో రెండు వారాల క్రితమే నిర్ణయించుకొన్నది. ఇప్పుడా విషయం ఆలోచించవలసిన పని లేదు. గుణవర్ధనుడు తీగలతో అల్లిన వల సంచులు రెండు లోగడ తనకు కానుకగా ఇచ్చాడు. ఎన్ని వస్తువులనైన వాటిలోనేసి కొనలు తలకు తగిలించుకొని అనాయాసంగా కొనిపోవచ్చును. చిత్ర నాలుగు చీరలు, తన కాలువ, క్రొత్తగ కుట్టి ఉంచిన మేలిముసుగు మూట గట్టింది. అంతవరకు కొనిపోవడానికి తనకు అధికారం ఉన్నది. తన ధనమంతా అత్తయ్య వద్ద ఉన్నది. గుణవర్ధనుని వీణ గుర్తుకు వచ్చినది. రేపు జీవనోపాధికి తోడ్పడవచ్చును. అందువల్ల దానిని గూడ తీసుకొనివచ్చి సంచిలో పెట్టింది. తిండి తిప్పలు లేక ప్రయాణం ఎలా సాగుతుంది? అందుకని వలసిన పదార్థాలు సేకరించి మూట గట్టింది. ఎండుకయినా మంచిదని ఒకొక్కసారి వరండా వైపు తొంగి చూచింది. బాబు గాఢనిద్రలో ఉన్నాడు. ఎక్కడ ఏ సవ్వడి వినిపించడంలేదు. అతనికి చెప్పక వెళ్ళిపోవడం కష్టమనిపించింది. అతు తీసుకుని ఉత్తరం వ్రాసింది:

"బాబూ! గుణవర్ధనుడు వచ్చాడు. అతనితో ఈ రాత్రి వెళ్ళిపోతున్నాను. మా కోసం నీవు బాధ పడవద్దు ఎక్కడికి పోతున్నామో తెలియదు. ఉపాధ్యాయ శాంతి విజేతల వద్దకు వెళ్ళుతాము నీ వాత్సల్యం ఈ జన్మలో మరచిపోలేను కలవు..

ఇట్లు, నీ ప్రియ సోదరి, చిత్ర.

ఉత్తరం ముగించగానే తిల్లిక ఉంచివేసి చిత్ర తిన్నగ తన గదికి చేరుకొన్నది. తన గదికిటికీవైపునే బాబు మంచం కాళ్ళకట్టి వున్నది. ఘన్వల సందునుంచి చెయ్యిపోనిచ్చి అతు తొలగివిడిచింది. బాబు లేవక ముందే అత్తయ్య వచ్చి ఆ ఉత్తరం చూడవచ్చును. చూచినా ఇబ్బంది లేదనుకొన్నది.

"బాబూ! వెళ్ళివస్తాను" అని ఆమె మెల్లగ అన్నది.

చిత్ర వలసంచులు నెత్తికి తగుల్చుకొని నాలుగు అడుగులు వేసింది ఇంతలో జన్నుడు ఎక్కడనుంచో దూకి కోపంతో గుర్రుమన్నాడు. చిత్ర బొమ్మలాగ నిలబడిపోయింది. అంతలోనే తెమల్చుకొని "ఇజ్జూ బన్నా!" అనగానే అది గుర్తుపట్టి గుర్రుమాని తోక ఆడించుకొంటూ దగ్గరకు వచ్చింది. "మా బాబుగ, రా! గోలచేయకు!" దాని తల నిమిరి ముందుకుసాగింది. అది వెంటవస్తూ ఉన్నది. దానిని వెనుకకు పంపించడ మెలా? వస్తేవచ్చింది రెమ్మని ఆ సంచుల బరువుతో సాగి రెల్లుదుబ్బుల వద్దకు వచ్చి ఆమె వెనుకకు తిరిగి ఇంటివైపు చూచింది అంతా ప్రశాంతంగ ఉన్నది. కటికి చీకటిలో ఏమి కనిపించలేదు. అయిన ఆ మె హృదయం బావురుమన్నది. పదునాలుగు సంవత్సరాలనుంచి ఆ గడియ వరకు ఆ యింటనే ఉండి అతనినే పెరిగింది తన సుఖదుఃఖాలు అక్కడే పురుడు పోసుకొన్నాయి. చినబాబు, సేవకులు పశువులు, తోట, పూజామందిరం-అనుకు పరిచితమైన వన్నీ దాదాపు అక్కడే గడిపోతున్నవి. రేపటినుంచి పూజామందిరంలోని దేవతా విగ్రహాలకు ఎవరు పూలమాలలు వేస్తారో! బాబు ఎంత బాధపడతాడో! తాను వెళ్ళిపోయి నందుకు పరితపించుకొంటాడేమో! ఎటు దిరిగి సంతోషించేది అత్తయ్య మాత్రమే. వారందరికి చెప్పిపోతే ఎంత బాగుండేదో! మళ్ళీ చిత్ర బాట పట్టింది 'నీవు కూడా వస్తున్నావా?' అంటూ జన్నుని తల నిమిరింది. ఈ ఒకటి వచ్చినా ఆమెకు పీటాటుంది. ఎన్నో కుక్కలున్నవి. ఇట్లు జ్ఞాపకంచేస్తూ ఇదైనా దగ్గర వుటుంది.

దూరాన ఉండి గుణవర్ధనుడు లీలా మాత్రంగా కనిపిస్తున్న ఆమె ఆకారం చూచి గుర్రు పట్టకేపోయాడు. ఈ నడిరేయి ఒంటరిగ ఈ బాటను ఎవరు వస్తారా అని సందేహించాడు. త్వరితంగా గుర్రాలను తీసుకొనిపోయి తోపులో వదలి చెట్టుమాటున నుంచి చూస్తున్నాడు. కొంచెం నిమిషాలలో వ్యక్తి ప్రక్కన వస్తున్న జన్నుడ్డి గుర్రు పెట్టాడు. ఆ వచ్చేవ్యక్తి ఆ ఇరువుతో శకాగనవలె కనిపించింది. కొంగున వేటు జన్నుడు ఎదురు వస్తు దీ? అతడు కన్నులు పొడుచుకొని చూస్తున్నాడు. అంతలోనే ఆ వ్యక్తి ఆగి ఒకసంచి కిందపడవేసి "ఏ వర్ధన్!" అని మెల్లగా మధురంగా పిలిచింది.

అతడు లేడిలాగ ముందుకుచూచి "నువ్వా చిత్రా! ఇంతబరువు ఎలా ఎత్తుకొచ్చావు?" అని ప్రశ్నించాడు. ఆమె నవ్వింది.



హెల్సింకీలో జరుగుతున్న ఎనిమిదవ ప్రపంచ యువజనోత్సవంలో పాల్గొనడానికి అఖిల భారత యువజన కాంగ్రెసు తరపున వెళ్ళిన శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి.

"ఈ వలసంచులు మీ అడవాళ్ళు ఎలా వాడుతారో అనాడు చూపించలేదు? ఇవి తొందరలో వీనిని వాడుతా ననుకోలేదు. ఒరుసుకొని నుదురంతా మంట పుడుతున్నది."

"అవును తలమీద బుట్ట లేనప్పుడు ఒరుసుకుపోదా?" అంటూ అతడు ఆ రెండు సంచులు దూది మూటలవలె తన బుజాన వేసుకొన్నాడు. అతనికి ఒక సంచిలో వీణ పెట్టి తగిలింది.

"వీణా? ఎక్కడనుంచి తెచ్చావు?"

"చినబాబు జల్లమీద ఉంటే తీసుకు వచ్చాను. ఏది ఉన్నా లేకపోయిన ఇది నీ కెంతో ఇష్టమని పట్టుకొచ్చాను. తెచ్చిందేమీ లేదు. కాని మోయలేకే ఇరువదించింది. ఇదిగో జన్నుడు కూడా వచ్చింది. గోల చెస్తుందేమోనని వెంటబెట్టుకు వచ్చాను. దీన్నికూడ తీసుకుపోదామా?"

జన్నుడు నేరుగ వెళ్ళి ముంగాళ్ళు రెండు అతని రొమ్ముమీద వైచి, తోక ఆడిస్తూ నిలబడ్డాడు. గుణవర్ధనుడు నవ్వసాగాడు. అతడు సన్నగా మొత్తంమీద ఏ రెండు మూడుసార్లో చూచి ఉంటుంది. ఆమెకు భయం కలిగింది. "వర్ధన్...దీనికి నవ్వుతా" వని అడిగింది.

ఏమీ లేదని అంటూ తెమల్చుకొని ఒక్కసారిగా ఈల వేశాడు. బాబా తరాటున తోపులో నుంచి బయటకు వచ్చి చిత్రను చూడగానే ముంగాళ్ళెత్తి సకిలించి ప్రశాంతంగా నిలబడ్డది. సంతోషంతో చిత్ర కన్నుల నిండ నీళ్ళు నిండాయి.

"నీకు సంతోషంగా లేదా? ఈ గుర్రం నీదే కదా? దీనిని తీసుకురావడం ఇష్టం లేకపోతే తిరిగి వెళ్ళి దిగవిడిచి వస్తాను."

"ఇష్టం లేకపోవడ మేమిటి? కాని ఇది ఇక్కడకు ఎలా వచ్చింది? జీను కూడ ఉన్నదే!"

"ఏమీలేదు, దొడ్డి దగ్గరకు పోయి పిలవగానే అలవ దూకి వచ్చింది. ఇది నీదేగా? తీసుకుపోతే ఇబ్బంది లేదుగా?"

"నాదే. పుట్టగానే దీన్ని బాబు నాకిచ్చాడు రెండు రోజుల పిల్లగా ఉన్నప్పటి నుంచి నా చేతుల మీదుగా ఈనాటివరకు సాకుతూ వచ్చాను. దీని కిప్పుడు బదేళ్ళు" దాని మెడ కౌగిలించుకొని చిత్ర జాలు దువ్వుతున్నది.

అతడు రెండు సంచులు బాబాకు ఆ వైపున ఈ వైపున వేసి జీనుకు బిగించి కట్టాడు

"కొన్ని గంటలసేపు వేగంగా పయనించి తరువాత విశ్రాంతి తీసుకొందాము, తెల్లవారేలోగా మానవమాత్రులు కనుగొనలేని చోటికి చేరుకొని పగలంతా అక్కడే గడుపుదాము. రాత్రులే ప్రయాణం సాగిదాము. ఇలాచేస్తే మనలను ఎవరు తరుముకొని రారు."

"ఎవరూ రారు. ఆ ప్రమాదం లేదు. అత్తయ్య నా క్షేమమే తలపెట్టి నన్నది. బాబువేకూడ ఆ మాటే అనిపించింది. అతడు మన కెంతగానో లోబ్రదాలను కొన్నాడు. తనవద్దనే మనం ఉంటే బాగుండునని భావించాడు. కాని ఏమి లాభం! మన క్షేమం పట్టెందుకనుకపోవడమే జరిగింది. ఇక వారికి కావలసింది ఒకటే నా ఊసు విపించరాదు. ముఖ్యంగా అత్తయ్యకు అంతకన్న వరమార్థంలేదు. కాని, బాబు మాత్రం పుట్టెడు దిగులు వేసుకొంటాడు. అతడు చాల మంచివాడు వర్ధన్!"

చిత్ర బాబా మీద కూర్చుండబెట్టి తన గుర్రాన్ని అతడు ప్రక్కన నడిపించుకొని పోతున్నాడు ఆమె హృదయం సంతోషంతో పొంగిపోతున్నది. "భయపడతా వేమోనని కొన్నాను కాని భయపడలేదు. ఇక కలుడు."

"నేను మాత్రం నీకొసం భయపడుతున్నాను అయినా ఇప్పుడు వెనుదిరిగేది లేదు" గుణవర్ధన్ నిట్టూర్చాడు.

[సశేషం]

వాతావరణం

మద్రాసు, ఆగస్టు 11 — 13 వ తేదీ ఉదయం వరకు వాతావరణ సూచన: ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లా లన్నింటిలోను, తెలంగాణా, రాయలసీమలలో కొన్నిప్రాంతాలలోను ఉరుములతో కూడిన జల్లులు గాని, ఒక మాదిరి వర్షం కాని పడవచ్చును.

(8 వ కాలం తరువాయి)

కమ్మవారి వంశచరిత్రమును వ్రాసెనని, వారు ప్రచ్ఛన్న క్షత్రియులని నిరూపించు విశేషములు ఈ గ్రంథమునకు ప్రత్యేక భూషణములై విరాజిల్లి, క్రమరాజ చరిత్ర తెలిసికొనగోరువారి కుతూహలమును రేకెత్తి చు తున్నది.

—శ్రీవాత్సవ

గ్రంథావలోకనం

[కాకతీయ ప్రోలరాజు: నవల: రచన: పద్మశ్రీ విద్వాన్ శ్రీ వేపుల సూర్యనారాయణశర్మ: ప్రచురణ: శ్రీ నరేంద్రనాథ సాహిత్య మండలి తణుకు పక్షమున శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజుగారు: పృ క్రౌను సైజు 210 పుటలుగల ఈ పుస్తకము-వెల వేయలేదు.]

కాకతీయ రాజులలో మహామండలేశ్వరుడయిన కాకతి ప్రోలరాజు చరిత్ర సృష్టిచేసిన రాజ్య తంత్రజ్ఞుడయిన మహాయోధుడు ఈతడు చాళుక్యరాజయిన తైలపదేవుతో యుద్ధంచేసి, తీణంలో బంధించి తిరిగి విడిచిపుచ్చినట్లు ఒక శ్లోకమున్నది.

హస్త్యారోహణ కర్మఠగతిం చాళుక్య
చూడామణిం
శశ్వద్యుద్ధ నిబద్ధ గహ్వరమతిం
యుద్ధే జిత క్షత్రిణాన్
శ్రీమత్తైలపదేవ మంబుధి నిభస్తం
చేరపస్థం క్షణాత్
ప్రత్యాతో రిపుకంఠ బంధన
విధౌ ప్రత్యాత్తరాగాజహౌ॥

ఈతడు గోవిందరాజును కూడా జయించినట్టు మరొక శ్లోకమున్నది. మంత్రికూట పట్టణాధిపతియైన గుండరాజుపై దండెత్తి పోయి అతనితో యుద్ధముచేసి జయించినట్టు, తరువాత తనపైకి దండెత్తి వచ్చిన జగద్దేవుని పాఱద్రోలినట్లు కూడ కథలు కలవు. ఈతనికి ముప్పుమాంబ యను భార్య వున్నది.

అనుమకొండ శాసనమున దేవీ ముప్పమ నామధేయ సహితా యస్యాగణస్తారకాః
కీర్తిర్భాస్వరద చంద్రకేవ విలసత్కాంతేస్తు నైవోపమా
కౌసల్యేవత జానకీవత సతీకుంతీవ పద్మావతా సా
పాలోమీవత చండికేవత తథాతస్యా భవద్భామినీ"

ఈమెకు రుద్రదేవుడు, మహాదేవుడు మొదలుగా అయిదుగురు పుత్రులు. ఇందులో జ్యేష్ఠ పుత్రుడు రుద్రదేవుని చేతులలో ప్రోలరాజు భ్రమ ప్రమాద వశమున మరణించెనని ఒక కథ వున్నది. కొంకరాజును లంబించి తరువాత వీరశైవ మతస్థులను జయించుటకు వెలనాడు దాడి వెడిరినపుడు అక్కడ జరిగిన యుద్ధంలో ప్రోలరాజు మరణించెనని ఒక కథ వున్నది. ఈ రెండు కథలను మేళవింపజేసి, ప్రోలరాజు తొలుత జైనమతావలంబి అయినను తరువాత జైనమతమును త్రోసి పుచ్చి వీరశైవ మతస్థులను కూడ ఈతడు ప్రోత్సహించినట్టు చరిత్ర చెబుతున్నది. కాని ఈ నవలలో కాకతి ప్రోలరాజు రామేశ్వర దీక్షితులవారి ఆదేశమున బ్రాహ్మణ మతమునే అభిమానించి, స్వయంభూదేవాలయమును నిర్మించి స్పర్శవేది అయిన ఆ స్వర్ణ లింగం ప్రభావంచేత వీరశైవులను, వారి ఆదేశకులయిన మాహేశ్వరులను ఆదరించినట్టు తెలిపివున్నారు. ప్రోలరాజు జీవిత మంత్రి 'దేవన', ఆతని భార్య 'మైలాంబ' జైనమతస్థులే మైలాంబకు ఇచ్చిన 'కడలాలయ'లో నున్న జైన విగ్రహమునకు బదులు ప్రోలరాజు పద్మశ్రీ విగ్రహమును ప్రతిష్ఠించుటకు సూత్రధారులు కావలసినట్లు కథ నడిపినట్లు తెలియుచున్నది.

ఈ నవలకు రచయిత శ్రీ నరేంద్రనాథ సాహిత్య మండలి చేయుచున్న సారస్వత సేవగూర్చి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు గావించిన ప్రశంసాపూర్వక పరిచయమొకటి మున్నుడిగా వున్నది.

కాకతీయ ప్రోలరాజు వీరపరాక్రమముల వర్ణించు ఈ చిన్ననవల చరిత్రాభిమానులైన పాఠకు లందరును చదువవలసిన గ్రంథము.

[మిగతా 4 వ కాలంలో]

రాశిచక్రం

			కుజ
గురు	రాశిచక్రం		రవి రాహు
శని కేతు			బుధ
			శుక్ర

12-8-62 మొదలు 18-8-62 వరకు

మేషం: (అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా)

ఈ వారం మీమనసుకు విశ్రాంతి ఏర్పడుతుంది. మీ జీవిత మార్గంలో ప్రోత్సాహకరమయిన మార్పు వస్తుంది. వృత్తి, ఉద్యోగాల విషయంలో ఉంటూవచ్చిన నిలకడలేని ఆలోచనలు, మాయోయి, మీకు సాధ్యమయిన సరి అయిన దారి కనబడుతుంది. ఇతరుల పైననే ఆధారపడి, వ్యవహరించవలసిన పరిస్థితి పోతుంది. స్వశక్తితో ప్రయత్నించి, పనులు సాధించుకొన గలుగుతారు. ఆరోగ్యం గతవారంకన్నా, యీ వారం ఎక్కువ శృద్ధికరంగా ఉంటుంది. ఇతరుల వద్దనుంచి రావలసి ఉన్న డబ్బు రాబట్టుకొనడంలో ఆటంకాలు తలఎత్తుతవి, అందువల్ల మీరు కొంత సహనంతో నేర్పుగా మెలగాలి. స్థిరాస్తిమీద యంత్రాశాలల మీద విశేషంగా డబ్బు ఖర్చు పెడతారు. 15, 16 17 తేదీలలో పవిత్ర ప్రసంగాలు, సాటివారి పట్ల గౌరవ, మర్యాదలు, అతిథి సత్కారాలు.

వృషభం: (కృత్తిక 2,3, 4 పా: రోహిణి, మృగశి 1,2 పా)

చాలా విజయవంతమయిన కాలం, ఒకప్పుడు ఎంతో ప్రయత్నిస్తేనే గాని, సాధ్యం గానట్లుగా కనబడిన వృత్తి, వ్యాపార ప్రయత్నాలు, ఇప్పుడు క్రమలేకుండా, అనుకూలం అవుతవి. ఈ వారం అంతా, శ్రమ ఎరుగకుండా ప్రయాణాలుచేస్తూ, ప్రయత్నాలుచేస్తూ పనులు నేరవేర్చుకుంటారు. భోజనం మొదలయిన సౌకర్యాల కోసం, ఈ వారం డబ్బు విశేషంగా ఖర్చు అవుతుంది. ఈ వారం మీ రాబడి కూడా, ప్రోత్సాహకరంగా ఉంటుంది. విలువగల వస్తువులు ఇష్టవినోద పరికరాలు మొదలయిన వాటిమీద డబ్బు ఖర్చు పెడతారు. పిల్లల శుభకార్యాల సంబంధంలో, మీ పనిస్సుకు తృప్తి కలిగే పరిణామాలు మీ ప్రయత్నం లేకుండానే వస్తవి. అధికారుల వల్ల, లౌకిక కార్యకలాపాలలో తగినంత సహాయం లభిస్తుంది ఆరోగ్యం విషయమై హుషారుగా ఉండండి 16,17,18 తేదీలలో శుభ కార్యాలకై ప్రయాణాలు. ధనదాయం, ఆరోగ్యం.

మిథునం (మృగ 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1,2, 3 పా.)

ఈ వారం, ఇతరుల వద్దనుంచి రావలసిన డబ్బును వివాదాలతో వ్యవహారాలతో రాబట్టుకొంటారు. మీ పిల్ల నేరాలు లేకపోయినా, పిండలు వస్తవి. కుటుంబంలో ఖర్చులు పెరుగుతవి. ఈ ఖర్చులలో దుబారాగా కనబడే ఖర్చులు ఎక్కువగా ఉంటవి మస్తిష్కరాగ పనులు కొనడం జరుగుతుంది న్యాయ, ధర్మాలకోసం పట్టుదల ఎక్కువగా ఉంటుంది. ఈ సంబంధంలో ఎదుటివారి మనస్సు మెచ్చుకొంటుంది. నొచ్చుకొంటుంది మీరు లక్ష్యం చెయ్యరు వారం రెండవ భాగంలో కోర్టు వ్యవహారాల విషయంలో కొత్త సమస్యలు ఏర్పడతవి. చూపులో వున్న ఆస్తుల విషయంలో ఆశాంతిని కలిగించే వార్తలు తెలుస్తవి. మీరు ఈ వారం కష్ట, సుఖాల సందర్భాలలో, ఆవేశ నిరాస్తికి సంబంధించిన వివాదాలు ఎటూ దైవ, గురు దర్శనం లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో, పని ఒత్తిడి ఎక్కువ కావడంతోపాటు రాబడికూడా పెరుగుతుంది. ఈ సంబంధంలో మీ విషయంలో సాటివారిలో కొందరు అసూయపడతారు. 14, 15 తేదీలలో త్రిప్పట. భోజనాది అనుకూలత; 17, 18 తేదీలలో వివాహాలు. పిల్లలవల్ల అశాంతి.

మకరం: (ఉత్తరాషాఢ 2 3, 4, పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2. పా)

లౌకిక కార్యకలాపాలలో, ఉద్యోగ, వ్యాపారాలలో తృప్తికరమయిన మార్పులు కనబడతవి. వ్యవహార ఉపద్రవాలు వచ్చి పడతవనే భయానికి అవకాశం కలిగించుతూ వచ్చిన చిక్కు పరిస్థితులు తొలగిపోతవి. ఇకమీద ఏ విధమయిన ఉపద్రవం రాదనే ధైర్యం ఏర్పడుతుంది. స్థిరాస్తి, విలువయిన వస్తువులు కుటుంబానికి అమరుతవి. డబ్బు పరిస్థితి గడచిన నాలుగైదు వారాలలో కన్నా ఈ వారం బాగా తృప్తికరంగా ఉంటుంది. కుటుంబంలో పుణ్య సంఘటనలు జరుగుతవి. శ్రీ దుర్గా సప్తశత పారాయణం జరుపుకొనేట్లయితే అనేక ప్రయత్నాలలో అనుకూలత బాగుంటుంది. వారం చివర రోజులలో దగ్గర ఆప్తుల ఆరోగ్యం కొంచెం చికాకు పెడుతుంది. బంధువర్గంలోని ఒకరితో వివాదాలు తలయెత్తుతవి. 15, 16, 17 తేదీలలో వ్యవహారాను కూలత. విలువగల నగలు మొదలయినవి కొనడం. శ్రీమతితో అర్థులతో ప్రయాణాలు చెయ్యడం.

కుంభం: (దనిష్ఠ 3, 4 పా; శతభిషం) పూర్వాభాద్ర, 1,2, 3 పా.;

దాదాపు ఒక సంవత్సరంనుంచి తికమక పెడుతూవున్న వ్యవహార సమస్యలు ఇప్పుడు తీర్మానానికివస్తవి. ఈ సంబంధంలో మీకో అనుకూలమయిన పరిణామాలు వస్తవి డబ్బు చిక్కులు తగ్గుతవి మీ మీది అసూయా ద్వేషాలతో ఇబ్బందులు కలిగిస్తూ వస్తున్నవారు క్రమంగా సమదుస్తంత్రాల నుంచి తప్పుకొంటారు భూములు, యంత్రాలు, పాడి పశువులు - వీటి మీద ఖర్చుపెట్టే డబ్బుకు తగిన మంచి ఫలితం కనబడుతుంది. దగ్గర సంబంధంగల స్త్రీల అనారోగ్యం, దన నష్ట మొదలయిన ఉపద్రవాలు కొంతవరకు చికాకు పెడతవి. ఈ సందర్భంలో ప్రయాణాలు చెయ్యవలసిన అవసరం వస్తుంది. వృత్తి, వ్యాపారాల ప్రయత్నాలలో శక్తిసామర్థ్యాలను, అవకాశాలను ఆలోచించుకోకుండా పెద్ద ఆలోచనలు చెయ్యడం అవి సరిగా ఫలించకపోగా చీకాకు పడడం - ఈ పరిస్థితులు కల్పించుకోవద్దు. వారం మధ్యకాలంలో ఆనారోగ్యం చేస్తుంది. 12, 13 తేదీలలో ధనదాయం, ప్రయాణాలు పుణ్య కార్యాలు.

మీనం: (పూర్వాభాద్ర. 4 పా: ఉ, భాద్ర, రేవతి.)

గోచారమీది పిల్లి వాటంగా ఉంటూ వున్న వ్యవహారాలు ఈ వారం నిష్కర్షగా ఒక రూపానికి తేలుతవి. ఈ పరిణామం కొంతవరకు ఆశాంతికరంగానే కనబడుతుంది. దీనిమూలంగా త్రిప్పట ప్రయాణాలు. దూరాన ఖర్చులు బాగా ఎక్కువ అవుతవి. కుటుంబంలో శాంతి తక్కువ. అనుకొనని చిక్కులు వస్తవి విలువగల వస్తువులు పోవడ వల్ల వేసగా వుంటుంది. స్థిమితం లేకుండా తిరగవలసి వస్తుంది. అధికారులతో జరిగే వుత్తర ప్రత్యుత్తరాల సందర్భంలో మీరుబాగా హుషారుగాఉండాలి ఏమాత్రం అశ్రద్ధగా మెలగినా దండిగలు భంగపడవలసి వస్తుంది. ఉద్యోగ, వ్యాపారాలు లోగడన్నా మెరుగుగా ఉండే సూచనలు కనబడుతవి యంత్రాలల మీద, గనులు మొదలయిన వాటిమీద డబ్బు ఖర్చుపెట్టి, ఈ ప్రయత్నాలతో డబ్బు సంపాదించే అవకాశాలు కనబడుతవి. పిల్లల ఆరోగ్యం కొంత ఉదుటు. విషకీటకాలవల్ల బాధలు కలగుతవి 13, 14, 15, తేదీలలో వివాహాలు, డబ్బు రాబడి; పెద్దఖర్చులు; నిలకడలేని ఆలోచనలు.

పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147-11 డి, బాలాజీ నగర్, మద్రాసు-14.

బాలజ్యోతి

సహవాస దోషం

గోపీకి పదమూడేళ్ళు. తండ్రికి ఒకడే కొడుకు. గోపీ తండ్రి రామనాథం లక్షాధికారి. గోపీకి అయిదేళ్ళ వయసులోనే తల్లి మరణించింది. రామనాథం అతి గారాబంగా పెంచాడు గోపీని. ఏ సమయాన, ఏది కావాలన్నా రామనాథం యిచ్చేవాడు గోపీకి. కాని గోపీకి బళ్లోను, పరిసరాల్లోను అనేక మంది చెడు స్నేహితులు తయారయ్యారు. గోపీకి చదువు వెనుకబడింది. చెడుతిరుగుళ్ళధికమయ్యాయి. తండ్రికి తెలియకుండా యింట్లో డబ్బులు సంగ్రహించి విచ్చలవిడిగా ఖర్చుపెట్టేవాడు మిత్రులకు.

గోపీ యిలా చెడిపోతుండడం చూచి రామనాథం యెంతో విచారించాడు. పిల్లవాణ్ణి మంచిమార్గాన పెట్టాలంటే ఏది చక్కని మార్గమా? అని ఆలోచించాడు. కుర్రవాణ్ణి దండించి ప్రయోజనం లేదని నిశ్చయించుకున్నాడు. చెడు సహవాసాలు గోపీని ఎలా పాడుచేస్తున్నాయో ముందు ముందు యింకా యెంత పాడుచేస్తాయో ప్రత్యక్షంగా రుజువు చేయాలనుకున్నాడు రామనాథం.

ఒకరోజున తియ్యని ఇంగినిపల్లి మామిడి పళ్లు కొన్ని రామనాథం యింటికితెచ్చాడు. గోపీ యింటికిరాగానే ఆ పళ్ళను చూచి యెక్కడలేని సంతోషంతో గంతులేస్తూ వాటిని తనకిమ్మని నాన్నపడిగాడు. కాని రామనాథం యివ్వకుండా గోపీతో యిలా అన్నాడు:

"నాయనా యివన్నీ రేపు సీకే యిస్తాను. రేపు తిందువుగాని" అని చెప్పి ఆ పళ్ళను ఒక కుండలోపెట్టి వాటిమధ్య ఒక కుళ్ళిన పండునుకూడా వుంచి మూతపెట్టాడు. గోపీ మనసంతా వాటిమీదే ఉంది.

రెండవ రోజున రామనాథం గోపీని మామిడితోపుల కుండదగ్గరికి తీసుకొనివెళ్లి వాటిని బయటికితీసి ఎన్ని తినగలవో తినమన్నాడు గోపీతో. కాని ఏంలాభం? అన్ని పళ్లూ కుళ్లిపోయినవి. గోపీకి ఏడుపు, కోపం రెండూ ఒకేసారి వచ్చాయి. "ఏమిటి నాన్నా! అన్నీ కుళ్లి పోయాయ్. ఒకటీ మంచిది లేదు తినడానికి." అన్నాడు గోపీ.

వెంటనే రామనాథం యిలా అన్నాడు. "గోపీ! పళ్లన్నీ ఎందుకు కుళ్లిపోయినవో తెలుసునా?" అని అడిగాడు.

"నాకేం తెలుస్తుంది" అన్నాడు గోపీ.

రామనాథం యిలా చెప్పాడు "గోపీ! నిన్న మంచి మామిడి పళ్ళతోపాటు ఒక కుళ్ళిన పండును కూడా కలిపి యీ కుండలో పెట్టాను. ఆ ఒక్క కుళ్ళిన పండువల్ల యివన్నీ కూడ కుళ్ళిపోయాయి. చూడు" అన్నాడు రామనాథం. గోపీకి ఆశ్చర్యం కలిగింది

"నాన్నా! ఒక్క కుళ్ళిన పండువల్ల యివన్నీ ఎలా కుళ్ళిపోయాయి" అన్నాడు.

"అవును గోపీ! ఒక్క కుళ్ళిన పండు చాలు ఎన్ని మంచి పళ్ళనయినా పాడు చేయడానికి. ఒక్క కుళ్ళిన కాయకే ఇన్ని మంచి కాయలను పాడుచేసే శక్తివుంటే, మరిన్ని కుళ్ళిన కాయలకు ఎంతశక్తి వుంటుందో ఆలోచించు. అదే విధంగా ఒక్క చెడు సహవాసం చాలునాయనా. మనిషిని పాడుచేయడానికి. అటువంటప్పుడు పదుగురు చెడు స్నేహితులుంటే ఒక మంచివాణ్ణి ఎంత మెక్కువగా పాడుచేస్తారో ఆలోచించు. కుళ్ళిన మామిడిపండు మంచివాటి నెలా పాడుచేసిందో చెడు సహవాసం కూడా అలాగే పాడుచేస్తుంది నాయనా". అన్నాడు రామనాథం.

ఆ రోజునుంచి పాతస్నేహితుల సహవాసం పూర్తిగా మానేశాడు గోపీ.

—ఇ. వెంకటేశ్వరరావు.

★ వేణు, శీను ★

క్రమరు శీను, వేణు అనెడి
యిరువురు బాలురు బడిలో.
ఆ యిద్దరు తరగతిలో
అందరి కన్నా మిన్నలు.

త్వరితంగా వేణుకు పా
ఠం కంఠస్థ మ్మగును:
శీను మిగుల కష్టించెడి
శీలము గల యట్టివాడు.

మితిమీరిన గర్వంతో
మిడిసి పడుచునుండు వేణు:
వినయమ్మే రూపుదాల్చి
నట్లు శీను వర్తించును.

తెలివిలేని వారలనుచు
తరచుగ తతిమాబాలుర,
శీనునుకూడా, వేణు
గేలిచేసి యీసడించు.

వంతులుగా రిది యంతయు
పరికించిరి, యోచించిరి.
మితిమీరిన వేణు గర్వ
మణచాలని తలపోసిరి.

ఎంత వేగముగ పాఠం
కంఠస్థముగా వచ్చునో,
వేణుకంత త్వరితంగా
వీడిపోవు మనసు నుంచి.

కాని శీను కాలస్యంగా
పాఠం కంఠస్థమగును:
వచ్చిన పాఠం వెంటనె
వదలిపోదు మనసు నుంచి.

వంతులుగారికి బాగా
పరిచయమే యీ సంగతి:
అందుచేత పెట్టదలచె
ఆ యిద్దరి కొక పరీక్ష.

"ముప్పది పంక్తుల పాఠం
తప్పొక్కటి లేకుండా
అప్పగించు తెలివిగల్గు
నతని కిత్తు బహుమ"తనిరి.

పాఠం వచ్చిన వెంటనె
పొత్తం మూసెను వేణు;
వచ్చిన తదువాత కూడ
మరల మరల చదివె శీను.

వేణూ, శీనూ నియమిత
వేళను వంతులుగారికి
ముప్పది పంక్తుల పాఠం
అప్పగింత నిలుచుదురిరి.

గబ గబ వేణూ పాఠం
క్లాసంతా వినునట్లుగ
అప్పజెప్ప సాగినాడు,
అటుల కొన్ని పంక్తులయ్యె.

ఆగిపోయె నొక్కచోట,
సాగుట లేదాయె ఝంక,
ఎంత గింజుకొన్నగాని
ఏమీ గుర్తందలేదు.

"శీనూ! యిక నీవు అప్ప
జెప్పు"మనిరి వంతులుగా
రింక కొంతసేపు జూచి
యిక లాభం లేదనుకొని.

మైదానంలో పారె
నదిలాగా నెమ్మదిగా
అప్పగింత సాగె శీను
ముప్పది పంక్తుల పాఠం.

ఒక్క తప్పుకూడా ఏ
ఒక్కచోట పడకుండా
పాఠమంత అప్పగించె
వంతులుగారికి శీను.

బహుమతి శీనుకు యిస్తూ
వంతులుగా రన్నారు,
"వినయం రాణింపుచెప్పు.
వీగిపోవు గర్వి ఎపుడు."

శ్రీ రాచాబత్తుల వీరరాఘవయ్య.

గుజరాత్‌లోని పీపర్ల గ్రామం పంచాయతీవాడు "స్కూలు పిల్లలకు పాలు" అనే పథకాన్ని ఇటీవల ప్రారంభించారు. ఆ పథకం కింద సరఫరా చేయబడుతున్న పాలను త్రాగుతున్న విద్యార్థులను పై ఫొటోలో చూడవచ్చు. ఆ గ్రామం పంచాయతీ సభ్యు లందరూ మహిళలే కావడం గమనార్హమైన విశేషం

★★ పుస్తక ప్రపంచం

కారదా వ్యాసమాల

[రచయితలు: వాసా కృష్ణమూర్తి; వాసా సుబ్రహ్మణ్యశాస్త్రి. ప్రకాశకులు. శ్రీనివాస్ పబ్లిషింగ్ హౌస్, రాజమండ్రి. వెల: రు 1-50]

ఇది ఆరు విమర్శక వ్యాసాల సంపుటి. మొదటిది "దశరామం." శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి కృత సమీక్ష. ప్రతి ఘట్టములోని కవితా విశేషాలు వివరింత బడ్డాయి. రెండవ వ్యాసంలో కవునకు ప్రవరునకుగల సామ్యము స్పష్టీంచబడింది. మూడవది "సానుభూతి" పై వ్యాసం. నాల్గవ వ్యాసం ప్రబంధ వాఙ్మయంపై-ముఖ్యంగా సూరనార్యుని కళాపూర్ణోదయ కావ్య విశిష్టతపై. తరువాతి వ్యాసం సాహిత్యంలో ఔచిత్యావశ్యకతను గురించి. ప్రాచ్య. పాశ్చాత్య విమర్శకుల భావాలు పేర్కొంటూ ఔచిత్య నిరూపణకు కావ్యాల నుంచి ఉదాహరణ లీయబడ్డాయి. ఆరవ వ్యాసం, శ్రీరాముడు - గాంధి మహాత్ముడు, ఇందులో శ్రీరాము డాదర్శ పురుషుడుగా, గాంధి తన జీవితాన్ని మలచుకొన్నట్టు వివరించబడింది. ఎంతవరకో, ఆలోచింపవలసిన విషయం.

తెలుగులో కావ్య విమర్శ గ్రంథాలు తక్కువ.అందును సక్రమమైన,సమగ్రమైన పద్ధతులపై విమర్శ చేసేవి మరింత తక్కువ. రచయిత శ్రీ కొరతను గుర్తించి ఈ వ్యాస సంపుటిని ప్రకటించాడు. సాహితీవరుల కుపయోగకరము. రచన ఉదాత్తమైన గ్రాంథిక భాషలో సాగింది.

కావ్యానుశీలనము

[రచయితలు: ఎం. కులశేఖరరావు, పి. యశోదారెడ్డి. ప్రచురణకర్తలు: వేంకట రమణ పబ్లికేషన్సు, సుల్తాన్ బజార్ హైదరాబాద్, వెల: రు 4-00.]

ఇందులో ఏడు శీర్షికలు గల విమర్శనాత్మక వ్యాసాలున్నాయి. పూర్వ కావ్యాలలో అయా సందర్భమున కావ్యేతి వృత్తము, రచనా రీతి, కథా సంవిధానము మున్నగువాటికి సంబంధించిన వివిధ విశేషాలు రమణీయంగ కన్పించు. వి) రచయిత లిందు స[illegible] ఈ రచయిత [illegible] నామాతి [illegible] తీర్చుటకు [illegible] నొక్కి [illegible] తున్నారు. ఇందలి [illegible] పార్శ్వ [illegible] విజయ విలాసము - కథా సంవిధానం, ఉత్తర హరివంశము నందలి సామెతలు - జాతీయములు: పాండురంగ మాహాత్మ్యము. యయాతి చరిత్రము, ముగ్గురు ఆంధ్ర కవయిత్రులు. రచయిత వీ వ్యాసాలలో తమకు స్ఫురించిన కవితా చమత్కృతులను: కథా సంవిధానంలోని సొగసులను సరళ గ్రాంథిక భాషలో చక్కగా వెల్లడించారు.

నిజమే, తెలుగులో సమగ్ర విమర్శతో కూడిన గ్రంథాలు తక్కువే.

కథను చెప్పుకొనిపోవడం, పద్యాలలోని పలుకుబడుల సొగసు నక్కడక్కడ వివరించడం, రసవంతమైన పట్టులను సక్రమత్తుగా వ్యాఖ్యానించడమే కాక, కావ్యం సమగ్ర రచనా సౌందర్యం, భావనా విశిష్టత, శిల్ప ప్రత్యేకత, కాలమునుబట్టి సాహిత్య పురోగమనంలో ఆ కావ్యానికి స్థానం మున్నగు విశేషాలన్నీ చర్చించే విమర్శనా రీతులు పెరిగిన కొలది విమర్శనాత్మక సాహిత్యం పెంపొందుతున్నదని ఇంకను ఎక్కువ సంతృప్తి పడవచ్చు.

పూదోట

[రచయిత: కొల్లా శ్రీకృష్ణారావు. ప్రచురణకు: సాహితీ ప్రెస్, ఆరండల్ పేట, గుంటూరు - 2. వెల: రు 1-00]

ఇది తొమ్మిది ఖండ కావ్యాల సంపుటి. ఈ తొమ్మిదింటిలో నాలుగు ఇతర కవులపైన వ్రాసిన అభినందనములు. మూడు సాంఘికంగా జరుగుతున్న - అన్యాయమని కవి భావించే-విషయాలపై చేసిన ఉద్బోధ. మరి రెంటిలో ఒకటి - కాలికి బొంగరము తగులుగా వైక్యకాంత బాలచంద్రుని చేసిన మందలింపు, మరొకటి వాలిని చాటుగ కపిసందులకు తార రామునిపై చూపిన విరసనం. ఈ రచన లన్నింటిలో పద్య రచన నడకలోను, పలుకుబడి లగువు బిగువులలోను ఆరితేరినట్టున్నది. మచ్చున కొక పద్యం:

"చేసిన సేవకి తెలుగు సీమ నివాళుల
నిచ్చి మెచ్చె! నీ
వ్రాసిన కావ్యమెల్ల రసవత్కవితామృత
హేమ పాత్రమై
భాసిలె! నీ ప్రబోధపాకమునందిడి
యజ్ఞతాహతికిన్
గానిలు తెల్గు బిడ్డకు వికాస మొసంగె
నహో! మహాకవీ!"

నుడికారపు సొంపుగలిగి, వటుత్వంతో భాసించే శైలిని సంతరించుకొన్న ఈ రచయిత, భావనకు వెసులుబాటిచ్చు మంచి మంచి కవితా వస్తువులు చేపట్టి రసవంతమైన రచనల చేసి వాఙ్మయమునకు ప్రశంసార్హ సేవ నిరోధికంగా చేయుదురని ఆశింతము.

సరోజిని

[రచయిత: మందలపర్తి ఉపేంద్రశర్మ. ప్రచురణకు: గ్రంథకర్త, మాధవమందిరము; శ్రీకృష్ణనగర్, గుంటూరు.

ఇది దేశ సేవాపరాయణయై, విఖ్యాత కవయిత్రియై భారత నారీమణి అయిన సరోజిని [illegible] జీవిత చరిత్రం, సరళమైన [illegible] భాష [illegible] బాల [illegible] యోగించదగుకుంది.

—రే. రా.

నిరుద్యోగ సమస్య పరిష్కారం

ప్రయివేట్ సభ్యుని తీర్మానానికి రాజ్యసభ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 10 —అనేక లక్షలుగా వున్న నిరుద్యోగులకు తగినంత తక్కువ వ్యవధిలో లాభదాయకమైన వసతులను కల్పించడానికి వీలుగా మూడవ ప్రణాళికను సవరించి, విస్తృతపరచాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రయివేటు సభ్యుడు ఒకరు ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజ్యసభ నేడు తిరస్కరించింది.

తీర్మానాన్ని ప్రతిపాదించిన ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ మాట్లాడుతూ, రెండవ ప్రణాళిక చివరినాటికి వున్న 90 లక్షల నిరుద్యోగుల సంఖ్య మూడవ ప్రణాళిక ముగిసే నాటికి మరింత పెరగవచ్చునని అన్నారు.

ఈ పరిస్థితిని పరిష్కరించడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్కరు నిరుద్యోగులుగా వుండరని ప్రభుత్వం ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బ్యాంకులు, రోడ్డు రవాణా, భారీ పరిశ్రమల జాతీయకరణ మున్నగు అనేక చర్యలను శ్రీ ఖండేకర్ సూచించారు.

కార్మిక, ఉద్యోగశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, నిరుద్యోగ సమస్య ఆందోళన కరంగాలేదని అన్నారు.

పరిస్థితి వుండవలసినంత సంతృప్తిగా లేకపోయినా, రూపొందించిన సమగ్ర పథకాల వల్ల దీర్ఘకాలంలో నిరుద్యోగ పరిస్థితి తగ్గిపోగలదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీలో విద్యుచ్ఛక్తి కొరత

వాయిదా తీర్మానాలకు స్పీకర్ అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10 — న్యూఢిల్లీలో విద్యుచ్ఛక్తి కొరతపై మొన్న సీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హుమాయున్ కబీర్ [illegible] సభలో [illegible] సభ్యులు [illegible] అనేక వాయిదా తీర్మానాలను స్పీకర్ శ్రీ బాలకృష్ణన్ అనుమతి ఇవ్వలేదు.

ఢిల్లీ విద్యుత్ సరఫరాపై [illegible] ప్రజలకున్న అభిప్రాయాన్ని అమలుజరపవలసి వుంటుందని ప్రయివేటు సభ్యులపై చర్చించాలని కోరుతూ శ్రీ ప్రాంక్ అంథోని ప్రతిపాదించిన తీర్మానం ఒకటి వీటిలో వుంది.

రాజధానిలో ఏర్పడ్డ విద్యుచ్ఛక్తికొరతకు కొంతవరకు బాధ్యతను కేంద్రం స్వీకరించి నప్పటికి, ఈ విషయంపై నిన్న సభ చర్చ జరిపినందున, నిబంధనల ప్రకారం ఒకే సమావేశంలో అదే విషయంపై సభ చర్చ జరపజాలదని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 11— న్యూఢిల్లీలోని విద్యుచ్ఛక్తి కొరతను గురించి రాజ్యసభ ఈ నెల 13 వ తేదీన చర్చిస్తుంది.

ఈ సమస్యను గురించి చర్చించాలని డాక్టర్ సుబ్బారావు (కమ్యూనిస్టు), శ్రీగురుపాదస్వామి గారలు ఒక తీర్మానం ప్రతిపాదించారు.

మెదక్ జిల్లా కలెక్టర్‌కు వీడ్కోలు

మెదక్, ఆగస్టు11-మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ టి. యన్. కిపూర్, పబ్లిక్ సర్వీసు కమిషన్ డిప్యూటీ కార్యదర్శిగా బదిలీ అయిన సందర్భంలో ఇక్కడ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇటీవల బ్రహ్మాండమైన వీడ్కోలు సభ జరిగింది.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. జగన్నారెడ్డి (ఎం. ఎల్. ఎ) ఈ సభకు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ సభ్యులు, ఇతర అధికారులు ఈసభకు హాజరైనారు. కలెక్టరు శ్రీ కిపూర్ జిల్లాకుచేసిన ఉత్తమసేవను ప్రశంసిస్తూ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ గురవారెడ్డి (ఎం. ఎల్. సి.) శ్రీ బాగారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

జాతీయం పుస్తక సంస్థ పునర్వ్యవస్థీకరణ

త్వరలోనే జరగగలదట

న్యూఢిల్లీ, ఆగస్టు 11 — జాతీయ పుస్తక సంస్థను త్వరలోనే పునర్నిర్మిస్తారని నే దిక్కడ తెలియవచ్చింది.

కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ తన అంచనాల సంఘం సిఫారసుల ననుసరించి నియమించిన తారాచంద్ కమిటి సమర్పించిన నివేదికను పురస్కరించుకొని ఈ నిర్ణయం జరిగినదని తెలుస్తున్నది.

పుస్తకసంస్థ పునర్నిర్మాణానికి విద్యాశాఖ రూపొందిన ప్రతిపాదనలను గత నెలలో జరిగిన సమావేశంలో సంస్థ ఆమోదించింది. ఈ ప్రతిపాదనలకు వచ్చే నెలలో జరిగే సమావేశంలో తుది రూపు మిస్తారు.

కొత్త అధ్యక్షుడు డాక్టర్ బి. వి. కేస్కర్ అధ్వర్యాన పుస్తకసంస్థ పంచవర్ష ప్రచురణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలుస్తున్నది.

లోకసభ స్వతంత్ర పార్టీలో ఇద్దరు స్వతంత్రుల చేరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11— లోకసభలో ఇద్దరు స్వతంత్ర సభ్యులు శ్రీ ఏస్నాల్ సింగ్, శ్రీ లక్ష్మి భవానీలు నేడు స్వతంత్ర పార్టీ గ్రూపులో చేరిపోయి పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

శ్రీ ఏస్నాల్‌సింగ్ ఉత్తర ప్రదేశ్‌లోని బైరానాకుంచి, శ్రీ భవానీ మధ్యప్రదేశ్‌లోని బస్తర్‌నుంచి లోకసభకు ఎన్నికైనారు.

లోకసభలో స్వతంత్ర పార్టీ గ్రూప్ సభ్యుల సంఖ్య 27 వరకు పెరిగింది.

స్టాంపుల సేకరణ



నేను 8,500 విదేశీ స్టాంపులు సేకరించాను. స్వదేశానివి 1500 మాత్రమే. తులసీదాసు, రెడ్‌పోర్టు, సూరదాసు, విక్టరీ టవరు, కబీరు, యూస్సీ. 15-8-1947. బోధిసత్వ స్టాంపులు అవసరం. పంపిన వారికి 40 స్టాంపులు పంపగలను. చక్కని ఫొటోలకు, రాజేంద్రప్రసాద్ పస్టుడే కవరును పంపిన వారికి 40 స్టాంపులను పంపగలను.

యం. అప్పారావు,
బి. ఎస్. సి. (ఫైనల్)
మినెస్. ఎ. వి. యన్. కళాశాల,
మహారాణీ పేట, విశాఖపట్నం-2.

నాకు "ఆంధ్రజ్యోతి"లో స్టాంపుల సేకరణ చూడినప్పటి నుంచి స్టాంపులు ప్రోగు చేయవలెనని ఉత్సాహముగా నున్నది. ఎవరి వద్దనైనా ఎక్కువగా స్టాంపులువున్నవక్షంలో పంపగోర్తాను. నాదగ్గర ప్రస్తుతము ఏ స్టాంపులు లేవు. పస్టు డే కవర్లు అసలు లేవు. కావున ఎవరైనా స్టాంపులు, పస్టుడే కవర్లు పంపమని నా ప్రార్థన.

పోడూరి సూర్యనారాయణ,
పోడూరు, (వయా) మారుపేరు,
నర్సాపురం (తాలూకా)

నేను స్టాంపులు కోరిన వెంటనే శ్రీ రావి పూడి యోగేశ్వరస్వామిగారు కొన్ని స్టాంపులు పంపారు. వారికి నా హృదయపూర్వక అభివందనములు

కె. పి. ఎ. టి. సుబ్బారావు
ఉపాధ్యాయుడు, రామచంద్రపురం,
తూ. గో. జిల్లా.

నేను క్రొత్తగా స్టాంపులు సేకరిస్తున్నాను. ఎవరైన సోదర సోదరీమణులు స్టాంపులు పంపి ప్రోత్సహిస్తారని తలుస్తాను. నేను అడిగిన వెంటనే ఎస్. గిరిధర్‌లాల్ గారు 24 స్టాంపులు పంపారు. వారికి నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

పి. వి. జి. వి. కృష్ణారావు,
న్యూ శివకేశవ విలాస్,
ట్రంకురోడ్, ఒంగోలు.

నేనుకూడ స్టాంపుల సేకరణ చేయదలచాను. నావద్ద 300 స్వదేశీ, విదేశీస్టాంపులు కలవు. నాకు స్టాంపులు పంపిన సోదర, సోదరీమణులకు కోరినయెడల నా వద్దనున్న స్టాంపులు పంపగలను.

కుమారి జి. సునీత,
కేరాఫ్ శ్రీ పి. బుజ్జీగారు,
20/198 ఇంగ్లీషుపాలెము,
మచిలీపట్నం.

"నావద్ద ప్రస్తుతము కొన్ని విదేశీ స్వదేశీ స్టాంపులు కలవు. నా మిత్రులు ఎవరైనను నేరే ఈ గిరువ ఎడ్రస్‌నకు కొన్ని స్టాంపులను పంపిన, నాదగ్గర ఉన్న స్టాంపులను పంపుదును.

కె. వి. యన్. చలం
కేరాఫ్ కె. పి. టి. రామకృష్ణ,
7/192 కోటగుమ్మం, గోదావరి.

నా వద్ద 1,000 స్వదేశీ స్టాంపులు, 4 000 విదేశీ స్టాంపులు కలవు. విదేశివి బాగా డబ్బులు వున్నాయి. నాకు ఫ్రాన్సు, స్పెయిన్. రష్యా. మొరాకో, గోవా. అమెరికా స్టాంపులు కావలెను. ఒక్కొక్కదానికి 4 స్టాంపులు పంపెదను.

వి. ఎస్ ప్రసాద్,
కేరాఫ్ వీరయ్య, యండూరిలంకి వీధి.
పాడ్కురోడ్, విజయవాడ-1.

నా వద్ద 40,275 విదేశీ స్టాంపులు, పస్టుడే కవర్లు విదేశీవి 475, మన దేశానివి 200, నేకరణ ప్రారంభించినవారికి లెటర్ వ్రాసినచో స్టాంపులు పంపెదను.

రేపూరి జాలయ్య,
ఎన్. ఎస్. యల్ సి.
మునిసిపల్ హైస్కూలు, ఒంగోలు.

ప్రస్తుతం నా దగ్గర భిన్న స్టాంపులు 100, ఇండియా స్టాంపులు పాతవి 50 కలవు. లోటి సోదరి, సోదరులు సీనరీలు పంపించినచో నా వద్దనున్న స్టాంపులు పంపగలను. తిరుగు కవరు పంప నవసరములేదు.

జి. రామలింగారెడ్డి,
కొమ్మర, (వయా) అత్తిలి,
పశ్చిమ గోదావరి జిల్లా.

"ఆంధ్రజ్యోతి"లోని స్టాంపుల సేకరణ చూచినప్పటినుంచి నాకు కూడ స్టాంపులు సేకరించ వలెనని కోరిక కలుగుతున్నది. నా దగ్గర 25 స్వదేశీ స్టాంపులు 5 విదేశీ స్టాంపులు కలవు. సోదరి, సోదరులు కొన్ని స్టాంపులు పంపవలయునని కోరుతున్నాను.

కుమారి ఎమ్. రాధ,
కేరాఫ్. ఎమ్. వీరన్నగారు.
జలాల్ పేట, బందరు.

స్టాంపులను పంపించవలసిందిగా కోరిన వెంటనే, పునాదిపాడు చౌదరి, విజయనగరం మోహన్‌రావు నాకు స్టాంపులు పంపినారు. వారికి నా ధన్యవాదాలు. వారు కోరిన తిరుపతి దృశ్యాలు నా దగ్గర వున్నవన్నియు పంపించినాను. అకస్మాత్తుగా నా అడ్రసు మారినందువల్ల సోదరీ, సోదరులు నన్ను ఫోటోలు అడుగవద్దని కోరుతున్నాను.

డి. గోపీకృష్ణ,
శ్రీ దుర్గా స్టుడియో,
ఉయ్యూరు, కృష్ణాజిల్లా.

ప్రతి ఆదివారము "ఆంధ్రజ్యోతి" లో ప్రచురించు స్టాంపులు సేకరణ శీర్షిక చూచి నేను కూడా స్టాంపులు సేకరించ నారంభించితిని ఇప్పటికి నావద్ద విదేశీ స్టాంపులు 294, స్వదేశీ స్టాంపులు 360 కలవు. సోదర సోదరీమణు లెవ్వరివద్ద నైనను అధికముగా స్టాంపులున్నచో ఈ క్రింది అడ్రసునకు పంపించి నన్ను ప్రోత్సహించెదరని నమ్ముతున్నాను. డాక్టరు రాజేంద్ర ప్రసాద్ స్టాంపులు అధికముగా నున్నవారు నాకు ఒక స్టాంపును పంపకోరెదను.

వి. కృష్ణమాచార్యులు,
ఎస్. ఎస్. ఎల్. సి.
కేరాఫ్ వి రంగాచార్యులుగారు,
పెంటపాడు - పశ్చిమ గోదావరిజిల్లా.

నాకు కూడా స్టాంపులు సేకరించాలని కుతూహలముగా వున్నవి నావద్ద స్వదేశీ స్టాంపులు 500 ... విదేశీ స్టాంపులు 400 వున్నవి. మార్పిడికి నేను సిద్ధంగా వున్నాను. నా దగ్గర మన దేశనాయకులు ... నెహ్రూ, గాంధీ రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణ, తాగూరు, పొట్టి శ్రీరాములు - మొదలగు నాయకుల ఫొటోలు కార్డుసైజులో వున్నవి. ఇంకా యిండియాలో వున్న ఆనకట్టలు. పెద్దపెద్ద స్టేషన్ల ఫొటోలు చక్కటి దృశ్యాలు రంగులలో వున్నవి. నాకు స్టాంపులు పంపించిన ఎడల వాటిని రకానికి ఒకటి తప్పక పంపించెదను.

కొల్లా కృష్ణారావు,
రామచంద్రరావు పేట,
తాడేపల్లి గూడెం.

"నేను స్టాంపులు 2 నెలలనుంచి సేకరిస్తున్నాను. నాకు సినీతారల ఫొటోలు పంపిన నా వద్దగల విదేశీ స్టాంపులు పంపగలను."

విరమాదనేని అనార్కలి,
ఎస్. ఎస్. ఎల్ సి.,
బిషప్ అజరయ్య గరల్స్ హైస్కూల్,
విజయవాడ - 2.

నా వద్ద ఎటువంటి స్టాంపులును లేవు. స్టాంపులు ప్రోగు చేయవలయునని కుతూహలముగ వున్నది. కావున సోదరు లెవరైనను స్వదేశీ విదేశీ స్టాంపులను పంపిస్తారని ఆశిస్తున్నాను.

నిమ్మగడ్డ చక్రధరరావు
కిన్నాయగూడెం పొంగుటూరు పోస్టు
కొవ్వూరు తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా.

"ఆంధ్రజ్యోతి"లో స్టాంపుల సేకరణ చూచినప్పటినుంచి నాకు కూడా స్టాంపుల సేకరించవలెనని కుతూహలముగా వున్నది. నా వద్ద స్వదేశీ స్టాంపులు 12, విదేశీ స్టాంపులు 14 మాత్రం కలవు. దయచుంచి సోదర, సోదరీమణులు స్టాంపులు పంపుతారని ఆశిస్తున్నాను.

"కుసుమ"
కుసుమభవనం, గాంధీపురము — 1,
రాజమండ్రి.

నాకు కూడ ఈ మధ్యనే స్టాంపులు సేకరించాలనే కోరిక కలిగింది. కనుక సోదర సోదరీమణులెవరైనా నాకు స్వదేశీ, విదేశీ స్టాంపులు పంపిన నేను వారికి నా దగ్గరగల నెహ్రూ, రాజేంద్రబాబుల ఫొటో ఒకటి కాశ్మీర్ వీరి ఒకటి పంపెదను.

జి. మురళీధర,
కేరాఫ్ జి. పూర్ణచంద్రరావు,
తాలూకా ఆఫీస్ దగ్గర, మెయిన్‌రోడ్డు,
తాడేపల్లిగూడెం, (వయా)గోదావరిజిల్లా)

"ఆంధ్రజ్యోతి"లో స్టాంపుల సేకరణ శీర్షిక చూచిన తరువాత నాకుకూడా మిత్రులతో స్నేహము చేయాలని కుతూహలంగా వుంది. నా దగ్గర చక్కటి బొమ్మలు (ప్లాస్టిక్)కన్న చిన్నవి వున్నవి. ఎవరైనా నాకు స్టాంపులు పంపితే నేను బొమ్మలు, మా కొట్టుకువచ్చిన ఫొటోలు, రంగుల బొమ్మలు విదేశాల కవరు, ప్లాస్టిక్ దారముతోచేసిన పువ్వులు, గిప్సు టూర్‌పేస్టు బహుమతి బొమ్మలు పంపెదను నా దగ్గర తెలుగు హిందీ, ఆంగ్లము. హాలీవుడ్ సినీమా తారల ఫొటోలు కూడా వున్నవి. ఎవరయినా స్టాంపులు పంపిన వెంటనే నా సొంత ఖర్చులతో మీకు పంపగలను.

కె. ఆంజనేయులు,
శ్రీ లక్ష్మీ ఫాన్సీ ఎంపోరియం,
తాడేపల్లిగూడెం.

కోరినదే తడవుగా సహృదయముతో స్వదేశీ విదేశీ, స్టాంపులను పంపించిన సోదర సోదరీమణులందరికి నా వందనములు.

"మీలో కలం స్నేహం చేయాలని వున్నది. మీకేమైనా అభ్యంతరమున్నదా?" అని పలువురు సోదర సోదరీమణులు తమ సందేహాన్ని వెలిబుచ్చారు. నిరభ్యంతరంగా నాతో కలం స్నేహం చేయవచ్చు. మరికొందరు "మా వద్దనున్న స్టాంపులను మీకు పంపిస్తాము, మీ రచనలను పంపిస్తారా?" అని ప్రశ్నించారు. స్టాంపులను పంపించిన, పంపిస్తున్న సోదర సోదరీమణులందరికి నా రచనలను వీలైనంత త్వరలో పంపించుటకు ప్రయత్నిస్తాను. నాకు స్టాంపులను పంపదలచినవారు, నాతో కలంస్నేహం చేయదలచినవారు ఇకనుంచి నా క్రొత్త అడ్రసుకు పంపించవలసినదిగా నా మనవి.

తిరువీధుల జగన్మోహనరావు
(శ్రీ సుధ)
పి. యు. సి. నెం 601
ఎ. సి. కాలేజి, గుంటూరు.

సర్వారాయ టెక్స్‌టైల్స్
లిమిటెడ్, కాకినాడ.
షేర్ హోల్డర్స్‌కు నోటీసు

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ షేరు హోల్డర్ల ఆరవ వార్షిక సాధారణ సమావేశం ఈ క్రింది విషయములతో వ్యవహరించుటకై కాకినాడలోని కంపెనీ రిజిస్టర్డు కార్యాలయంలో 1962 సెప్టెంబర్ 6 వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగునని ఇందుమూలముగా ప్రకటింపబడినది.

1. 1962 మార్చి 31 వ తేదీ నాటికి అంతమయిన సంవత్సరానికి డైరక్టర్ల రిపోర్టు, బాలన్స్ షీట్, ప్రాఫిట్ అండ్ లాస్ అక్కౌంట్, మరియు ఆడిటర్ల రిపోర్టు పరిశీలించి ఆమోదించుటకు.
2. డివిడెండ్లు ప్రకటించుటకు.
3. రొటేషన్ పద్ధతిపై వదవీ విరమణ చేస్తూ తిరిగి ఎన్నుకొనుటకై కోరబడుతున్న శ్రీ బి. వెంకటరత్నంగారి స్థానంలో డైరక్టరును ఎన్నుకొనుటకు, మరియు ఈ క్రింది తీర్మానమును పరిశీలించి, తగినదని తోచినచో ఆమోదించుటకు, ఈ విషయమై 1956 సంవత్సరం కంపెనీల చట్టంలోని 190 మరియు 281 సెక్షన్ల ప్రకారం అవసరమైన స్పెషల్ నోటీసు గ్రహించి, కంపెనీచే షేరుహోల్డర్లందరకు ఇందుమూలముగా ఇవ్వడమైనది.

"73 సంవత్సరాల వయస్సు వచ్చి, రొటేషన్ పద్ధతిపై

రామాయణకాలంలో భారతీయ సంస్కృతి - పూర్వజన్మ కర్మ ఫలితాలపై అధిక విశ్వాసం

(గత ఆదివారం తరువాయి)

ఉపనిషత్తుల వుపదేశానికి విరుద్ధంగ వాల్మీకి జీవితాన్ని బంధనం వెలిచ చిత్రించి యుండలేదు. జన్మమరణాల చక్రమల నుంచి ముక్తిని పొందుట జీవిత లక్ష్యంగా ఆయన ఎచటనూ పేర్కొనలేదు. ఆవదలు దానివాడంటూ ఎవరు వుండదనియు (ప్రాణినః కస్యనావదః) నిరంతరము సుఖమివ్వనికి అభినందనియు (దుర్లభం హి సదా సుఖం)' కాని జీవితాన్ని అంటిపెట్టుకొని యుండువానికి తప్పక సుఖము లభించుననియు, అయితే నూర సంవత్సరాలైనను కాలయాపన జరుపవచ్చుననియు- (యతిజీవంత మానందో నరం

హిందీ మూలం :
శ్రీ శాంతికుమార్ నానూరాం వ్యాస్

అనువాదకులు :
శ్రీ బొలశౌరిరెడ్డి

పశ్య శతాదపి) - వాల్మీకి చెబుతున్నాడు. రామాయణంలోని పాత్రలలో కేవలము ధుర్యాగ్రగ్రస్తమైన పాత్రలే జీవితం యెడల నిరాశను వ్యక్తపరుచుట గమనార్హము. లంకలో సీత దుఃఖాతిశయంలో పరతంత్రమైన మానవ జీవితం తుచ్ఛమైనదని, తన యిష్టప్రకారం ప్రాణత్యాగము చేయు నధికారంకూడా లేదని విలపించింది. (దిగస్తులు మానుష్యం దిగస్తు పరవశ్యతా పశ్యక్యం యత్పరిత్యక్త మాత్మదృంచేన తీక్షితం 5-28-20) సీతా వియోగంలో రామునిం నిరాశ చెంది, ఇక ఆమె తనకు లభించదని నమ్మకం కలిగినప్పుడు విహ్వలుడై శోకపడుతాడు. అవిచలమైన సహనం, అపూర్వమైన వుత్సాహం, స్వయంగా దేవతలతోనైన ఢీకొను దుర్దమనీయమైన పౌరుషాన్ని వ్యక్తపరచవలసినచోట అసహాయుడై విలాపాలు ప్రలాపాలు చేశాడు రాముడు. ఆపదసమయంలో శత్రువు నెదిరించి ప్రతిహింస చేయు భావం అతనినుంచి తొలగిపడదు. అతడు నిస్సహాయమైన నీతి వుపదేశాలు, కర్మనుగూర్చిన నిరర్థకమైన వాక్యాలు అప్రాసంగికమైన ధర్మచింతనలలో మునిగితేలుతూ కప్పిపోతాడు. అయితే విరాగి రూపంలో మునిగి శోకోహీనుడైన రామునిలో లక్ష్మణుడు తన వుద్రేక పూరితమైన వాక్యాలద్వారా క్రొత్త చైతన్యాన్ని కలుగజేశాడు— "పురుషవుంగవా! శోకించవద్దు. ప్రయత్నం లేనిచో యిష్టసిద్ధి సంభవం కాదు. ఉత్సాహాన్ని మించిన వేరొకబలంలేదు. ఉత్సాహవంతుడగు పురుషునికి యీ ప్రపంచంలో దుర్లభమైనదేమియులేదు. ఉత్సాహము గల పురుషుడు కఠిన సమయాలలో కూడా జంకడు. మీలాంటి బుద్ధి సంపన్నులైన వుత్తమవులు ఆపదలలో చలించకూడదు. వాయువేగానికి పర్వతాలు చలించునా? దేహి చనిపోయిననూ సరే సాధారణ మనుష్యులవలె మీరు శోకించుట తగదు. మీకు సంభవించిన యీ విపత్తిని ధైర్యంతో ఎదుర్కొన శాలినట్టయితే అల్పశక్తివంతులు ఎలా సహింపగలరు. ఓ నరోత్తమా ధైర్యమును వహింపుము." — (4-1-120,2; 3-67-7,8)

సుగ్రీవుడు రామునకు తన అశుభమైన శోకబుద్ధిని పరిత్యజింపమని వుద్బోధించాడు. "ఏ పురుషుడైతే నిరుత్సాహం, శోకము, దీనస్వభావం, కలిగి యుండునో అతనికార్యాలన్నియు చెడుటయేగాక ఆపదలలో చిక్కుకొనును." (నిరుత్సాహస్య దీనస్య శోకపర్యాకులాత్మనః సర్వార్థా వ్యవసీదంతి వ్యసనం చాధిగచ్ఛతి. 6-2-6) విశాల సముద్రాన్నిచూచి సీతాన్వేషణంలో నిరుత్సాహపడుతున్న వానరులను ఓదార్చుచు అంగదుడు యీ విధంగా చెప్పాడు- "వీరులారా మీరు విషాదం చెందకండి. విషాదంలోగొప్ప దోషం కలదు. క్రోధం చెందిన సర్పము తన వద్దకు వచ్చిన బాలుని ఏ రీతిగా కబళించునో అదే రీతిగా విషాదం పురుషుని నశింప జేయును. పరాక్రమం చూపవలసినచోట మనుష్యుడు విషాదగ్రస్తుడైనచో అతడు తేజోవిహీనుడై తన పురుషార్థసిద్ధిని పొందజాలడు." (7-64-9,10)

లంకా నగరంలో సీతాన్వేషణంలో విఫలుడైన హనుమంతుడు నిరాశచెంది తన జీవితాన్ని అంతముచేయ నిశ్చయించుకొంటాడు. కాని మరల శాంతచిత్తుడై యీ విధంగా తన్ను తాను ఓదార్చుకుంటాడు. 'తని పోవుటలో ఎన్నో దోషాలు కలవు. జీవించి యుండుటచేత మనుష్యునకుసీనాలైనా తప్పక మంచి దినములు రాగలవు. అందుచేత నేను తప్పక జీవించి వుంటాను. ఈ జీవితంలో ఏదో ఒకనాడు సీతాదేవిని దర్శింపుకోగలను' (వినాశే బహుదోషా జీవన్ప్రాప్నోతి భద్రకం: తస్మాత్ప్రాణాం ధరిష్యామి దృష్ట్వా జీవితసంగమః 5-18-45) తన అన్న వియోగంలో దినములను లెక్కించుకొంటూ గడపు భరతుడు హనుమంతుని ద్వారా తన అన్న ఇంటికి వస్తు సమాచారాన్ని విన్నప్పుడూ,అటు లంకలో అందియు అశ్వహృదయప్రయత్నం కొనసాగించు సీత తన ప్రభువు ద్వారా తంపబ్బ దూత హనుమంతుని చూచినపుడూ-వీరిద్దరూ నిరాశపడి ప్రాణాలు తీసి కొనుటకంటే ఆనందానికి ఎదురు చూస్తూ జీవించి యుండడం ఎంతో శ్రేయస్కరమని అనుభవ పూర్వకంగా తెలిసికొగలిగారు.

మానవుని మనస్తిమితాన్ని గులించిన సందేహము అప్పుడప్పుడూ వ్యక్తపరచడం జరుగుతూ వుంటుంది. (కింను చిత్తం మనుష్యా నామనిత్యమితి మేమతం 2-4-27) దశరథుడు రాముని పట్టాభిషేకము వెంటనే చేయ దలచుకున్నాడు. ఎంతుకనగా అతని సృష్టిలో మానవుల మనస్సు చంచలమైనది. (చలహి ప్రాణినాం మతిః 2-4-20)

రామాయణంలో సత్యం సదాచరణాన్ని ఎక్కువగా ప్రశంసించడం జరిగింది. కాని అప్పుడప్పుడూ వీటిని బాగా నిందించడం కూడా జరిగినది. ముఖ్యంగా అధర్మంలో ప్రవృత్తులైనవారును నైతిక నియమాలను వుపేక్షించువారును యీ నిందచేశారు.

(మాయా -) సీతాదేవిని హత్యచేయుటలో నిమగ్నుడైన ఇంద్రజిత్తుడు హనుమంతుడు వారించినమనువినక పరిహసించాడు. "ఓవానరుడా శ్రీలనుచంపకూడదనినీవుచెప్పుచున్నావు. కాని ఏకార్యంద్వారా శత్రువులకు ఎక్కువ కష్టం కలుగునో అది యొనర్చడమే మాకర్తవ్యము.బాగుగా తెలిసికొనుడు"(సీదాకరమ మిత్రాణాం యచ్చ కర్తవ్యమేవతత్ 6-81-18) మందమతియైన సముద్రుని సహాయనిరాకరణానికి అప్రసన్నుడై రాముడిలా చెప్పాడు. 'శాంతి, క్షమ, ప్రియభాషణం. సరళస్వభావం-ఇవి సత్పురుషుల గుణాలు. కానీవీటిని గుణహీనుల యెడ ప్రయోగించిన ఫలితం శూన్యం. ఎవరైతే తన్ను తాను ప్రశంసించుకొనునో, ఎవడు దుష్టుడో, ఎవడు అన్ని చోట్లా దండనకు ప్రాధాన్యత విచ్చునో వానినందరూ గౌరవిస్తున్నారు. సామ (శాంతస్వభావం) ముద్వారా కీర్తిప్రతిష్ఠలు లభింపవు. యుద్ధంలో విజయాలుకలుగవు. ఈ సముద్రుడు నాటిర్పును చూచినన్ను అసమర్థునిగా భావిస్తున్నాడు ఇలాంటివారి యెదల ఓర్పును చూపి లాభంలేదు. (6-21-14-7, 6-22-52)

పుణ్యాత్ముడైన రాముని కష్టాలను, దురాత్ముడైన రావణుని సమృద్ధినీ చూచి లక్ష్మణుడు ధర్మాచరణాన్ని నిందిస్తూ అది నిరర్థకమైనదని చెప్పాడు. "మీరు జితేంద్రియులు, సన్మార్గవర్తనులు అయిననప్పటికి అనర్థాలనుండి ధర్మం మిమ్మలను రక్షించనిచో అది వ్యర్థమేకదా. ధర్మఫలితం ప్రత్యక్షమైనచో మీలాంటి మహాత్ములు ఆపదలో పడవలసిన పనిలేదుకదా! ధర్మపరిణామం, అధర్మపరిణామం దుఃఖం అయినచో రావణుడు నరకానికి వెళ్ళవలెను. మీలాంటి ధర్మాత్ములకు దుఃఖము కలుగకుండ వుండవలసింది. కాని యిందుకు విపరీతంగా రావణుడు సుఖంగాను, మీరు దుఃఖమును అనుభవించుటను చూచి ధర్మమే అధర్మమని, అధర్మమే ధర్మమని తోస్తున్నది ... అధర్మాచరణుల ధనసంపదలు వృద్ధి చెందుతున్నవి. వాడు దినదినము ప్రవర్ధమానులై సుఖానుభవిస్తున్నారు. ధర్మశీలురైన మానవులు దుఃఖాన్ని పొందుతున్నారు. అందుచేత ధర్మాధర్మాలు రెండునూ నిష్ఫలములైనవని.(6-33-14,21)

ఈ తర్కమునకు వాల్మీకి ఈ విధంగా జవాబిచ్చాడు. దుష్టులకు-వారి పాప ఫలితం తాత్కాలికంగా లభింపదు. కాని వారి దుష్కర్మలకు ఫలితాన్ని అనుభవింపవలసి యుండును. వాలి, రావణులు అనాచారులైనప్పటికి సుఖానుభవించారు. కాని సమయం వచ్చినపుడు ఆ దుష్కర్మలే వారిని వినాశమనెడి లోయలో త్రోసివేశాయి.

అవశ్యమేవ లభతే ఫలం పాపస్య కర్మణః
భర్తుః పర్యాగతే కాలే కర్తా నాప్నోత్యసంశయః (6-111-21).

జీవితం యెడల ఆశ జనితమైన దృక్పథాలు ఒక జాతి. ఏక దేశం సమృద్ధికి, వైభవానికు ప్రకృతి సిద్ధమైన పరిణామమని చెప్పవచ్చు. వ్యక్తిగత దుఃఖాలు, స్థానీయ విపత్తులు యిలాంటి వాటిని వదలినచో రామాయణ కాలము సుఖాభోగాలసముల యుగమని చెప్పవచ్చును. సాధారణ ప్రజల భౌతిక జీవితము వైభవాలతో కూడి, సిద్ధ, కళలు పున్నతిని పొంది సుఖసాధనాలతో సమృద్ధిగా వున్నది. ఇలాంటి స్థితిలో ప్రజల హృదయాలు జీవితం యెడల ఆరోగ్యకరమైన దృక్పథాలను కలిగి వుదారస్వభావాలతోపాటు ఆశావాదులై యుండుట ఆశ్చర్యజనకం కాదు. కాని కవి నైతిక విలువలను త్రోసివుచ్చి కేవలము సుఖభోగాలను అనుభవించడమే మానవుని కర్తవ్యములకు యితిశ్రీ యని పేర్కొనలేదు. రావణుని ప్రవర్తనలో సుఖభోగాల ప్రవృత్తి విశేషంగా కన్పిస్తుంది. ఉదాహరణకు సీతతో అతడు చెప్పిన మాటలు పేర్కొనవచ్చు- రమణీయమైన నీ యౌవనం గతించి పోతున్నది. అది ప్రవాహం జలంవలె తిరిగి రాదు. అందుచేత నీవు నాతో ఈ క్షణికయౌవనంతో సుఖభోగాలను తృప్తిగా అనుభవించవలసింది (ఇదం తే బాహుసంశ్లాతం యౌవనం వ్యతివర్తతే। యదతీతం పునర్నైతి స్రోతః స్వనామివ. 5-20-12; 5-24-34) జాబాలి ద్వారా ప్రతిపాదింపబడిన చార్వాక తత్త్వశాస్త్రము నైతిక విలువలను వుచ్చికించి జీవితంలో నిర్లజ్జతో సుఖభోగాలను అనుభవించవలసిందిగా నీకు సూచిస్తున్నది. కాని ఈ దృక్పథం సంస్కారయుగల వ్యక్తులకు పోగుడుగా రోచినది. రామాది ప్రత్యుత్తరంతో ఈ భావం స్పష్టంగా కన్పిస్తుంది. (2-109)

రామాయణంలో చెప్పబడిన ఆదర్శ జీవితము ఏదో వొక పక్షాన్ని సమర్థించేది కాదు. మానవ జీవితంలో ఆధ్యాత్మికము, భౌతికము, వ్యావహారిక పక్షాలను కూడా సమానంగా సేవించవలసిందని పేర్కొనబడినది. దశరథమహారాజు తన జ్యేష్ఠ పుత్రుని హితార్థము రాజ్యం నుంచి విరమించుకొనుటకు పూర్వం తన జీవిత సాఫల్యాన్నిగూర్చి ఈ విధంగా చెప్పాడు "కుమారా నేను ముసలివాడనైనాను.అన్నివిధాలైన సుఖాలను అనుభవించాను. వందల కొలది యజ్ఞాలను కూడా చేయించాను. నీవు నాకు ప్రియ పుత్రుడవు. దానం, యజ్ఞం స్వాధ్యాయంలో కూడా నేను చాలవరకు చేశాను. దేవతలు, ఋషులు, పితరులు, బ్రాహ్మణులు, తదితరుల నుంచి ఋణ విముక్తుడ నయ్యాను. ఇప్పుడు నీకు యువరాజ్యాభిషేకము చేయాలనే కోరిక తప్ప మరేమియు లేదు." (2-4-12,5). ఈ రీతిగా ధర్మ, అర్థ,కామాలను నియమిత పద్ధతులలో సేవించడం పూర్ణకామ జీవితానికి ఒక గీటురాయి. రామాయణ యుగ జీవితంలో ఆశావాదం నిరాశావాదం - ఈ రెండు వుత్తమ తత్త్వాల సమన్వయం కన్పిస్తూంది. కారణం, ప్రాచీన కాలంలో వ్యావహారిక పరిస్థితులు నైతిక ఆదర్శాలను కృష్ణపింలో నుంచుకొని సాంఘిక వ్యవస్థ మేర్పాటు చేయబడింది. జీవితాన్ని నాలుగు ఆశ్రమాలుగా విభజించడంలో వారి ధ్యేయం ప్రజలను వుత్తరోత్త్రాప్రగతి పథం వైపు వున్ముఖులను చేయడమే. ఆనాటి ప్రజల జీవితము సుఖంగాను, సంతృప్తిగాను అన్ని విధాలైన అవకాశాలతో సమృద్ధంగా యున్నది. అందుచేత జీవితం యెడల మానవుని దృక్పథం ఆశాజనకంగా వుండడం స్వాభావికం. ఇందుకు విపరీతంగా కర్మసిద్ధాంత ప్రభావం, మానవుని జీవితంపైని ఈశ్వరుని దుర్నివార మైన ప్రభుత్వం మానవుని ఒక అసహాయ స్థితిలో పేస్తుండేది. ఈ కారణంచేత ప్రాచీన ఆర్యుల దృక్పథంలో నిరాశకూడ మనకు కన్పిస్తుంది. ప్రపంచ త్యాగం, తపోనిష్ఠ జీవితంపై చెప్పిన దృక్పథానికి పరిణామాలు అయినప్పటికీ, జీవితాన్ని యితోధికంగా, ఆదర్శమయంగా చేయుటలో ఆశ్రమ జీవితంలో ఒక ముఖ్య పాత్ర వహించేది. వానప్రస్థం సన్యాసాశ్రమాలు ఆధ్యాత్మవాదంతో ప్రేరితాలైనప్పటికీ నిర్వేదం, దుఃఖాలతో పుట్టినవాలైనవికావు. జీవితాన్ని పరిపూర్ణమ చేయుటకే పై చెప్పబడిన ఆశ్రమాల విధానము జరిగింది.

రామాయణంలో 'ధర్మ' శబ్దము సర్వవ్యాపకమైంది. అందులో కవి ఈశ్వరాభిముఖులైన సమస్త అభిప్రాయాలు, భావాలు, కర్మలను వర్ణిగణించాడు. సదాచార సంపన్నమైన జీవితాన్ని గడుపుటకు ప్రేరేపించెడి సద్గుణాలన్నియు, ధర్మం క్రిందనే వచ్చును. అందుకు వ్యతిరేకంగా వుండు కార్యకలాపాలు అధర్మాలు.నీకాదేవి జీవితం సమగ్ర వుత్కర్షకు మూల స్రోతస్విని ధర్మమని పేర్కొన్నది—

ధర్మాద్ధర్మః ప్రభవతి ధర్మాత్ ప్రభవతే సుఖం
ధర్మేణ లభతే సర్వం ధర్మసార మిదం జగత్-(3-9-30)

అనగా ధర్మమునుంచి అర్థలాభం కలుగును. ధర్మం ద్వారానే సుఖం కలుగును. ధర్మంద్వారా సమస్తం కలుగును. అందుచేత ఈ ప్రపంచం సారాభూతతత్త్వం ధర్మము. కణాకారుని కళ అతని దృక్పథాన్నంతటిని కళామయం చేసినట్లు అతడి చిత్రకళ,సంగీతాలనే కాక అతని సమస్త కృతులను, అతని వాణి లేఖిని, అతని వ్యవహారం మొదలగు సమస్త క్రియలను కళామయంగా చేయును. అదే రీతిగా ధర్మం యొక్క ధ్యేయము తన అనుయాయుల దృక్పథాన్ని పవిత్రంగాను, సాత్వికంగాను, నిర్వయంగాను, ప్రేమమయంగాను చేయును. వాణిదైనిక జీవితంలో తన విశిష్టమైన పౌరుష మాధుర్యాలను వెదజల్లడము కూడా". (ది కల్చరల్ హెరిటేజ్ ఆఫ్ యిండియా పార్టు 1- పేజి 85)

ప్రపంచంలో ధర్మపాలనం మించిన దుష్కర కార్యము మరొకటిలేదు. మార్గంలో ఎన్ని అడ్డంకు లున్నప్పటికి వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకొనడం ధర్మం. ధర్మంయొక్క ప్రధాన సాధనం కర్తవ్యకర్మల ఆచరణమే. సుఖ మెప్పటికిసీ లభింపదు. అందుచేత ధర్మమార్గం శ్రేయాలతో కూడుకొన్నది. (ఆత్మానం నియమన్నైత్రైకర్తయుత్వా ప్రయత్నతః ప్రాప్యతే నిపుణైర్ధర్మ్యం సుఖాల్లభతేసుఖం 3-9-31) అందుచేత హనుమంతుడు రావణునితో ఈ విధంగా చెప్పాడు "నీవు తపస్సు ద్వారా పొందిన ధర్మఫలితంగా ఈ ఐశ్వర్యాన్ని సంపాదించ కలిగావు. నీ శరీరాన్ని ప్రాణమును చిరకాలము వరకు కాపాడుకొనగల శక్తిని సంపాదించావు. వాటిని నశింప జేయుట వుచితం కాదు."

తపస్సంచాన లబ్ధస్తే
సోయం ధర్మ పరిగ్రహం
నన నాశ యుక్తం న్యాయ్య
ఆత్మప్రాణ పరిగ్రహః (5-51-25)

రామాయణంలో కొన్ని చోట్ల ధర్మం యొక్క వ్యవహారిక రూపాలు కూడ తెలుపబడినవి. వాటిని మనం మన దైనిక జీవనంతో వివిధ రూపాలలో ఆచరిస్తున్నాము. ప్రాతఃకాలము, పుషఃకాలాలలో భావాలను త్యజించి, సహిష్ణుత కయ్యాత్యాగము, స్నానం, శౌచము, మొదలగు కార్యాలు ఆస్తిక భావాలతో కూడు నగు కార్యాలు అస్తిక భావాలతో కూడు కొని ధర్మ సూనేనదిని పోషిస్తున్నవి.

ధర్మం ముఖ్యంగా ఆత్మోన్నతికి సాధనం. కాని అది శారీరక లౌకిక సుఖ లకు విరోధి కాదు రాముడు ఒక చోట పేర్కొన్నాడు. శరీరం, ఆత్మ ఈ రెండును శుభసాధనములలో పరస్పర విరుద్ధాలుకావు.

యజ్ఞయాగాలు, దాన దక్షిణలు, తపోత్యాగాలు, వ్రత నియమాలు, పూజాస్వాధ్యాయాలు యివన్నియు ధార్మిక జీవనానికి ముఖ్య లక్షణాలు. వాటిని ఆచరించడం మానవుని సమగ్ర వున్నతికి లాభదాయకం. కాని కర్మకాండలు సమస్త ప్రాణుల హిత సాధనాలను దృష్టిలో నుంచుకొని చేయబడినవుదే అవి ధర్మామ కూలములైనవని చెప్పవచ్చును. కర్మకాండల ద్వారా లభించిన ఆధ్యాత్మిక శక్తులను ఇతరులపైన అధికారం చలాయించుటకు, తమ స్వార్థమూ కొరకు వుపయోగించి నట్టయితే అటువంటి కర్మకాండను నశింప జేయడం రాజు కర్తవ్యం. అంతు కొఱకే రాముడు విశ్వామిత్రుడు మొదలైన మునుల ఋజ్ఞ రక్షణార్థం రాక్షసులతో పోరాడాడు మేఘ నాదుని అనుర యజ్ఞాన్నికూడ ఆపివేయించాడు. రామాయణ కాలంలోని ధర్మం రామాయణంలోని కొన్ని పాత్రలలో మనకు కన్పిస్తుంది. కథన పరిస్థితులలో కూడ వాల్మీకి కావ్యనాయకుడు పుత్కృష్టమైన నైతిక ఆదర్శాల నుంచి చరించడు. ప్రహ్లాదునివలె విభీషణునిలో కూడ పుత్రమ ఆదర్శము నూచింపబడింది. రాక్షస కులములో జన్మించినప్పటికి అతనిచారవరణ ప్రభావం విభీషణునిపైన ప్రసరింపజాలక పోయింది.అతడు సత్యము, న్యాయపక్షపాతిగా గ్రహించాడు. రావణుడు తప్పు, పరంపరాగత జన్యములైననమస్కారాలతో స్వార్థపరాయణత్వానికి, నిరంకుశత్వానికి లోనయ్యాడు. కాని విభీషణుడు రాక్షస వాతావరణంతో నిరంతరం మర్దనపడుతూ చివరవరకు ధర్మమార్గమునే అవలంబించాడు. హనుమంతుడు ఉత్తమ సభ్యజాతికి చెందిన వానర వంశంలోనివాడే అయినప్పటికి రాముని యెడల భక్తి భావం కలిగి అతనికొరకు తన సమస్త శక్తులను అర్పించాడు. రాముని రాజ్యాభిషేకానంతరం హనుమంతుడు అయనను కోరిన వరమిది- "నీయందు నా స్నేహభావం చిరకాలం వుండునుగాక. నేను నీళ్ల భక్తికలిగి నీ ధ్యానాన్నే సదా చేయుచుందునుగాక, ప్రపంచంలో రాముని చరిత్ర వున్నంత కాలం నా శరీరంలో ప్రాణాలుండునాక. మీ జీవిత చరిత్రను వింటూ నేను చిరకాలం జీవించెదనుగాక" (7-40-16,7) ధర్మం కొఱకు, ప్రతిజ్ఞాపాలనం కొరకు తన ప్రాణాలను నైతము త్యజించు దశరథ మహారాజు వైభవాలలో కూడుకొన్న రాజ్యానికి అధిపతియైయుండికూడ ఒక స్త్రీకి యిచ్చిన మాటను మీరలేకపోయాడు. దశరథుడు తన జీవితాన్ని పవిత్రమైన నైతిక విలువలను రక్షించుటకై అంతము చేయుటకు కూడా సన్నద్ధుడై యుండేవాడు.కౌసల్యపాత్ర చిత్రణలో మనకు అదర్శమైన హిందూ నారి ప్రత్యక్ష మౌతుంది. ఆమె విప్లవాత్మకమైన తన్నుతాను కేవలం ఒక మానవుడుగా, దశరథ పుత్రుడైన రామునిగానే భావించాడు- ఆత్మానం మానుషం మన్యేరామం దశరథాత్మజం -(6-117,11). ఆర్యుల జీవితంలోని ఉత్తమ ఆదర్శాలు రాముని పాత్రలో సాకారరూపాన్ని ధరించాయి. ఆజ్ఞాకారియైన పుత్రుడు, స్నేహశీలుడైన సోదరుడు, ప్రీతి పూర్వమైన భర్త, నిర్మలుడైన యోధుడు - వీరి లక్ష్యములు రాముని లో మూర్తీభవించాయి. భవభూతి పేర్కొన్నట్లు కుసుమముల కోమలత్వము వజ్రముల కాఠిన్యము - వీటి అపూర్వమైన సంయోగం రామునిపాత్రలో జరిగింది. (వజ్రాదపి కఠోరాణి మృదూనికుసుమాదపి. లోకోత్తరాం నాం చేతాంసి కో-ను విజ్ఞాతు మర్హతి- ఉత్తర రామ చరిత్ర 1వ అంకము)

ఈనాడు ఆస్తికులైనహిందువులు రాముని ఈశ్వరీయ అవతారమని వానిలా భావించుచున్నారు. కాని రాముడు సమస్త ధర్మాలకు మూర్తి రూపంగా మాత్రమే వాల్మీకి చిత్రించాడు- రామో విగ్రహవాన్ ధర్మః సాధూః సత్య పరాక్రమః (3-37-13) ధర్మం కొరకు తన సర్వస్వమును త్యాగం చేయు గుణమే రాముని గొప్పతనానికి నిదర్శనం. ధర్మపాలనంలో రాముని కాఠిన్యాన్ని చూచి ఆతనిని ఎంతో మంది ఎరిహనించారు. ప్రాణ ప్రియుడైన భార్య యెడల ఆతడు నిర్దయుడని ఆతనిపై దోషారోపణచేశారు. కాని ఆధ్యాత్మిక ఆదర్శములకు యివన్నియూ ఆటంకాలని రాముడు పేర్కొన్నాడు. రాముని జీవితము చిరకాలం వరకు దీపస్థంభమై జగత్తుకు వెలుగును ప్రసాదిస్తుంది. ధర్మం యొక్క కఠోరమైన పరిణామను అర్థము చేసికొనడం మనకు కఠినంకావచ్చు కాని అందులోనే మానవుడైన రాముని అలౌకికత్వం నిహితమైవున్నది.

(సశేషం)

ఉదెల్ల హనుమంతరావు తెనాలి.

నాగార్జున శిల్పం

చిత్రకారుడు: ఆదెల్ల హనుమంతరావు

హైకోర్టు న్యాయమూర్తుల ఉద్యోగకాలపరిమితి

పొడిగించడానికి ప్రధాని నెహ్రూ సుముఖత్వం

న్యూఢిల్లీ, ఆగస్టు 10— నేడు జరిగిన పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు విషయం ప్రస్తావనకు వచ్చి సవ్రతు ఈ పరిమితిని 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు హెచ్చించడంవల్ల ప్రధాని నెహ్రూ తన సుముఖతను వ్యక్తం చేసినట్టు తెలియవచ్చింది.

హైకోర్టు న్యాయమూర్తుల పదవీవిరమణ వయస్సులను హెచ్చించాలన్న ప్రతిపాదన ప్రజాశ్రేయస్సు దృష్ట్యా జరిగిన దేనని శ్రీ నెహ్రూ తెలిపారట.

శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, న్యాయమూర్తులు వంటి కొన్ని తరగతుల వ్యక్తుల విషయంలో అనుభవంగలవారి సేవలను వ్రజలకు లేకుండా చేయడం వాంఛనీయంకాదని ఆయన చెబుతూ మరికొద్ది కాలంపాటు హైకోర్టు న్యాయమూర్తుల సేవలను వినియోగించుకొనవచ్చునని చెప్పారట.

ఇంతకు ముందు ఈ పదవీ విరమణ వయస్సును హెచ్చించే నిమిత్తం రాజ్యాంగాన్ని సవరించడానికి ఉద్దేశించిన బిల్లును శ్రీ హెచ్. సి. మాథుర్ వ్యతిరేకిస్తూ ఇలా చెప్తే ఇతర శాఖలలోని ఉద్యోగులకంటె హైకోర్టు న్యాయమూర్తులు అదనంగా ఏడు సంవత్సరాలు పదవులలో వుండగలన్నారు.

న్యాయమూర్తులకు వయః పరిమితి నిర్ణయం కాని బ్రిటన్, అమెరికా వంటి దేశాలలో కూడా ఇప్పుడు అటువంటి పరిమితిని ఏర్పరచాలన్న భావంప్రబలుతున్నదని ఆయన అన్నారు.

మరి కొంతమంది సభ్యులుకూడా శ్రీ మాథుర్ అభిప్రాయంతో ఏకీభవించినట్టు తెలుస్తున్నది.

అయితే ఈ సందర్భంలో రాజ్యాంగాన్ని సవరించడానికి ప్రభుత్వం ఎందువల్ల ఉద్దేశించినదో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శ్రీ ఏ. కె. సేన్‌లు వివరించారట.

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ఈ బిల్లు ప్రతిపాదింపబడగలదని భావిస్తున్నారు.

ఎన్నికలలో ఫలితాలు ప్రకటించబడిన తర్వాత బ్యాలెట్ పెట్టెలను తెరచే ఆధికారాన్ని ఎలెక్షన్ కమిషన్‌కు ఇచ్చే కొత్త ఎన్నికల నిబంధనలను శ్రీ శ్రీనారాయణదాస్ వ్యతిరేకించారట.

కాన్పూరు జిల్లా జైలు వార్డెన్ హత్య

ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కాల్చి చంపినట్టు వార్త

లక్నో, ఆగస్టు 11— కాన్పూరు జిల్లా జైలు వార్డెన్‌ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కాల్చి చంపినట్టు తెలుస్తున్నది.

ఈయన తెలవు మీద లక్నో వచ్చి ఇక్కడి జిల్లా జైలు వరండాలో కూర్చుని ఉండగా ఎవరో గుండెపై కాల్చారని పోలీసులు చెబుతున్నారు.

ఈ విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ వచ్చే మహర్షులు, దేవతలు అంజలిఘటించి మీరు సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపులైన పర పూరులో ప్రారంభమౌతుందని బొంబాయి హాత్మ్యాలని పేర్కొంటూరుకాని రాముడు వార్త.

వార్తాపత్రికలపై గుత్తాధిపత్యం

పరిశీలన సంఘాన్ని నియమించాలని రాజ్యసభ సభ్యుని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 11— వార్తాపత్రిక పరిశ్రమలో గుత్తాధిపత్యం పెరగడంవల్ల ఆందోళన వ్యక్తపడుతూ, ఈ సమస్యను గురించి పరిశీలించి, నివేదిక సమర్పించడానికి పార్లమెంట్ ఉభయసభలకు చెందిన 15మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించవలెనని రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా కోరాడు.

ఈ సమస్యపై ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ప్రెస్ కమిషన్ ఈ సమస్యను ఎనిమిది సంవత్సరాల క్రితం పరిశీలించి నప్పటినుంచి ఈ పరిశ్రమలో గుత్తాధిపత్యం ప్రబలిందని ఆయన అన్నారు.

ప్రజలకు వార్తలను అందించడంలో ప్రధాన పాత్ర నిర్వహించవలసిన దినపత్రికలు తమ ఆదర్శాలను విడనాడినవని ఆయన అన్నారు. దేశంలో ఎక్కువ దినపత్రికలు ముగ్గురు గుత్తపెట్టుబడిదారుల ఆధీనంలో వున్నవని శ్రీ అరోరా పేర్కొన్నారు. ఆ పెట్టుబడిదారులకు బ్యాంకింగ్, స్టాక్ మార్కెట్‌లలో శ్రద్ధ ఎక్కువ నని ఆయన అన్నారు.

ఈ అనధికార తీర్మానంపై రాజ్యసభ 15 రోజుల తరువాత చర్చ జరుపుతుంది.

వార్తాపత్రికల అధిపతులు సంపాదకీయాల విషయంలోను, వార్తల ప్రచురణలోను జోక్యం చేసుకొన్న సంఘటనలు కలవని శ్రీ అరోరా పేర్కొన్నారు.

కేరళముఖ్యమంత్రి చర్యకు పార్టీ సభ్యుల సమర్థన

కాలికట్, ఆగస్టు 10—నేటి రాత్రి శ్రీ పి. ఎం. కున్హిరామన్ నంబియార్ అధ్యక్షతను జరిగిన కేరళ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం, అసెంబ్లీలో పార్టీ సభ్యుల సంయుక్త సమావేశం కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సూచనప్రకారం మంత్రివర్గం ఉపసంఘాన్ని ఏర్పాటుచేయడానికి ముఖ్యమంత్రి శ్రీ పట్టం థానుపిళ్ళై తీసికొన్న నిర్ణయాన్ని ఆమోదించింది.

పార్టీ నిర్ణయం ఏకగ్రీవంగా జరిగిందని కార్యదర్శి శ్రీ ఏ. శ్రీధరన్ చెప్పారు.

ధరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 11—

విజయవాడలో :	
బంగారం పాట్లా (10 గ్రాములు)	126-75
.. మూసా	126-50
సవరన్	100-25
వెండి 1 కి॥ గ్రాము	212-50
.. 10 గ్రాము	2-15
గుంటూరులో : బంగారం రెడీ	128-00
పార్వర్డ్	126-00
సవరన్	99-00
వెండి 1 కి 11 గ్రా	218-00
వెండి 10 గ్రా	2-25
కరీంనగర్‌లో : వెండి రెడీ	212-12
వెండి పార్వర్డ్	212-12
సవరన్	98-75
బొంబాయిలో : బంగారం రెడీ	125-85
పార్వర్డ్	125-60
సవరన్	98-00
వెండి రెడీ	214-30
పార్వర్డ్	214-00

బొంబాయి మార్కెట్

ఆముదం	173-75
వేరుశనగ	231-75
అవిసెగింజలు	42-06
పత్తిగింజలు	106-00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	170-00
పాతవి	198-00
రాజమండ్రిలో కొత్తవి	160-00
పాతవి	185-00
అమలాపురంలో : కొత్తవి వెయ్యి	158-00
పండువి ..	180-00
పాలకొల్లులో	185-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

బండేరా (1000 కి)	273-00
బండేరా చిన్నకాయ	227-00
గంగాలా ..	265-00

గోతాముల ధరలు

గోతాములు 100 కి : రీ-డబ్బు.	132-50
పార్వర్డ్ ఆగస

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణారాహిత్యం

తొలగించడానికి తీవ్రమైన చర్యలను తీసుకొనగలమని శ్రీ సంజీవయ్య ప్రకటన

మద్రాసు, ఆగస్టు —10

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణను పాటించనివారిపై తీవ్రమైన చర్యలను సత్వరం తీసుకొనడం జరుగుతుందని, పార్టీని సమైక్యపరిచి, పటిష్ఠం చేయడానికి ఇది ఒక్కటే మార్గమని అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఇక్కడ నుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళేముందు విమానాశ్రయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

చిత్తూరు ఉపఎన్నిక

చిత్తూరు, తిరుచెన్‌గోడి నియోజకవర్గాల నుంచి లోకసభకు జరుగనున్న ఉపఎన్నికలలో కాంగ్రెస్ విజయం పొందగలదని తాను విశ్వసిస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

చిత్తూరు జిల్లాలోని అనేక గ్రామాలను సందర్శించి, అనేక సభలలో ఆయన ప్రసంగించారు.

అక్కడి ప్రజలు తగినంత రాజకీయ చైతన్యం కలిగివున్నారని, కాంగ్రెస్‌పట్ల అఖండమైన అనురాగాన్ని కనపరిచారని శ్రీ సంజీవయ్య అన్నారు.

రాష్ట్రీ, ప్రాంతీయ దురభిమానాలను ఆయన విమర్శిస్తూ, ఖనిజాలు, నీరు దేశానికంతటికీ చెందిన సంపదలని, వాటిని వీలైనంత లాభదాయకంగా వుపయోగించుకొనడం తమ పార్టీ లక్ష్యమని ఉద్ఘాటించారు.

నదీజలాల సమస్య

నదీజలాల పంపకంగురించి ప్రశ్నించగా కృష్ణా, గోదావరి నదీజలాల వివాదంపై ఏర్పాటైన గుల్జారీ కమిషన్ తన నివేదికను సమర్పిస్తున్నదని, ఆ కమిషన్ సిఫార్సుల దృష్ట్యా ప్రభుత్వం తగిన నిర్ణయాలను తీసుకొంటుందని శ్రీ సంజీవయ్య సమాధానమిచ్చారు.

ఒక ప్రాంతం పూర్తి అవసరాలను దృష్టిలో వుంచుకొనడం జరుగుతుందని, సాంకేతిక నిపుణులు తమ అభిప్రాయాలను ప్రకటించినప్పుడు, మామూలు ప్రజలు వాటికి కట్టుబడి వుండాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఉద్ఘాటించారు.

ద్రవిడకజగంలో కాంగ్రెస్‌పార్టీ రహస్య సంఘంతాలు కలిగివుందన్న ఆరోపణలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఆరోపణను ఋజువుపరచాలని, చిత్తూరు, తిరుచెన్‌గోడి ఉప ఎన్నికలలో కమ్యూనిస్టు, పి.ఎస్.పి. లవలె కొన్ని పార్టీలు వాటంతట అవిగా కాంగ్రెస్‌ను బలపరచడం జరగవచ్చునని, వీటికి కాంగ్రెస్‌ది బాధ్యత కాదని అన్నారు.

మాజీ విదేశీ స్థావరాలను వాటి పొరుగు రాష్ట్రాలలో విలీనం చేయకుండా, ప్రత్యేక ప్రాంతాలుగా వుంచడం వల్ల అనవసరమైన పరిపాలనా వ్యయం కాదా అని విలేకరులు ప్రశ్నించగా, కొంత కాలం వరకు వాటిని ప్రత్యేక ప్రాంతాలుగా వుంచడం అవసరమని శ్రీ సంజీవయ్య సమాధానమిచ్చారు.

కాంగ్రెస్‌పార్టీలో ఎక్కువగా యువకులు చేరేటట్టు అన్ని విధాలా కృషి జరుగుతున్నదని, తమ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో ఒక యువజన సదస్సు జరుగనున్నదని ఆయన తెలియజేశారు.

అకాలీదళంనుంచి సంత్‌ఫతేసింగ్ తొలగింపు

మాస్టర్ తారాసింగ్ ప్రకటన

అమృత్‌సర్, ఆగస్టు 10— శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు శ్రీ సంత్‌ఫతే సింగ్‌ను అకాలీదళంనుంచి తాను సస్పెండు చేసినట్టు శిరోమణి అకాలీదళం అధ్యక్షుడు మాస్టర్ తారాసింగ్ నేడు ప్రకటించారు.

మాస్టర్ తారాసింగ్ ఈ విషయాన్ని పత్రికా ప్రతినిధులకు తెలియజేస్తూ - చాలా బాధతో తాను సంత్‌ఫతేసింగ్‌పై ఈ చర్య తీసుకున్నానన్నారు.

చైనా-భారత సరిహద్దు సమస్య

రక్షణ మంత్రి సమీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 10 — చైనా-భారత సరిహద్దుపై లడఖ్ ప్రాంతంలోను, తూర్పువైపునవున్న ప్రస్తుత పరిస్థితిని గురించి నేడు జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ రక్షణ విభాగం స్థాయీసంఘ సమావేశంలో కేంద్ర రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ సమీక్షించారు.

ఈ సమావేశంలో 90 నిమిషాలపాటు జరిగిన చర్చలలోను పలువురు సభ్యులు ఈ సరిహద్దు సమస్యపట్ల ప్రభుత్వ విధానాన్ని గురించిన వివరణలు కోరారని తెలుస్తున్నది.

జూలై 26 వ తేదీన చైనాకు ఇండియా వ్రాసిన లేఖను గురించి, ఉభయ ప్రభుత్వాల మధ్య తరుంవిషయమై చైనా సమాధానాన్ని గురించి కూడా చర్చలు జరిగినవని తెలియవచ్చింది.

చర్చలు జరపడానికి ఇండియా సుముఖత్వాన్ని ప్రదర్శించడమంటే తన భూభాగాన్ని వదులుకొనడానికి ఇష్టపడడం లేదని శ్రీ మీనన్ వివరించారట.

చైనా-భారత సంబంధాలపై లోకసభలో సోమవారంనాడు చర్చ జరుగుతుంది.

కేరళ రాష్ట్రీ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం, రాష్ట్రీ శాసనసభలోని ఆ పార్టీ సభ్యుల సంయుక్త సమావేశం ఆగస్టు 10 వ తేదీన కాలికట్‌లో జరిగింది.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, ఆగస్టు10 —

ఓపెనింగ్	...	33 80
క్లోజింగ్	..	33.84

ఆంధ్ర మంత్రివర్గం విస్తరణ సమస్య

ముఖ్యమంత్రి ఇంతవరకు ఎట్టి అనుమతి కోరలేదని కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం కేవలం ఒక గ్రూపునకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుందన్న తన అభిప్రాయంలో ఎట్టి మార్పు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యనే డిక్కడ తెలిపారు.

చిత్తూరు ఉపఎన్నిక సందర్భంగా ఆ ప్రాంతంలో మూడు రోజుల పాటు పర్యటించిన పిమ్మట శ్రీ సంజీవయ్య నేడు బయలుదేరి ఢిల్లీ వెడుతూ ఇక్కడ దేగం పేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగారు.

విమానాశ్రయంలో ఆయన పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ విషయమై ముఖ్యమంత్రి పద్దనుంచి అనుమతి కోరుతూ తమకు ఎటువంటి విజ్ఞాపన రాలేదన్నారు.

పోనీ ఇతడు లెవరైనా ఈ మంత్రి వర్గ విస్తరణను గురించిన సూచనలు చేశారా అని ప్రశ్నించగా లేదని శ్రీ సంజీవయ్యఅన్నారు.

ప్రస్తుత మంత్రి వర్గం ఒక గ్రూపునకే ప్రాతినిధ్యం వహిస్తుందన్న మీ అభిప్రాయం మారనందువల్ల మీరే స్వయంగా కల్పించుకుని విస్తృత ప్రాతికదికపై మంత్రి వర్గం విస్తరణకు యత్నించవచ్చుకదా అని ఒక విలేకరి ప్రశ్నించగా శ్రీ సంజీవయ్య జవాబు చెబుతూ ఇక్కడి విషయాలు అన్నీ తనకు తెలుసునని, దీనిలో వున్న చిక్కు అంతా ఇదేనని అన్నారు.

విస్తృత ప్రాతిపదికపై మంత్రివర్గం విస్తరణ సమస్య వున్నదని, అయితే దానిని జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

చిత్తూరులో మొన్న మీరు ముఖ్యమంత్రిని కలుసుకున్నప్పుడు ఈ విషయాన్ని గురించి చర్చించారా అని ప్రశ్నించగా లేదన్నారు. కేవలం చిత్తూరు ఉపఎన్నికను గురించే తాము మాట్లాడుకున్నట్టు చెప్పారు.

చిత్తూరులో కాంగ్రెస్ విజయం తథ్యమని శ్రీ సంజీవయ్య అన్నారు.

భూమిశిస్తు బిల్లును గురించి అక్కడి ప్రజలు ఆందోళనచేయలేదా అని ప్రశ్నించగా వారు దానిని గురించి అడిగారని గురించి తాము సమాధానపరచామని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు.

శ్రీ సంజీవయ్య నేడు ఢిల్లీకి వెళ్ళారు.

విజయవాడ మున్సిపల్ ఎన్నికలు

అభ్యర్థుల తుది జాబితా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 10— ఆగస్టు 27వ తేదీన జరిగే విజయవాడ మునిసిపల్ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల తుది జాబితాను కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ అయిన శ్రీ బషీర్ అహమ్మద్ నేడిక్కడ విడుదల చేశారు. ఈ జాబితాలో 80 మంది అభ్యర్థులు వున్నారు. వారి వారి పేర్లను, ఎన్నికల చిహ్నాలను ఈ దిగువ నిస్తున్నాము.

1 వ వార్డు: ఎ. బ్రహ్మయ్య (పుష్పం), కె. వెంకటరత్నం (వడప).

2 వ వార్డు: ఎస్. తాతబ్బాయి (పుష్పం): ఎ. రాములు (కాడి - జోడెద్దులు).

3 వ వార్డు: పోతిన అప్పయ్య మ్మ. (కాడి-జోడెద్దులు): బి. కొండలరావు (కాడి-జోడెద్దులు): ఎస్. గంగారత్నం (వృక్షం) టి. రామస్వామి (పుష్పం).

4 వ వార్డు: పి. చిన్న (కాడి-జోడెద్దులు); పి. సింహాచలం (పుష్పం).

5 వ వార్డు: ఆళ్ళ నాగయ్య (కాడి-జోడెద్దులు): ఉప్పలపాటి రామచంద్రరాజు (పుష్పం).

6 వ వార్డు: పి. అప్పలస్వామి (కాడి - జోడెద్దులు); టి. కోటేశ్వరరావు షెడ్యూల్డు కులాలు (కాడి - జోడెద్దులు); ఎం. నాసరయ్య - షెడ్యూల్డు కులాలు (పుష్పం); జి. యల్లారావు (వృక్షం).

7 వ వార్డు: జి కొండలరావు(పుష్పం) ఆర్. కొండలరావు (కాడి - జోడెద్దులు)

8 వ వార్డు: బి. అప్పలస్వామి (కాడి-జోడెద్దులు); వి. కొండలరావు (పుష్పం).

9 వ వార్డు: సి. హెచ్. వెంకటసుబ్బారావు (పుష్పం); డి. సుబ్బరామయ్య (కాడి-జోడెద్దులు).

10 వ వార్డు: ఎస్. వెంకటేశ్వర్లు కాడి-(జోడెద్దులు): బి. సత్యనారాయణ (పుష్పం).

11 వ వార్డు: ఎ. కళ్యాణ్‌జీ (పుష్పం): ఎ. రాధాకృష్ణమూర్తి (విజృంభిస్తున్నసింహం): డి. వెంకటేశ్వరరావు (వృక్షం): కె. హనుమయ్య (గుర్రం-రౌతు)

12 వ వార్డు: అనిస్‌పాషా (పుష్పం). ఎస్. ఎం. ఏ. ఖుద్దూస్ (కాడి-జోడెద్దులు):

13 వ వార్డు: మహమ్మద్ దస్తగిరి (పుష్పం). సయ్యద్ నూరుద్దీన్ (కాడి-జోడెద్దులు.

14 వ వార్డు: నూర్ మహమ్మద్ (పుష్పం): పి. రాజారావు-షెడ్యూల్డుకులాలు (వృక్షం): షేక్‌మస్తాన్ (కాడి-జోడెద్దులు): ఎం. సుబ్బారావు - షెడ్యూల్డు కులాలు (కాడి-జోడెద్దులు).

15 వ వార్డు: ఎస్. జగ్గారావు (పుష్పం) వై. హనుమంతరావు (కాడి - జోడెద్దులు)

16 వ వార్డు: యం. అర్లప్ప (వృక్షం) కె. ఆశీర్వాదం (మొగ్గ-రెండు ఆకులు) ఎస్. నాగేశ్వరరావు (కాడి - జోడెద్దులు). జి. ప్రాంచీనమ్మ (కాడి - జోడెద్దులు); కె. సునందమ్మ (పుష్పం).

17 వ వార్డు: ఎస్. నరసింహారావు (కాడి-జోడెద్దులు)వై వెంకటసుబ్రహ్మణ్యం (పుష్పం)

18 వ వార్డు: పి. దేవసాంద్య (గుర్రం-రౌతు). వి. రామన్నపంతులు (విజృంభిస్తున్నసింహం): జి రాములు (పుష్పం). ఎస్. శివరామకృష్ణయ్య (కాడి-జోడెద్దులు)

19 వ వార్డు: పి. ప్రకాశరావు (కాడి-జోడెద్దులు). వి. సుబ్బారావు (పుష్పం)

20 వ వార్డు: ఎస్. కోటేశ్వరరావు (కాడి-జోడెద్దులు); డి. రామారావు (విజృంభిస్తున్నసింహం): టి. లక్ష్మీనరసింహమూర్తి శర్మ (పుష్పం)

21 వ వార్డు: యు. సత్యనారాయణరాజు (పుష్పం): జి. సూర్యనారాయణరాజు (కాడి-జోడెద్దులు).

22 వ వార్డు: తరువాత ప్రకటిస్తారు.

23 వ వార్డు: ఎస్. కనకయ్య (విజృంభిస్తున్నసింహం) వై. చిరంజీవిరావు (కాడి-జోడెద్దులు); జె. దక్షిణామూర్తి (పుష్పం). జి. మోహనరావు (గుర్రం రౌతు)

24 వ వార్డు: ఎస్. కామేశ్వరరావు (విజృంభిస్తున్నసింహం). డి. విజయవతి (పుష్పం) ఆర్. మనోహరం (కాడి - జోడెద్దులు) కె. శ్రీరామమూర్తి (వృక్షం) కె. సత్యనారాయణ (కాడి-జోడెద్దులు).

25 వ వార్డు: ఎస్.అప్పారావు (పుష్పం); ఎస్. కొండలరావు (కాడి జోడెద్దులు).

26 వ వార్డు: పి. నాగేశ్వరరావు (కాడి-జోడెద్దులు); పి. వీరరాఘవయ్య (పుష్పం)

27 వ వార్డు: టి. కాశీవిశ్వనాథం(పుష్పం) పి. లక్ష్మి (కాడి-జోడెద్దులు)

28 వ వార్డు: టి. గవరయ్య (కాడి-జోడెద్దులు): కె. దేవానందం - షెడ్యూల్డు కులాలు (కాడి-జోడెద్దులు): పి. హెచ్. పయిడయ్య-షెడ్యూల్డు కులాలు (వృక్షం) టి వెంకటేశ్వరరావు (పుష్పం).

29 వ వార్డు: కె. రాఘవరావు (వడప) ఎ. రామశాస్త్రిరావు (పుష్పం); టి సుబ్బారావు (కాడి-జోడెద్దులు)

30 వ వార్డు: షేక్‌దారా (కాడి-జోడెద్దులు): సి.హెచ్. వెంకటరత్నం (పుష్పం)

రైల్వే ప్రమాదాలపై ఈనెల 16 వ తేదీన లోకసభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 11— రైల్వే ప్రమాదాలపై రైల్వే మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఈ నెల 16 వ తేదీన ఒక తీర్మానం ప్రతిపాదించినప్పుడు లోకసభలో చర్చ జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్న లోకసభలో ప్రకటించారు.

హైదరాబాద్ కార్పొరేషన్‌లోని సంఘాల ఎన్నికలు

శ్రీ సంజీవయ్యవద్దకు కొందరు కాంగ్రెస్ సభ్యుల రాయబారం

హైదరాబాద్, ఆగస్టు 10— హైదరాబాద్ నగర పాలకసంఘంలోని కాంగ్రెస్ సభ్యులు కొందరు నేడు డిప్యూటీ మేయర్ శ్రీ వెంకటేశం నాయకత్వాన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను ఇక్కడ విమానాశ్రయంలో కలుసుకుని కార్పొరేషన్‌లో వివిధ కమిటీలు మొదలైన వాటికి ఎన్నికలు జరిగేటప్పుడు పార్టీవారు పార్టీలో ఎన్నికలు జరుపకుండా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి అధికార మిస్తున్నారని, దానిపై పి. సి. సి. అధ్యక్షుడు ఆ పదవులన్నిటిని ఒక్క మెజారిటీ గ్రూపు వారికే సంక్రమింప చేస్తున్నారని తెలిపి ఈ విషయంలో జోక్యం చేసుకొనవలసిందిగా కోరారు.

తాము దీనిని పరిశీలించ గలమని శ్రీ సంజీవయ్య హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

"బోయింగ్ విమానాలలో లోపాలు లేవు"

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు11— బోయింగ్ విమానాలలో ప్రధానమైన లోపాలు ఏవీ లేవని పెల్లడైనదని పౌర విమానయాన శాఖ ఉప మంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ ఒన్న లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. అవి సక్రమంగా పనిచేయగలవని వాటిని ఉత్పత్తిచేసే సంస్థలు, ఇతరులు హామీ ఇచ్చారనికూడా ఆయన అన్నారు.

బోయింగ్ విమానాలకు వరుసగా ప్రమాదాలు జరుగుతున్న నృష్ట్యా జెట్ విమానాల కొనుగోలు విషయంలో ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకొంటుందా అని ప్రశ్నించగా మంత్రి పైవిధంగా వివరించారు.

బోయింగ్, తదితర విమానాలకు వాటిలిస్తి ప్రమాదాలను గురించి ప్రభుత్వం జాగరూకతో పరిశీలించిందని. ఈ విమానాలలో సాంకేతిక లోపాలు లేవని సాంకేతిక దర్యాప్తువల్ల పెల్లడైనదని కూడా ఆయన చెప్పారు.

అయితే, భవిష్యత్తులో ఈ విమానాల కొనుగోలు విషయమై తుది నిర్ణయం జరగలేదని కూడా మంత్రి తెలియజేశారు.

పుదుచ్చేరి భావి ప్రతిపత్తి

శ్రీ గౌబర్ట్ వివరణ

మద్రాసు, ఆగస్టు 10— పుదుచ్చేరి లేదా మరికొన్ని మాజీ ఫ్రెంచి ప్రాంతాలను ఆ ప్రాంతాలకు పొరుగునవున్న రాష్ట్రాలలో విలీనం చేసే సమస్యయే లేదని పుదుచ్చేరి మేయర్ శ్రీ ఎడ్వర్డ్ గౌబర్ట్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

పుదుచ్చేరి భవిష్యత్తు నిర్మాణం విషయమై కేంద్రప్రభుత్వంతో సంభాషణలు జరిపే శ్రీ గౌబర్ట్ నిన్న ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఆయన ఇక్కడి విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ పుదుచ్చేరిని పొరుగునవున్న మద్రాసులో విలీనం చేయడానికి కేంద్రప్రభుత్వం సముఖంగా లేదని, గోవాను విలీనం చేసుకొనాలని మైసూరు, మహారాష్ట్రలు కోరుతున్నట్టుగా మద్రాసు ప్రభుత్వం పుదుచ్చేరిని తమ రాష్ట్రంలో విలీనం చేసుకొనడానికి మేమంత సుముఖంగా లేదని చెబుతూ ఇందుకు పుదుచ్చేరి ప్రజలుకూడ అంగీకరించడం లేదని చెప్పారు.

"ఉపాధ్యాయులు దేశ నిర్మాతలు"

యువతరాన్ని తీర్చి దిద్దవలసిన బాధ్యత వారిపై వున్నదని రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

అధ్యాపకత్వాన్ని వృత్తిగాకాకుండా దేశానికి స్వచ్ఛందమైన సేవగా భావించాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ ఉద్బోధించారు.

భారతీయ సెకండరీ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల తరపున రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌లకు నేడు సన్మానం జరిగింది.

ఈ సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయులు దేశ నిర్మాతలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు భావి పౌరులైన నేటి విద్యార్థుల హృదయాలలో విశ్వజనీన భావానికి, విద్వేషానికి తావు లేకుండా చేస్తే వారు తమ లక్ష్యాన్ని సాధించినట్లే నన్నారు.

ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపరచే విషయంలో ప్రభుత్వం, సమాజం జాగ్రత్త వహించగలవని తాను నమ్ముతున్నట్టు రాష్ట్రపతి తెలిపారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయ వృత్తిని మించిన మంచి వృత్తి మరొకటి లేదన్నారు.

ఉపాధ్యాయుల హక్కులను ఎవరుకాదనలేరని ఆయన చెబుతూ సమాజంలో వారి స్థానాన్ని ఆక్రమించుకొనవలసిన బాధ్యత వారిదేనని, అది ఒకరు ఇచ్చేది కాదన్నారు.

అస్సాంలోని పాక్ పౌరులు

బహిష్కరించాలని పి. సి. సి. కార్యవర్గం సూచన

షిల్లాంగ్, ఆగస్టు 11—అస్సాంలో సరియైన అనుమతి పత్రాలు లేకుండా నివసిస్తున్న పాకిస్తాన్ పౌరులందరిని వీలైనంత త్వరలో బహిష్కరించాలని సూచిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న తీర్మానించింది.

నిన్న సమాప్తమైన కార్యవర్గం రెండు రోజుల సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ప్రఫుల్ల గోస్వామి అధ్యక్షత వహించాడు.

దేశ భద్రతకు భంగం కలిగించే విధంగా ఎట్టి అనుమతి పత్రాలు లేకుండా అస్సాంలోని పాకిస్తానీయులు విశేషంగా ప్రవేశిస్తున్నందుకు కార్యవర్గం తీవ్రఆందోళన వ్యక్తపరచింది.

అయితే, ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి కేంద్ర, రాష్ట్రీ ప్రభుత్వాలు తగు చర్యలను తీసుకొంటున్నందుకు కార్యవర్గం సంతృప్తి ప్రకటించింది.

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వ కృషి

జరుగుతున్నట్టు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్ అలీ ప్రకటన

కరాచీ, ఆగస్టు 10—

కాశ్మీర్ వివాద పరిష్కారానికి మధ్యవర్తిత్వ ప్రయత్నాలు జరుగుతున్నాయని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ అలీ నేడు వెల్లడించారు.

లాహోర్ రైలుస్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, అన్ని అంతర్జాతీయ సమస్యలను సంప్రతింపులు, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలన్న పాకిస్తాన్ విధానానికి అనుగుణ్యంగా ఈ ప్రయత్నాలు వున్నాయని తెలియజేశారు.

మధ్యవర్తిత్వ ప్రయత్నాల వివరాలను వెల్లడించడానికి మహమ్మద్ అలీ నిరాకరించారు.

కాశ్మీర్ విషయంలో ప్రధాని నెహ్రూకు వున్న ఉద్రేకమే ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహసంబంధాలు ఏర్పడడానికి అవరోధంగా వుందని ఆయన అన్నారు.

ఈ సమస్యలో ముగ్గురికి సంబంధం వుందని, అవి ఇండియా, పాకిస్తాన్, కాశ్మీర్ ప్రజలని, వీరిలో ఎక్కువగా నష్టపడుతున్నవారు కాశ్మీర్ ప్రజలేనని ఆయన వివరించారు.

కాశ్మీర్ విమోచనకు జిహాద్ (పవిత్ర యుద్ధం) ప్రారంభించాలంటూ అజాద్ కాశ్మీర్ నాయకులు కొందరు చేసిన ప్రకటనలను గురించి ప్రశ్నించగా, ఆ ఉపద్రవంతో యుద్ధాన్ని ప్రారంభించే సమస్య ప్రస్తుత పరిస్థితిలో ఉత్పన్నం కాదని శ్రీమహమ్మద్ అలీ సమాధాన మిచ్చారు.

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ రేఖ అతిక్రమణను అరికట్టడానికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తుందని ఆయన తెలియజేశారు.

చైనా, ఇండియా మధ్య యుద్ధం ప్రారంభం కావడంకోసం పాకిస్తాన్ ఎదురుచూస్తున్నదని ప్రధాని నెహ్రూ చెప్పినట్టు వచ్చిన వార్తలనుగురించి ప్రశ్నించగా, అటువంటి యుద్ధాన్ని ప్రోత్సహించడంలో తమ దేశానికి ఆసక్తి లేదని ఆయన అన్నారు.

ఇండియా, చైనాల మధ్య యుద్ధం ప్రారంభమైతే దాని ఫలితాలు తమపై కూడా కనిపిస్తాయని, తమకు ఇండియాపట్ల శత్రుభావం లేదని, ఈ విషయాన్ని నాదు అంగీకరించడం లేదని శ్రీ మహమ్మద్ అలీ ఉద్ఘాటించారు.

కాశ్మీర్ సమస్యను జనరల్ అసెంబ్లీకి తీసుకొని వెడితే, పాకిస్తాన్ మూడింట రెండు వంతులు మెజారిటీని సంపాదించ లేకపోవచ్చునని ఒక విలేకరి అనగా, తమ దేశం అసెంబ్లీలో తగినంతమంది సభ్యులను సమీకరించగలరని ఆయన సమాధానం చెప్పారు.

కాశ్మీర్ సమస్యను జనరల్ అసెంబ్లీకి నివేదించాలని పాక్ ప్రభుత్వం ఇదివరకే నిశ్చయించుకొన్నదని, ఎప్పుడు ఈ తర్యతీసుకోవాలన్నదే ప్రస్తుతం నిర్ణయించవలసిన విషయమని ఆయన వెల్లడించారు.

కాశ్మీర్ వివాదంలో తమను సమర్థించి సహకరించిన సోవియెట్ యూనియన్‌ను కోరడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని మాస్కోకు తీసుకొని వెళ్ళాలన్న అజాద్ కాశ్మీర్ ప్రెసిడెంట్ ఖుర్షీద్ ప్రయత్నాన్ని గురించి ప్రశ్నించగా అందుకు ఇంకా సమయం రాలేదని ఆయన అన్నారు.

ఔషధాల విక్రయంపై కంట్రోల్

డాక్టర్ కనకరాజు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10— ఔషధాల విక్రయంపై కంట్రోలును జిల్లా వైద్య అధికారులకు ఇవ్వాలని, ఆ విధంగా చేయడం వల్ల కల్తీఔషధాలను వారు నిషేధించగలరని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్ర బ్రాంచి అధ్యక్షుడు, కౌన్సిల్ సభ్యుడు అయిన డాక్టర్ టి. కనకరాజు నిన్న సూచించారు.

మందుల షాపులను హఠాత్తుగా సందర్శించడానికి, సాంపిల్స్ కోరడానికి జిల్లాల వైద్యాధికారులకు స్వేచ్ఛ వుండాలని ఆయన అన్నారు.

ఔషధాల శాంపిల్సును పరీక్షించడానికి హైదరాబాద్‌లో ఒక పక్కా పరిశోధనా శాఖ వుండాలని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ల కొరతను గురించి శ్రీ కనకరాజు ప్రస్తావిస్తూ, ఇప్పుడు వున్నసమస్య డాక్టర్లు లేకపోవడం కాదని, వారు అన్ని చోట్ల సమానంగా లేకపోవడమేనని చెప్పారు.

కాలేజీలనుంచి అప్పుడే వచ్చిన వైద్యులకు తగినంత అనుభవం వుండదని, అందుచేత వారిని గ్రామాలకు పంపడం విషయంలో బలవంతం చేయరాదని అన్నారు.

ఇండియా విధానాలు

రష్యా పూర్తిగా అవగాహన చేసుకొన్నదని శ్రీ దత్ వివరణ

కలకత్తా, ఆగస్టు 11— ఇండియా తన అనుచరులుగా వుండాలని సోవియెట్ యూనియన్ వాంఛించడం లేదని, రష్యాలోని భారతీయరాయబారి శ్రీ సుబిమల్ దత్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇండో - సోవియెట్ సాంస్కృతిక సంఘంవారు ఏర్పాటు చేసిన సభలో శ్రీ దత్ ప్రసంగిస్తూ, మన విధానాలను రష్యా వారు పూర్తిగా అర్థంచేసుకొన్నారని, మనలను సమర్థించడానికి వారు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

రాజకీయ, సాంఘిక, ఆర్థిక విధానాలలో ఉభయ దేశాలమధ్య వైరుధ్యం వున్నప్పటికీ, ఇండియా తమను అనుసరించాలని రష్యా కోరడంలేదని ఆయన చెప్పారు.

శాంతియుత సహజీవనంలో ఏ దేశానికైనా విశ్వాసమున్నదంటే అది సోవియెట్ యూనియన్ మాత్రమే నని ఆయన ఉద్ఘాటించాడు.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, లిఫోను ఆపరేటర్లుగను నెలకు 126 నుండి 220 రూపాయలు జీతాలుగల ఉద్యోగములలో ట్రెయినింగ్ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలి టెక్నాలజీ రాజమండ్రి-2 కి 25 న.పై. పంపి, దరఖాస్తులు, పూర్తి వివరములు పొందవలెను.

టెండరు నోటీసు

నెగ్గిపూడి పంచాయితీ

నెగ్గిపూడి పంచాయతీ ప్రెసిడెంటుగారిచే ఇట్లు దిగువ చూపబడిన రోడ్డు పనులు చేయు నిమిత్తం 22-8-62 తేదీ పగలు 3 గంటల వరకు సీల్డు టెండర్లు దాఖలు చేయవలసినదిగా కోరడమయినది. అదే రోజు పగలు 3½ గంటలకు దాఖలు కాబడిన టెండర్లు తెరువబడును. టెండర్లు అంగీకరించుటగాని, తిరస్కరించుటగాని ప్రెసిడెంటుగార్కి సర్వహక్కులు గలవు. ధర్నా పథకం సొమ్ము ముందుగానే ఆఫీసులో చెల్లించి సదరు రశీదు టెండరులో జతపర్చవలయును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరములు

"నెగ్గిపూడిలో పత్తివారి వీధికి సిమ్మెంటు కాంక్రీటు పేవ్‌మెంటు చేయుట."

ఎస్టిమేటు రూ. 4200-00 లు.
ధరావతు రూ. 210-00 లు.

నెగ్గిపూడి. కర్రి అప్పిరెడ్డి,
10-8-62. ప్రెసిడెంటు.

విజయవాడ మునిసిపాలిటీ

రు. 6,02,680/- మొత్తానికి రోడ్డు వర్క్సు, పబ్లిక్ హెల్త్ పైప్స్ నిర్మాణం, మరమ్మతులు. నిర్వహణాధికారి కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్‌గారికి 22-8-62 తేదీ సాయంకాలం 3 గంటలలోగా చేయవలసిన సీల్డ్ ఫారములో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజున సాయంకాలం 4 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు, కంట్రాక్టు డాక్యుమెంట్లు, పని నివరము, అంచనా బిడ్లు, టెండరు డిపాజిట్ మున్నగు వివరాలు విజయవాడ మునిసిపల్ ఇంజినీరింగ్ కార్యాలయంలో 21-8-62 తేదీ సాయంకాలం 3 గంటల లోపల, కార్యాలయం పనిచేసే ఏ రోజయినను, ఆఫీసు వేళలలో పొందవచ్చును.

(సం) మహమ్మద్ బషీర్ అహమద్,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.
విజయవాడ, 10-8-62.

బేసిక్ విద్యా కార్యక్రమం

రాష్ట్రాలు తీవ్రకృషి జరిపినప్పటికీ ఎక్కువ అభివృద్ధి సాధించలేదని శ్రీమాలి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10—

నిర్ణీతమైన బేసిక్ విద్యా కార్యక్రమాన్ని రూపొందించడానికి అనేక రా

"మొజాంబిక్‌కు వెంటనే స్వాతంత్ర్య ప్రదానం"

పాశ్చాత్య రాజ్యాల ప్రతిఘటనను త్రోసిపుచ్చి, సమితి సంఘం తీర్మానం

న్యూయార్క్, ఆగస్టు 11—

పాశ్చాత్యదేశాలు ఎంతగా ప్రతిఘటిస్తున్నప్పటికీ, పోర్చుగీసు వలస రాజ్యం మొజాంబిక్‌కు వెంటనే స్వాతంత్ర్యప్రదానం చేయాలని సమితి ప్రత్యేకసంఘం నిన్న తీర్మానించింది.

ఈ మేరకు జనరల్ అసెంబ్లీకి సిఫారసు చేయడానికి అది నిర్ణయించింది.

ఈ సందర్భంలో వదకొండు రాజ్యాలు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాలలో అనుకూలంగా పన్నెండు వోట్లు, వ్యతిరేకంగా నాలుగువోట్లు వచ్చినవి. ఉరుగ్వే వోటింగులో పాల్గొనలేదు. ఆస్ట్రేలియా, బ్రిటన్, అమెరికా, ఇటలీలు వ్యతిరేకంగా వోటు చేసినవి.

మొజాంబిక్‌కు స్వాతంత్ర్య ప్రదానం విషయంలో తన మొండి వైఖరిని మార్చుకొనకపోతే, పోర్చుగల్‌పై ఆంక్షలు విధించాలన్న సెక్షన్‌పై వోటింగు జరిగినప్పుడు దానికి అనుకూలంగా వదకొండు ఓట్లు, వ్యతిరేకంగా నాలుగు వోట్లు రాగా, రెండు దేశాలు వోటింగులో పాల్గొనలేదు.

ఈ తీర్మానం మొజాంబిక్ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా లేదని బ్రిటన్, అమెరికాలు తీవ్రంగా ప్రతిఘటించినవి.

అమెరికా ప్రతినిధి శ్రీ నింహామ్ ప్రసంగిస్తూ పోర్చుగల్ మిత్రరాజ్యాలు సమర్థించలేనంత తీవ్రవిధంగా ఈ తీర్మానం వున్నదని విమర్శించారు.

పోర్చుగల్ మిత్రరాజ్యాలు ఈ తీర్మానాన్ని భంగపరచుచేయబోవని, పోర్చుగల్‌కు ఆయుధాల సప్లయిని విరమించబోవని అమెరికా ప్రతినిధి ప్రసంగాన్నిబట్టి స్పష్టమౌతున్నదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ తీర్మానానికి అనుకూలంగా వోటు చేసిన రాజ్యాలవి: కంబోడియా, ఇథియోపియా, ఇండియా, మెడగాస్కర్, మాలి, పోలండ్, సిరియా, టాంగన్యీకా, టునీసియా, సోవియెట్ యూనియన్, యుగోస్లావియా.

టాంగన్యీకా ప్రతినిధి ప్రసంగిస్తూ, ఆఫ్రికా స్వాతంత్ర్యాన్ని అమెరికా కోరుకున్నట్టయితే ఈ తీర్మానానికి అనుకూలంగా వోటుచేసి వుండేదని అన్నారు.

పాకిస్తాన్‌పై ఆఫ్ఘనిస్తాన్ విమర్శ

ప్రతికూల వైఖరివల్లనే ఉభయ దేశాల మధ్య సామరస్యం లేదని వివరణ

కయిరో, ఆగస్టు 11— పాకిస్తాన్ అనుసరిస్తున్న ప్రతికూల వైఖరి వల్లనే తమ ఉభయ దేశాలమధ్య సామరస్యం ఏర్పడలేదని కయిరోలోని ఆఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయం నిన్న ప్రకటించింది.

పాకిస్తాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లతో కాన్ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఇటీవల చేసిన సూచనపై వ్యాఖ్యానంగా ఈ ప్రకటన వెలువడింది.

తమ దేశం ఆలీన విధానాన్నే అవలంబిస్తుందని, అన్ని దేశాలతో మైత్రిపూర్వక సంబంధ బాంధవ్యాలనే కొనసాగిస్తుందని ఈ ప్రకటన వివరించింది.

పాకిస్తాన్‌తో మైత్రినే నెరపాలని ఆఫ్ఘనిస్తాన్ ఎల్లప్పుడు కోరుతూ వచ్చిందని దీనిలో పేర్కొన్నారు.

నాలుగు ఫ్రెంచి విమానాల కొనుగోలు

ప్రభుత్వానికి ఇండియన్ ఎయిర్ లైన్సు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 10— మూడవ ప్రణాళికా కాలంలో రూ.మ్మిదికోట్ల రూపాయల వ్యయంతో నాలుగు ఫ్రెంచి కావెరెల్ విమానాలను కొనుగోలు చేయడానికి ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషన్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించిందని పౌరవిమాన యానశాఖ ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ డి. సి శర్మ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయని చెప్పారు.

ఫ్రెంచి మార్గాలకు జెట్ విమానాలను సంపాదించిన వెంటనే, వైకౌంట్ విమానాలను ప్రాంతీయ ప్రయాణాలకు ఎక్కువగా వినియోగించాలన్నది కార్పొరేషన్ ఆశయమని ఆయన చెప్పారు.

ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆఫ్రో 748 విమానాలను కొనుగోలు చేసే విషయాన్ని పూర్తిగా పరిశీలించవలసిందిగా ప్రభుత్వం నుంచి ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషన్‌కు ఆదేశాలు వచ్చినట్టు ఆయన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

జనరల్ అసెంబ్లీకి కాశ్మీర్ సమస్య నివేదన

వార్త నిరాధారమని పాక్ విదేశాంగమంత్రి ప్రకటన

కరాచీ, ఆగస్టు 11—కాశ్మీర్ సమస్యను సమితి జనరల్ అసెంబ్లీకి నివేదించాలని పాకిస్తాన్ ప్రభుత్వం నిశ్చయించినదని తాను చెప్పినట్టు వచ్చిన వార్తలను పాక్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ అలీ నేడిక్కడ త్రోసిపుచ్చారు. కాశ్మీర్ వివాదాన్ని జనరల్ అసెంబ్లీకి నివేదించే విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మాత్రమే తాను లాహోర్‌లో చెప్పానని ఆయన అన్నారు

కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనే నిమిత్తం ఇండియా - పాకిస్తాన్‌లమధ్య సామరస్యాన్ని తేవడానికి మధ్యవర్తిత్వంగా ప్రయత్నాలు జరుగుతున్నవని వచ్చిన వార్తలను కూడా ఆయన ఖండించారు.

మధ్యవర్తిత్వం సమస్యను గురించి, జనరల్ అసెంబ్లీకి వివాదాన్ని నివేదించే విషయాన్ని గురించి మహమ్మద్ అలీ లాహోర్‌లో చేసిన ప్రసంగాన్ని పాకిస్తాన్ పత్రికలు, రేడియో జమాలంగా ప్రచారం చేసినవి

శ్రీ అలీ రావల్పిండి నుంచి నేడిక్కడకు వచ్చారు లండన్‌లో జరిగే కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం సమయంలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రధాని నెహ్రూను కలవనుకొంటారా అని ఒక విలేకరి ఆయనను ప్రశ్నించగా తనకా విషయం తెలియదని అలీ చెప్పారు.

"ప్రణాళికల సందేశాన్ని ప్రజలకు అందజేయాలి"

ప్రభుత్వంతోపాటు ప్రజా సంస్థలు కూడా కృషిచేయాలని డాక్టర్ గోపాలరెడ్డి సూచన

కలకత్తా, ఆగస్టు 11—

ప్రభుత్వం తమ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని తెలుసుకొనడానికి పంచవర్ష ప్రణాళికల సందేశాన్ని ప్రజలకు వివరించే నిమిత్తం ప్రభుత్వం శ్రద్ధాసక్తులు వహిస్తున్నదని కేంద్రమంత్రి డాక్టర్ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు

"తృతీయ ప్రణాళికలో ప్రజాసహకారం" అనే అంశంపై పశ్చిమ బెంగాల్ ఆర్థికాభివృద్ధి సంఘం వారు ఏర్పాటు చేసిన ఉపన్యాసం ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రణాళికలు అమలు జరుగుతున్నవని, ప్రజలు కూడా తమ అవసరాలను గురించి తెలుసుకొంటున్నారని ఆయన అన్నారు.

ప్రణాళికా పథకాలలో సహకరించడం వల్ల ప్రజలకు కలిగే లాభాలను గురించి వివరించడానికి ప్రచారం అవసరమని మంత్రి చెప్పారు

ప్రణాళికల లక్ష్యాలను వివరించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అయితే ఇప్పటివరకు సమాజంలో ఒక వర్గానికి మాత్రమే ప్రణాళికా లక్ష్యాలను గురించి ప్రభుత్వం వివరించిందని ఆయన అన్నారు.

ఈ విషయంలో ప్రచారానికి ప్రభుత్వానికి అధిక వ్యయం కాగలదని. అందువల్ల భారత సేవక్ సమాజ్‌వంటి స్వచ్ఛంద సంస్థలు శ్రద్ధ తీసుకొనవలెనని శ్రీ గోపాల రెడ్డి సూచించారు.

ప్రణాళికా లక్ష్యాలను గురించి ప్రతి వ్యక్తి తెలుసుకొనడానికి ఇంకా కొంత కాలం తీసుకు తుందని మంత్రి చెప్పారు ప్రణాళికల అమలుకు ఇతోధిక ప్రజా సహకారాన్ని పొందుతున్నదనడంలో తనకు సందేహం లేదని డాక్టర్ గోపాల రెడ్డి పేర్కొన్నారు.

పంచవర్ష ప్రణాళికల లక్ష్యాలను గురించి ఎక్కువ ప్రచారం చేయడానికి కృషి జరగడం లేదని ప్రదేశ్ భారత సేవక్ సమాజ్ అధ్యక్షుడు డాక్టర్ పి సి. చున్ దేవ్ పేర్కొన్నారు. ఈ ప్రణాళిల వల్ల తమకు ప్రయోజనాలు వుండవని కొంత మంది భయపడుతున్నారని, అందువల్ల వారు తమ సహకారాన్ని అందజేయడంలేదని ఆయన అన్నారు

బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి విఘాతాలు

కొంతమంది కల్పిస్తున్నారని మంత్రి శ్రీ మాలవీయ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11—బొగ్గు పరిశ్రమతో సంబంధం లేని కొంత మంది పారిశ్రామిక వేత్తలు ఆ పరిశ్రమ పురోగతికి అవరోధం కలిగే విధంగా కొన్ని చిక్కులను కల్పిస్తున్నందుకు తనకు విచారంగా వుందని కేంద్ర గనులు, ఇంధనాల శాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న ఇక్కడ అన్నారు.

బొగ్గు పరిశ్రమకు సంబంధించిన ఒక సంయుక్త సమావేశంలో శ్రీ మాలవీయ ప్రసంగిస్తూ, కొంతమంది పారిశ్రామికులు అనవసరంగా చిక్కులను కల్పించి ప్రభుత్వానికి బొగ్గుగనుల సంస్థకు మధ్య నున్న సహకారానికి విఘాతం కలిగిస్తున్నారని చెప్పారు.

బొగ్గుగనుల యజమానులు తమ సమస్యలను తాము ఆవగాహన చేసుకొనగలరని, ఇతరులు వారి విషయాలలో జోక్యం కలిగించుకొనడం భావ్యంకాదని ఆయన అన్నారు

చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ

ఏర్పాటు చేయవలెనని పరిశ్రమల మంత్రికి అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 11—గనుల అభివృద్ధి సంస్థ, పారిశ్రామిక అభివృద్ధి సంస్థలనేకోవలో చర్మ పరిశ్రమ అభివృద్ధిసంస్థను కూడా ఏర్పాటుచేయవలెనని కోరుతూ ఆంధ్ర చర్మోద్యోగి సంఘం, దక్షిణమండలి చర్మోద్యోగ సంఘం సంయుక్తంగా రాష్ట్ర పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్యకు ఒక మెమొరాండం సమర్పించినవి.

చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయవలెనని గత డిశంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఒక బిల్లు ప్రతిపాదించారని, అయితే అది పూర్తిగా శాసనంగా రూపొందడానికి ముందుగా శాసనసభ రద్దు కావడంవల్ల ఆ బిల్లు మరిగిపోయిందని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

రాజ్యాంగ రీత్యా చిక్కులవల్ల ఆ బిల్లును తిరిగి ఇటీవల జరిగిన సమావేశంలో ప్రతిపాదించ లేదని కూడా వారు తెలియజేశారు. చర్మ పరిశ్రమ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వుండడం వల్ల దానిపై ఒక శాసనం చేయడానికి తమకుగల హక్కులను గురించి రాష్ట్రప్రభుత్వం సంప్రదిస్తున్నదని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

రాజ్యాంగ రీత్యా చిక్కులవల్ల ఆ బిల్లును తిరిగి ఇటీవల జరిగిన సమావేశంలో ప్రతిపాదించ లేదని కూడా వారు తెలియజేశారు. చర్మ పరిశ్రమ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వుండడం వల్ల దానిపై ఒక శాసనం చేయడానికి తమకుగల హక్కులను గురించి రాష్ట్రప్రభుత్వం సంప్రదిస్తున్నదని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం

శ్రీ నిజలింగప్ప ప్రకటన

బొంబాయి, ఆగస్టు 11—మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు సమస్యపై తమ ప్రతిపాదనలు వివేచికులను ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరిశీలించక ముందు కేంద్ర ప్రభుత్వం ఈ వివాదంలో జోక్యం కలిగించుకొనరాదని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ చెప్పారు.

మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు సమస్యను ముందు మధ్యవర్తిత్వానికి పంపాలని ఇప్పుడే తలంచడం తొందరపాటు కాగలదని. ముఖ్యమైన విషయాలలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవాన్ ఒప్పందానికి రాని పక్షంలో మధ్యవర్తిత్వానికి నివేదించే సమస్య ఉత్పన్నమవుతుందని ఆయన అన్నారు.

మద్రాసు - ఆంధ్ర సరిహద్దు సమస్య పరిష్కారానికి ఏటాస్కర్ సూచించిన సూత్రాలను మహారాష్ట్ర-మైసూరు వివాదానికి వర్తింపచేయకూడదని ఆయన పునరుద్ఘాటించారు.

శ్రీ కె. వి. రావుకు వీడ్కోలు సన్మానం

బెల్లూర్, ఆగస్టు 11— సాత్పురా ప్రవాసాంధ్ర సంఘంవారు. ఈ నెల 8 వ తేదీన మెకానికల్ ఇంజనీరు శ్రీ కె. వి. రావు బోపాల్ బదలీ అయిన సందర్భంలో వీడ్కోలు సభ జరిపారు. సభకు శ్రీ జి. బి. కె రావు అధ్యక్షత వహించారు. ప్రవాసాంధ్రసంఘ వ్యవస్థాపకుల్లో ముఖ్యులయిన శ్రీ కె. వి. రావు గారిని గురించి శ్రీ గుప్తా మాట్లాడుతూ ప్రవాసాంధ్రసంఘ కార్యకలాపాల్లో చాలా శ్రద్ధతీసుకుని విరివిగా విరాళాలు యిచ్చి శ్రీ రావుగారు సంఘాభివృద్ధికి ఎంతోకృషి చేశారని అన్నారు.

శ్రీ ఉలవల్లి నీతారామాంజనేయమూర్తి గారు మాట్లాడుతూ అసలు ప్రవాసాంధ్ర సంఘానికి గంథాలయం ఏర్పడడానికి వారి ప్రోత్సాహమే కారణమని మూడు సంవత్సరాలక్రితం వారిచ్చిన రెండువందల పుస్తకాలతోనే నేటి గ్రంథాలయం ప్రారంభింపబడిందని తెలియజేశారు. కార్యదర్శి శ్రీ రామకృష్ణంరాజు మాట్లాడుతూ వారెక్కడ వున్నా ఇట్లాగే ప్రవాసాంధ్ర సంఘాల్ని ప్రోత్సహించి ప్రవాసాంధ్రుల అభివృద్ధికోసం కృషి చేస్తారనే ఆశాభావం వెలిబుచ్చారు.

తరువాత శ్రీ శ్రీపాద వి. రావు స్వయంగా తయారుచేసిన బ్రాన్జిస్టర్ రేడియోను శ్రీ కె. వి. రావు ద్వారా ప్రవాసాంధ్ర సంఘానికి సమర్పించారు ప్రొఫెసర్ పి. ఆర్. కె. మూర్తి తెలుగు జీవనాన్ని తెలియచేసే కొన్ని తెలుగు సామెతల్ని హిందీలోకి అనువదించి తెలుగురుని స్థానికులకుల్ని ఆనందపరిచారు. కార్యదర్శి వందన సమర్పణతో నాటి సమావేశం ముగిసింది.

తరువాత జరిగిన విందుకు స్థానిక ప్రముఖులు, అధికార్లు హాజరయ్యారు.

రాజమండ్రి, ఆగస్టు 11 — తూర్పు గోదావరిజిల్లా చేనేత కాంగ్రెసు మహాసభలు సెప్టెంబర్ 16, 17 తేదీలలో పెద్దాపురంలో జరపాలని నిర్ణయించారు.

చేనేత పరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యను గురించి చర్చింపబడే ఈ సమావేశంలో శ్రీయుతులు ఇనుమర్తి వీరభద్రరావు, ప్రగడ కోటయ్య, దాసెల్ల రమాకాంతరావు (ఎం ఎల్. సి.), అక్కల కోటయ్య, కాశిన బసవరాజు, తిరుమల రామకృష్ణ ప్రభృతులు పాల్గొంటారు. సెప్టెంబరు 7వ తేదీన జరిగే మహాసభకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

మధ్యప్రదేశ్‌లో థర్మల్ పవర్ స్టేషన్‌కు రష్యా సహాయం

ఒప్పందంపై సంతకాలు

జబల్‌పూర్, ఆగస్టు 11—200మె. వాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే కోరిడా థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి సాంకేతిక, తదితర పరికరాలను సరఫరాచేసే విషయమై రష్యన్ ప్రభుత్వంతో ఒప్పందంపై సోవియెట్ ప్రభుత్వం, మధ్యప్రదేశ్ విద్యుచ్ఛక్తిసంస్థ ప్రతినిధులు నిన్న లాంఛనప్రాయంగా సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం రష్యా యంత్రాలను, భవన నిర్మాణ పరికరాలను, తదితర సాంకేతిక సహాయాన్ని మధ్యప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్థకు అందజేస్తుంది.

దాని నిర్మాణానికి సుమారు 1,120లక్షల రూపాయలు ఖర్చవుతుంది.

మైసూరు కార్మికమంత్రి శ్రీ ధి. దేవరాజ ఉర్స్ ఆగస్టు 10 వ తేదీన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రాలలో గృహ నిర్మాణ పథకాల నిర్వహణకు కేంద్ర సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియ జేశారని బెంగుళూరు వార్త.



నెర్వి టాల్

నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది.

4 బా, రేసా 5-75. పోస్టేజి 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ - 2.

మానసిక వ్యాధుల చికిత్సాలయాలు

ప్రాంతీయ ప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 — దాదాపు 750 పడకలతో ప్రాంతీయ ప్రాతిపదికపై మానసిక వ్యాధులకు చికిత్సాలయాలను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తర్వగా తీసుకొనాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది.

మానసిక వ్యాధుల నిరోధానికి అత్యవసరంగా చర్యలు తీసుకొనాలని, జనరల్ ప్రొఫెషనర్లకు మానసిక ఆరోగ్యానికి సంబంధించిన విషయాలలో రిఫ్రెషర్ కోర్సులను ఏర్పాటు చేయాలని శ్రీ లక్ష్మీ జ స్వామి మొదలియార్ కమిటీ చేసిన సూచనను ఈ సందర్భంలో రాష్ట్రాల దృష్టికి తేవడం జరిగింది.

హైదరాబాద్‌లో చౌక డిపోలు

హైదరాబాద్, ఆగస్టు 11—నగరంలో భావిలో చౌక దుకాణాలను నిర్వహించే విషయమై మునిసిపల్ కార్పొరేషన్ వచ్చే సమావేశంలో చర్చిస్తుంది.

ఈ చౌక దుకాణాలను మూసివేయవలెనని కార్పొరేషన్ స్థాయీ సంఘం అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది. ఈ దుకాణాలలో పరిపాలన సరిగాలేనందువల్ల అవి సరిగా పనిచేయడం లేదని అభిప్రాయపడుతున్నారు.

ఈచౌక దుకాణాలలో పనిచేస్తున్న సిబ్బందిని శాఖలు వచ్చినప్పుడు ఇతర శాఖలలో చేర్చుకొంటారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, ఆగస్టు 11—ప్రణాళికలు-పంచాయతీ రాజ్ శాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి వచ్చే 14 వ తేదీ సాయంత్రం ఇక్కడినుంచి బయలుదేరి గూడూరు తాలూకాలోని వాకాడు వెడతారు.

అక్కడినుంచి ఆయన తిరుమల కూడా సందర్శిస్తారు.

పశుపోషణ శాఖమంత్రి శ్రీ ఎం. పళ్ళంరాజు వచ్చే 16 వ తేదీ సాయంత్రం ఇక్కడినుంచి బయలుదేరి విశాఖపట్నం వెడతారు.

అక్కడినుంచి ఆయన శ్రీ కాకుళం, కోరుకొండ సైనిక పాఠశాల, పార్వతీపురం, విజయనగరం, అరకు, జాలాపుట్టి ఆసక్తి ప్రాంతం, మాచ్‌ఖండ్, సింహాచలం, చింతలపల్లి, ఏలేశ్వరం, కాకినాడ, రంప చోడవరం, మారేడుమల్లి, రాజమండ్రి మున్నగు ప్రాంతాలలో పర్యటిస్తారు.

ఆయన తిరిగి వచ్చే 26 వ తేదీన హైదరాబాద్ వేడుకొంటారు.

భూదాన్ సేవక్ సమాజ్ కృషి

ప్రధాని నెహ్రూ ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 11—భారత సేవక్ సమాజ్ సభ్యులు విభిన్నరంగాలలో ప్రశంసనీయమైన కృషిచేశారని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

సమాజ్ వదకొండవ వార్షికోత్సవం సందర్భంలో ఆయన సందేశమిస్తూ ఇలా అన్నారు:

"ఇండియాలోని వివిధ ప్రాంతాలకు వ్యాపించిన ఈ సమాజ్ అప్పుడే వదేళ్ళ చరిత్రను సృష్టించుకొన్నది. ఈ సమాజ్ నిర్మాణాత్మకమైన పథకాల అమలులో తన సభ్యుల కాయకష్టాన్ని దానంచేయడం ద్వారా ప్రభుత్వానికి ఎంతో ధనం ఆదా చేస్తున్నది.

"సమాజ్ సభ్యులు బహుముఖంగా నిర్వహించిన కృషి ప్రశంసనీయం.

"ఈ కృషిని సమాజ్ కొనసాగించగలదని ఆశిస్తున్నాను"

హరిదాస్ ముంద్రాకు నాలుగేళ్ల జెయిల్ శిక్ష

కలకత్తా ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ తీర్పు

కలకత్తా, ఆగస్టు 11— ప్రస్తుతం లిక్విడేషన్‌లో వున్న ఎఫ్ అండ్ సి అసోసియేటెడ్ కంపెనీ డైరెక్టర్, ఎస్. బి ఇండస్ట్రియల్ డెవలెప్‌మెంట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన హరిదాస్ ముంద్రాకు ఇండియన్ పీనల్‌కోడ్‌లోని నిబంధనకింద నమ్మకద్రోహం జరిపిన నేరంపై నాలుగేళ్ళ కఠిన జెయిల్ శిక్షను విధిస్తూ కలకత్తా ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. పి. దాస్‌ఘోష్ మొన్న తీర్పుచెప్పారు.

ప్రస్తుతం లిక్విడేషన్‌లోవున్న ఎఫ్. అండ్ సి. అసోసియేటెడ్ (ఇండియా) కంపెనీకి చెందిన 18,91,025 రూపాయల విషయంలో కుట్ర జరిపిన నేరంపై, నమ్మకద్రోహం చేసిన నేరంపై ముంద్రాకు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శిక్షలు విధించారు.

ఈ రెండు నేరాలపై ఒక్కొక్క దానికి రెండేళ్ళ చొప్పున ముంద్రాకు శిక్షను విధించారు. ఈ రెండు శిక్షలను ఆతడు ఒకే సారి అనుభవించవలసి వుంటుంది.

ఈ కేసులో మరి ముగ్గురు ముద్దాయిలు వున్నారు

ముంద్రాతోపాటు శిక్షను విధించబడిన ఇతర ముద్దాయిలు కూడా అయిదు వేల రూపాయల బెయిల్‌పై విడుదల చేయబడ్డారు.

భారత్ సేవక్ సమాజ్ కృషి

ప్రధాని నెహ్రూ ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 11—భారత సేవక్ సమాజ్ సభ్యులు విభిన్నరంగాలలో ప్రశంసనీయమైన కృషిచేశారని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

సమాజ్ వదకొండవ వార్షికోత్సవం సందర్భంలో ఆయన సందేశమిస్తూ ఇలా అన్నారు:

"ఇండియాలోని వివిధ ప్రాంతాలకు వ్యాపించిన ఈ సమాజ్ అప్పుడే వదేళ్ళ చరిత్రను సృష్టించుకొన్నది. ఈ సమాజ్ నిర్మాణాత్మకమైన పథకాల అమలులో తన సభ్యుల కాయకష్టాన్ని దానంచేయడం ద్వారా ప్రభుత్వానికి ఎంతో ధనం ఆదా చేస్తున్నది.

"సమాజ్ సభ్యులు బహుముఖంగా నిర్వహించిన కృషి ప్రశంసనీయం.

"ఈ కృషిని సమాజ్ కొనసాగించగలదని ఆశిస్తున్నాను"

మోటారు సైకిల్ డీకొని స్త్రీ దుర్మరణం

రాజమండ్రి, ఆగస్టు 11—స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ సమీపంలో ఈనెల ఎనిమిదవ తేదీన మోటారు సైకిలు డీకొని కర్రి అప్పాయమ్మ అనే 50 సంవత్సరాల స్త్రీ తీవ్రంగా గాయపడి, రాత్రి ఆసుపత్రిలో మరణించింది.

ఈ మోటారు సైకిలు నడుపుతున్న శ్రీ హెచ్. వెంకట్రాజు స్వయంగా ఈ ప్రమాదం సంగతి పోలీసులకు తెలియజేసినట్టు తెలుస్తున్నది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. పరహాలరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పాత్రుడుగారలు దర్యాప్తుజరుపుతున్నారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, ఆగస్టు 10— శ్రీ షేక్ అహమ్మద్‌ను శ్రీకాకుళం జిల్లాలో రెండవ తరగతి మెజిస్ట్రేట్‌గా నియమించారు.

శ్రీ ఎస్. వి. గిరి (ఐ. ఎ. ఎస్) ను కృష్ణా జిల్లాలో మొదటి తరగతి మేజిస్ట్రేట్‌గా నియమించారు.

వరంగల్లు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సుశీల్ కుమార్‌కు 13 రోజులపాటు శెలవు మంజూరు చేశారు. వీరి బాధ్యతలను వరంగల్లు రేంజ్ డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అదనంగా నిర్వహిస్తారు.

ప్రణాళికలు, స్థానిక పరిపాలనాశాఖలో ప్రభుత్వ సహాయకార్యదర్శి, శ్రీ ఎల్. భక్తవత్సలానికి నాలుగు నెలలపాటు శెలవు మంజూరు చేశారు.

సట్టాంచెరు గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశాఖ అధికారిగా నియమిస్తూ డాక్టర్. కె. ఎన్. వాజ్‌పేకి ఇచ్చిన ఉత్తరువులను రద్దుచేశారు.

డిప్యూటీ కలెక్టర్ శ్రీ సి. వెంకటస్వామి మరొక రెండు నెలలపాటు అదనంగా శెలవు మంజూరు చేశారు.

నల్గొండ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎం ఎం సిద్దిక్వీని మహబూబ్‌నగర్ జిల్లాకు బదలీ చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీ జి. సి. బిల్లాను మెదక్ జిల్లాకు బదలీ చేశారు.

మెదక్‌జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎస్. పరమేశ్వరన్‌ను నల్గొండజిల్లాకు బదలీ చేశారు.

ఆడిట్ ఆఫీసర్ శ్రీ జి. బాలా నాయుడు శిక్షణ నుంచి తిరిగి వచ్చిన వెంటనే ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ (ఇన్‌స్పెక్షన్) గా నియమించారు.

బీహార్‌లో వరదలు

తిరిగి హెచ్చుతున్నట్టు అధికార వార్త

పాట్నా, ఆగస్టు 11— ఉత్తరబీహార్‌లో మిక్కిలి జనసమర్థంగల మజఫర్‌పూర్ జిల్లాలో బాగ్మతి బురిహి, గాండక్, లఖందేమ్ నదుల వరదలవల్ల సుమారు 200 చదరపు మైళ్ళ ప్రాంతం నీటితో మునిగిపోయినట్టు తెలుస్తున్నది.

బీహార్ రెవెన్యూ మంత్రి శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా నిన్న వరదప్రాంతాలను చూచి వచ్చారు

తొలి వార్తలు వరదలు తగ్గుతున్నట్టు తెలిపాయి కాని జిల్లా ప్రధాన కేంద్రంనుంచి వచ్చిన అధికార వార్తలు వరదలు తిరిగి హెచ్చుతున్నట్టు తెలియజేశాయి.

శ్రీ సిన్హా వరద ప్రాంతాన్ని పరిశీలించి తిరిగి వచ్చిన పిమ్మట గత రాత్రి పాట్నాలో మాట్లాడుతూ సుమారు 200 గ్రామాలు ఇంకా నీటిలో మునిగి ఉండడం తాను చూచానని చెప్పారు.

1962-63 సంవత్సరంలో కొబ్బరి తోటలకు వినియోగించే నిమిత్తం ఋణం ప్రాతిపదికపై రైతులకు ఎరువులను సరఫరా చేసేటందుకు కేంద్ర ప్రభుత్వం మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు కాలికట్ వార్త.

జనరల్ అసెంబ్లీకి కాశ్మీర్ సమస్య నివేదన

వార్త నిరాధారమని పాక్ విదేశాంగమంత్రి ప్రకటన

కరాచీ, ఆగస్టు11—కాశ్మీర్ సమస్యను సమితి జనరల్ అసెంబ్లీకి నివేదించాలని పాకిస్తాన్ ప్రభుత్వం నిశ్చయించినదని తాను చెప్పినట్టు వచ్చిన వార్తలను పాక్ విదేశాంగ మంత్రి శ్రీ మహమ్మద్ అలీ నేడిక్కడ త్రోసిపుచ్చారు. కాశ్మీర్ వివాదాన్ని జనరల్ అసెంబ్లీకి నివేదించే విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మాత్రమే తాను లాహోర్‌లో చెప్పానని ఆయన అన్నారు

కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనే నిమిత్తం ఇండియా - పాకిస్తాన్‌లమధ్య సామరస్యాన్ని తేవడానికి మధ్యవర్తిత్వంగా ప్రయత్నాలు జరుగుతున్నవని వచ్చిన వార్తలను కూడా ఆయన ఖండించారు.

మధ్యవర్తిత్వం సమస్యను గురించి, జనరల్ అసెంబ్లీకి వివాదాన్ని నివేదించే విషయాన్ని గురించి మహమ్మద్ అలీ లాహోర్‌లో చేసిన ప్రసంగాన్ని పాకిస్తాన్ పత్రికలు, రేడియో జమాలంగా ప్రచారం చేసినవి

శ్రీ అలీ రావల్పిండి నుం